**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

مَا كَانَ مُحَمَّدٌ اَبَآ اَحَدٍ مِّنۡ رِّجَالِكُمۡ
وَلٰكِنۡ رَّسُوۡلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ؕ
وَكَانَ اللّٰهُ بِكُلِّ شَىۡءٍ عَلِيۡمًا

**అనువాదం:** ముహమ్మద్ మీ (వలెనున్న) పురుషులలో ఎవరికి తండ్రి కాదు. అతడు అల్లాహ్ ప్రవక్త, సందేశ హరులందరిని ధృవపరుచు వాడు. అల్లాహ్ సర్వజ్ఞుడు.

( అహ్జాబ్: 41)

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ نَحۡمَدُهٗ وَنُصَلِّىۡ عَلٰى رَسُوۡلِهِ الۡكَرِيۡمِ وَعَلٰى عَبۡدِهِ الۡمَسِيۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَكُمُ اللّٰهُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

*Weekly* **BADAR** **Qadian**

సంపుటి: **8**

సంచిక : **30-31**

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**27 జులై-03ఆగష్టు 2023 క్రీ, శ. 08-15 ముహర్రం 1444 హి,ఖ.**

**27 వఫా-03 జహూర్ 1402 హి, శ.**


**అహ్మదియ్యా వార్తలు**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*


اَللّٰهُمَّ اَيِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِىۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

# సీరతున్నబి (స) సంచిక....

హజ్రత్ సయ్యదు ర్రసూల్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) వంశీయులు మరియు అనుచర వర్గంపై దరూద్‌లు మరియు సలాంలు. వారి ద్వారా అల్లాహ్ తాలా తప్పడు మార్గంలో నడుస్తున్న ఒక ప్రపంచాన్ని సన్మార్గంలో నడిపించాడు. వారు (స) మార్గదర్శకులు, మానవజాతి ప్రయోజకులు అందుకే మానవజాతి మర్చిపోయిన దైవమార్గంపై మరల మానవజాతిని నడిపించారు.

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశము:**

ఓ అల్లాహ్ నీకు వేలాది కృతజ్ఞతలు. నిన్ను గుర్తించు మార్గమును నీవే మాకు చూపించావు. నీ పవిత్రమైన గ్రంథాన్ని అవతరింపజేసి మధస్స మరియు దాని చింతనల తప్పిదాలు మరియు పొరపాట్ల నుండి మమ్ములను కాపాడినావు. హజ్రత్ సయ్యదు ర్రసూల్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) వంశీయులు మరియు అనుచర వర్గంపై దరూద్‌లు మరియు సలాంలు. వారి ద్వారా అల్లాహ్ తాలా తప్వడు మార్గంలో నడుస్తున్న ఒక ప్రపంచాన్ని సన్మార్గంలో నడిపించాడు. వారు (స) మార్గదర్శకులు, మానవజాతి ప్రయోజకులు అందుకే మానవజాతి మర్చిపోయిన దైవమార్గంపై మరల మానవజాతిని నడిపించారు. వారు (స) ఉపకారులు, సానుభూతి పరులు అందుకే ప్రజలను అన్యారాధనల మరియు విగ్రహారాధనల వంటి చెడుల నుండి కాపాడినారు. వారు (స) తేజోవంతులు, తేజస్సను పంచువారు అందుకే దైవ ఏకత్వపు తేజస్సును ప్రపంచంలో ప్రజ్వర్లింపజేశారు. వారు (స) మేధావులు, సమయస్ఫూర్తి గలవారు అందుకే కలవరపడిన మనస్సులలో సన్మార్గపు భావాలను స్థిరపర్చినారు. వారు మహోన్నతులు, మహత్యములను ప్రదర్శించువారు అందుకే మృతులకు జీవనపు తీర్థమును త్రాపించారు. వారు (స) కరుణా స్వభావులు, కనికరంను చూపువారు అందుకే సమాజపు బాధలను భరించారు, గాయాలను సహించారు. వారు (స) ధైర్యవంతులు, వీరులు అందుకే మనలను మరణపు అంచుల నుండి బయటికి తీసుకవచ్చారు. వారు (స) దయాగుణం గలవారు, నిస్వార్థపరులు అందుకే ఒక దాసుడిగా దైవం ముందు శిరస్స వంచారు, తమ ఉనికిని మట్టిలో కలుపుకున్నారు. వారు (స) సంపూర్ణ దైవారాధకులు, విజ్ఞాన సాగరులు అందుకే దేవుని ఔనత్యాన్ని తెలుసుకున్నారు, అన్యులను తమ దృష్టి నుండి పారద్రోలారు. వారు (స) కరుణామయుని సృష్టి మహత్యము అందుకే నిరక్ష్యరాస్యులైనను సత్యవిజ్ఞానంలో ఆధిక్యతను సాధించారు, తప్పిదాలు మరియు పాపాలకు గురైనాయని అన్ని జాతులను దోషులుగా నిలబెట్టారు.



در دلم جوشد ثنائے سرورے آنکہ در خوبی ندارد ہمسرے
آفتاب ہر زمین و ہر زمان رہبر ہر اسود و ہر احمرے

(బరాహీనే అహ్మదియ్యా, భాగం 1, రూహాని ఖజాయిన్, సంపుటి 1, పుట 17)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## విషయ సూచిక


| ఆంశం: | పుట |
|---|---|
| సీరతున్నబి (స) | 01 |
| సంపాదకీయం | 02 |
| జుమా ప్రసంగం | 03 |
| మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర శాంతి స్థాపన కోణంలో హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు, ఆదర్శము. | 09 |
| అనుచరుల జీవిత చరిత్ర: హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు, హ్రజత్ మౌలాన నూరొద్దిన్ రజియల్లాహ్ తాలా అన్‌హు. | 14 |
| ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర | 20 |


لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

# ఖత్మె నబువ్వత్ గురించి వ్యాపించిన అపోహల నివారణ

ముహమ్మద్ మీ వలె నున్న పురుషులలో ఎవరికి తండ్రి కారు. వారు అల్లాహ్ ప్రవక్త, సందేశహరులనందరిని ధృవపరచునట్టివారు. అల్లాహ్ సర్వజ్ఞుడు.(అల్ అహ్‌జాబ్:41)

ఈ సూక్తి అనుసారము జగత్ ప్రవక్త, హ్రజత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం నిస్సందేహముగా ఖాతమున్నబయ్యీన్ అని అహ్మదియ్య జమాఅత్ మొత్తం విశ్వాసము. ఈ విషయములో ముస్లిముల ఒక్క వర్గములో కూడ విభేదము రాలేదు, లేదు, భవిష్యత్తులో కూడ రాదు.

అహ్మదియ్య జమాఅత్ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హృదయపూర్వకంగా ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించును. ఖత్మె నబువ్వత్ తిరస్కరణ ఆరోపణ చేయు వ్యక్తి హృదయములోని ఒక కోణములో దొంగ దాగి యున్నాడని మేమతని గురించి నమ్మకముగా చెప్పగలము. ఈ విషయమును దాచిపెట్టుటకు అతను తన హృదయ చీకటిని అహ్మదియ్య జమాఅత్ యదపై వెదజల్లి సంతృప్తి పడుచున్నాడు. వాస్తవానికి జామిఅ మస్జిద్ ఢిల్లీలో అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం తమ విశ్వాసములను వ్యక్తపరచుచు స్పష్టమైన పదములలో ఇట్లనిరి.

“నేను విస్తారముగా ఈ క్రింది విషయములను ముస్లిముల ముందు ఈ దైవ గృహములో స్పష్టముగా తెలుపుచున్నాను. గౌ॥ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం ఖత్మె నబువ్వత్‌ను నేను విశ్వసిస్తాను. ఖత్మె నబువ్వత్‌ను విశ్వసించని వ్యక్తిని అధర్ముడని, ఇస్లాం నుండి బహిష్కృతుడని భావించెదను.”

(తక్రీర్ వాజిబుల్ ఈలాన్, తబ్లీఘె రిసాలత్ సంపుటి 2 పుట 44)

ఖత్మె నబువ్వత్‌ను నమ్మరను ఈ భయానక ఆరోపణను ఖండించుచు వారిట్లనిరి.

“మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించమని నాపై, నా జమాఅత్‌పై మోపుచున్న ఆరోపణ ఒక పెద్ద నింద. మేము ఎంత శక్తి, నమ్మకము, జ్ఞానము, అనుభవముతో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతామో, విశ్వసిస్తామో దాని లక్షల వంతు కూడ ఇతరులు నమ్మరు. వారి స్థాయి ఇది కానే కాదు. ఖాతముల్ అన్బియాలో నున్న వాస్తవము, గోప్యతను అర్థము చేసుకొనే చేసుకోరు. వారు తాత ముత్తాతల నుండి కేవలం ఒక పదమును వినియున్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు, ఖత్మె నబువ్వత్ ఏమిటో, దానిని విశ్వసించే భావమేమిటో తెలియదు. కాని మేము పూర్తి అనుభవముతో (దానిని అల్లాహ్ తాలా బాగుగా ఎరుగును) ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతాము. అల్లాహ్ తాలా ఖత్మె నబువ్వత్ వాస్తవికతను మాకు ఏ విధముగా తెలిపెననగా మాకు త్రాగించిన విజ్ఞాన పానీయముతో మేమొక ప్రత్యేక ఆనందము పొందుతాము. ఈ చెలిమ నుండి త్రాగిన వారు తప్ప దానిని ఎవరు అంచనా వేయలేరు.” *(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 241, 242)*

ఇంతే కాక వారు ప్రమాణపూర్వకముగా ఈ ప్రకటన చేసిరి.

“నేను అల్లాహ్ గౌరవ, వైభవ సాక్ష్యముగా చెప్పుచున్నాను. నేను విశ్వాసిని, ముస్లిమును. నేను అల్లాహ్ తాలా, అతని పుస్తకములు, అతని ప్రవక్తలు, అతని దేవదూతలను, మరణము తరువాతి జీవితమును విశ్వసిస్తాను. మన ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సర్వ ప్రవక్తలలో ఉత్తములు, ఖాతమున్నబియ్యీన్ అని నా విశ్వాసము.” *(అరబ్బీ పంక్తి అనువాదము: హమామతుల్ బుష్రా పుట 8)*

అహ్మదియ్య జమాఅత్ స్థాపకుల పదములలో అహ్మదియ్య జమాఅత్ ప్రతి సభ్యుడు బహిరంగముగా ఇట్లు డప్పు సాటింపు చేయుచున్నాడు, చేయుచు పోవును.

మేము ముస్లిముల ధర్మమును పాటిస్తాము. మనస్ఫూర్తిగా మేము ఖత్ముల్<br>ముర్సలీం సేవకులము.<br>అన్యారాధన, దురాచారమును మేము ద్వేషిస్తాము. మేము సర్వాధికారి అహ్మద్<br>(సల్లం) మార్గ ధూలిమి.<br>(ఓ వ్యితిరేకులారా!) మాకు మీరు అవిశ్వాస బిరుదునిస్తారు. మీకు శిక్ష గురించి<br>ఎందుకు భయము లేదు.

కాని విచిత్రము, విపరీత దౌర్జన్యమేమనగా ఇంత స్పష్టమైన, గట్టి ప్రకటనలు, అంగీకారము, ప్రమాణ పూర్వక వ్యాఖ్యానమును లెక్క చేయకుండా గత వంద సం॥ల నుండి వ్యతిరేక విద్యావంతులు అహ్మదియ్య జమాఅత్‌పై “ఖత్మె నబువ్వత్ తిరస్కరణ” బాణములతో విరుచుకుపడుచున్నారు. “తహఫ్ఫుజె ఖత్మె నబువ్వత్” పేరున రాజకీయ నాయకులు, వారు కొనుగోలు చేసిన ముల్లాలు సామాన్య స్వభావము గల ముస్లిముల మనోభావాలను రెచ్చగొట్టడమే కాక ఇస్లామీయ అభిప్రాయములను, సూత్రములను, స్వయముగా తమ విశ్వాసములను అతి నీచము, హీనంగా అవహేళనకు గురి చేసిరి. ఎందుకగా స్వార్థపరులైన ఈ ముల్లాలు ఒక వైపు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖత్మె నబువ్వత్‌ను ఏ విధముగా నమ్ముతారనగా వారి తరువాత ప్రళయ దినము వరకు ఎటువంటి ప్రవక్త అవతరించడు. ఒక్క శ్వాసలోనే రెండవ వైపు ఒక దొంగ తలుపు తెరిచి ఖత్మె నబువ్వత్ కోటకు రంధ్రము చేసి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే 6 వందల సం॥ క్రితం హ్రజత్ మూసా అలైహిస్సలాం శాసనము తౌరాత్ సేవకు స్వతంత్ర, నేరుగా అల్లాహ్ తాలాతో ప్రవక్తృతవము పొంది, అవతరించిన హ్రజత్ ఈసా అలైహిస్సలాం ముహమ్మదీయ సమాజ సంస్కరణ కొరకు వచ్చెదరని అందురు. వారు ప్రవక్తగా వత్తురు. వారు రెండవ సారి ముహమ్మదీయ సమాజములో ప్రవక్తగా అవతరించినను ఖత్మె నబువ్వత్‌లో ఎలాంటి అభ్యంతరము ఏర్పడదని అందురు. ఇది వ్రతం చెడరాదు-సత్యం మానరాదు అన్నట్లున్నది.

ఈ రెండు విశ్వాసములలో స్పష్టమైన తేడా యుండడమే కాక దీనితో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవమానముతో పాటు వారి స్థాయిలో బేధము ఏర్పడును. నవూజ్ బిల్లాహ్ హుజూరె అక్రమ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచములో శాశ్వతముగా దైవ అనుగ్రహ చెలిమలను మూసివేసిరి. వారి సమాజము ఉత్తమ సమాజమైనను ఇతర జాతికి చెందిన ఒక ప్రవక్త అవసరము వచ్చెను. వాస్తవానికి పవిత్ర ఖుర్‌ఆన్ హ్రజత్ ఈసా అలైహిస్సలాంను “وَرَسُوْلًا اِلٰی بَنِیْٓ اِسْرَآءِیْلَ” (ఆలె ఇమ్రాన్:50) అని పేర్కొనెను. వారు ఇస్రాయీల్ సంతతికి మాత్రమే ప్రవక్త. వారు ముహమ్మదీయ సమాజము కొరకు ప్రవక్త కానే కాదు. ప్రత్యేకంగా పవిత్ర ఖుర్‌ఆన్ ఒకటి రెండు కాదు 30 సూక్తులతో హ్రజత్ ఈసా అలైహిస్సలాం మరణము నిరూపితమైనది. నిజమైన రీతిలో ప్రవక్త ప్రేమికులను ప్రవక్త అవమానితులుగా అపనిందకు గురిచేసే నీచ ప్రయత్నము బదులు మొదట తమ ఆత్మపరిశీలన చేసుకొని ప్రవక్త అవమానితులు మీరా మేమా? తెలుసుకోవాలని మేము ఈ విగ్రహపూరిత ముల్లాలకు చెప్పదలచితిమి. మీరు కేవలం హ్రజత్ ఈసా అలైహిస్సలాంను బ్రతికించి చూపగలరు! వారు జీవించడంతో జమాఅత్ మొత్తం స్వయముగా మరణించును. వంద సం॥ల ఈ వివాదము ఒక్క సారిగా అంతమగును. !!

దీనికి ఎదురుగా అహ్మదియ్య జమాఅత్ విశ్వాసమేమనగా నిస్సందేహముగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్త ప్రకారము ముహమ్మదీయ సమాజములో మసీహ్ నిశ్చయముగా అవతరింతురు. ఆ అవతరించే మసీహ్ ప్రవక్త అగును. దీనిని మీరు కూడ అంగీకరింతురు. కాని ఆ మసీహ్ ఇస్రాయీల్ సంతతికి చెందినవారు కాక ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజ వ్యక్తి, వారి బానిస అగును. అనుగ్రహము, సత్కారములో ఈసా అలైహిస్సలాంను పోలియుందురు. హ్రజత్ షేఖ్ ముహియుద్దీన్ ఇబ్నె అరబీ రహ్మతుల్లాహు అలైహి కూడ మా అభిప్రాయమును బలపరచుచు ఇట్లనిరి.. అనగా హ్రజత్ ఈసా అలైహిస్సలాం అంతిమ కాలములో మరొక శరీరము (వ్యక్తిత్వము)తో అవతరించుట అనివార్యము. *(తఫ్సీర్ అరాఇసుల్ బయాన్ సంపుటి 1 పుట 262)* ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అవతరించే దైవ ప్రవక్త అయిన మసీహ్ మౌవూద్ వారి సమాజములో, వారితోనే లబ్ది పొంది రావచ్చును. బయటి నుండి రానే రాలేడు. ఇందులో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ప్రవక్తృత్వ అవమానము కాక వారి సంపూర్ణ ప్రవక్తృత్వ విశిష్టత, వారి పవిత్ర శక్తి లబ్ది నిరూపితమగును. దీనితో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ ముద్ర తొలగిపోదు, వారు అంతిమ ప్రవక్త అనుటలో కూడ తేడా రాదు.

(13 వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

బదర్ యుద్ధంలో పాల్గొన్న సహచరుల జీవితాల్లోని వివిధ కోణాలను, అల్లాహ్ వారి పట్ల సంతోషించు విషయం మరియు వారి త్యాగాలను గూర్చి వరుస ప్రసంగాలలో ప్రస్తావించాను.

మహా ప్రవక్త (స) జీవితం గురించి ప్రస్తావించకపోతే, అది అసంపూర్ణంగా మిగిలిపోతుందని నాకు వ్రాశారు,

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో నివసించే వరకు, వారు (స) అన్ని రకాల హింసలను భరించారు, కానీ ఖురైష్‌లపై కత్తి పట్టలేదు. కారణం ఏమిటంటే, మొదటగా, ఖురైష్‌లకు వ్యతిరేకంగా ఏదైనా చర్యలు తీసుకోవడానికి ముందు, అల్లాహ్ యొక్క ఆచారం ప్రకారం, దైవ సందేశాన్ని వివాదాస్పదం అని వ్యతిరేకులు ప్రకటించవల్సిన అవసరం ఉంది. ఆ తరువాత వారికి సమయం ఇవ్వబడుతుంది.

విశిష్ట సహచరుల నుండి వచ్చిన ఉబయ్ బిన్ కాబ్ ఇలా తెలిపారు 'ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అతని సహచరులు మదీనాకు వలస వచ్చినప్పుడు, అన్సార్‌లు వారికి రక్షణ కల్పించినప్పుడు, అరేబ్ మొత్తం సమిష్టిగా ముస్లింలకు వ్యతిరేకంగా నిలిచింది. ఆ కాలంలో, ముస్లింలు రాత్రిపూట ఆయుధాలను ప్రక్కన పెట్టుకొని పడుకునేవారు. మరియు పగటిపూట ఆకస్మిక దాడి జరుగవచ్చునని వారు ఆయుధాలతో తిరిగేవారు.

జిహాద్ అనుమతి వచ్చిన తరువాత, మహా ప్రవక్త (స) మొదట్లో అవిశ్వాసుల హాని నుండి ముస్లింలను రక్షించడానికి నాలుగు వ్యూహాలను ఉపయోగించారు.

ఈ సమయంలో, మరణించిన కొంతమంది సభ్యుల అంత్యక్రియల ప్రార్థనలను నేను ప్రస్తావించాలనుకుంటున్నాను. ఒక ప్రత్యక్ష అంత్యక్రియ గౌరవనీయులైన ఖవాజా మునీరుద్దీన్ కమర్ సాహిబ్ యుకేకు చెందినది. మిగిలినవి పరోక్ష అంతక్రియలో నిర్వహించబడతాయి. ఖవాజా మునీరుద్దీన్ ఖమర్ సాహిబ్ ఇక్కడలో నివసించారు. 27 మే 2023న, దైవ శాసనం ప్రకారం, అతను 86 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలు. వాటిలో మొదటిది డాక్టర్ మీర్జా ముబాషర్ అహ్మద్ సాహిబ్ గారిది. వారు హజ్రత్ ముస్లే-ఎ-మౌద్ యొక్క మనవడు మరియు మీర్జా మునవ్వర్ అహ్మద్ సాహిబ్ మరియు మహమూదా బేగం సాహిబాల కుమారుడు. వారు హజ్రత్ నవాబ్ ముబారకా బేగం సాహిబా యొక్క మనుమడు. 79 ఏళ్ల వయసులో ఆయన ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

రెండవది – ఇస్లామాబాద్‌కు చెందిన సయ్యద్ మహమూద్ అహ్మద్ సాహిబ్ భార్య గౌరవనీయులైన సయ్యదా అమతుల్ బాసిత్ సాహిబ్ గారిది. వీరు కొన్ని రోజుల క్రితం మరణించారు.మూడవ పరోక్ష అంత్యక్రియల ప్రార్థన గౌరవనీయమైన షరీఫ్ అహ్మద్ బందేషా సాహిబ్ గారిది. వీరు పాకిస్తాన్‌లోని ఫైసలాబాద్‌లోని చక్ 261 బే ఉధోవలీకి చెందిన సదర్ జమాత్‌గా కొనసాగుతున్నారు. కొద్దిరోజుల క్రితం వీరు కూడా మరణించారు ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 02 జూన్ 2023, (02 ఎహ్సాన్ 1403 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ - اَلرَّحْمٰنِ الرَّحِيمِ - مٰلِكِ يَوْمِ الدِّينِ -
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ - اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ -
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ -

బదర్ యుద్ధంలో పాల్గొన్న సహచరుల జీవితాల్లోని వివిధ కోణాలను, అల్లాహ్ వారి పట్ల సంతోషించు విషయం మరియు వారి త్యాగాలను గూర్చి వరుస ప్రసంగాలలో ప్రస్తావించాను. చాలా మంది ప్రజలు ఈ విధముగా తమ కోరికను వ్యక్తపరిచారు. మహా ప్రవక్త (స) జీవితం గురించి ప్రస్తావించకపోతే, అది అసంపూర్ణంగా మిగిలిపోతుందని నాకు వ్రాశారు, ఎందుకంటే మహా ప్రవక్త (స) వారి చుట్టూ ఉన్న నిజమైన కేంద్ర బిందువు. వారి (స)తో అనుబంధంగా ఉంటూ, అనుచరులు అసమానమైన త్యాగాలను అర్పించడం మరియు కొత్త మార్గాలను జీవించడం నేర్చుకున్నారు. అంతేకాకుండా, వారు దేవుని ఐక్యతను వ్యాప్తి చేయడానికి మరియు దాని యొక్క వ్యక్తిగత స్వరూపులుగా మారడానికి ఇటువంటి ప్రమాణాలను స్థాపించారు, ఇది పవిత్ర ప్రవక్త యొక్క ఆధ్యాత్మిక ప్రభావానికి మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు అత్యంత ప్రియమైన వారిగా నిలిచారు. కాబట్టి, పవిత్ర ప్రవక్త (స) జీవితాన్ని కూడా ప్రస్తావించడం చాలా అవసరం.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలోని వివిధ అంశాలకు సంబంధించిన ఉపన్యాసాలు గత సంవత్సరాల్లో ఇప్పటికే వివిధ సందర్భాలలో అందించబడ్డాయి. ఏది ఏమైనప్పటికీ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క జీవితం ఒక ఉపన్యాసానికి పరిమితం చేయబడదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలోని ప్రతి అంశం అనేక ఉపన్యాసాలలో కూడా పూర్తి చేయబడదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క జీవితం,ను గూర్చి దేవుడు ఇష్టపడితే, ఎప్పటికప్పుడు సమర్పించబడుతుంది. వాస్తవానికి, ప్రతి ఉపన్యాసం లేదా ప్రసంగాలలో ఏదో ఒక రకంగా లేదా రూపంలో ఒక అంశం లేదా మరొకటి ప్రస్తావించబడింది. దీనికి కారణం ఏమిటంటే, ఇది మన జీవితానికి కేంద్ర బిందువు మరియు అది లేకుండా, మన మతం మరియు మన విశ్వాసం పూర్తి కాదు మరియు సర్వశక్తిమంతుడైన అల్లా వెల్లడించిన చట్టానికి అనుగుణంగా మనం వ్యవహరించలేము.

ఏది ఏమైనప్పటికీ, నేను ఇప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితానికి సంబంధించిన కొన్ని అంశాలను మరియు బద్ర్ యుద్ధానికి సంబంధించి చారిత్రక కథనాలను అందజేస్తాను మరియు ఇది తదుపరి అనేక ఉపన్యాసాలలో కొనసాగుతుంది. సహచరులకు నిస్వార్థమైన త్యాగ స్ఫూర్తిని అందించిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శజీవితం. ఈ ఆదర్శ జీవితం ద్వారనే అనుచరులు అల్లాహ్ మార్గంలో పోరాడిన వారి, అమరవీరులు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రియమైన వారిలో పరిగణించబడ్డారు. వారితో అతను సంతోషించాడు. ఈ ఉదాహరణలను మనం మన జీవితంలో చూశాం. కాబట్టి, ఈ యుద్ధానికి సంబంధించి కూడా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఉదాహరణను పేర్కొనడం చాలా ముఖ్యం.

బద్ర్ యుద్ధానికి సంబంధించిన సంఘటనలను ప్రస్తావించే ముందు, దాని కారణాలు మరియు ఎందుకు పోరాడారు అనే విషయాన్ని కూడా పేర్కొనడం ముఖ్యం. అందువల్ల, నేను మొదట సంక్షిప్త నేపథ్యాన్ని ప్రస్తావిస్తాను. ఈ నేపథ్యంలో కూడా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందించిన అందమైన బోధనలు వెలుగులోకి వస్తాయి.

బద్ర్ యుద్ధం యొక్క కారణాలను ప్రస్తావిస్తూ, హజ్రత్ మీర్జా బషీర్

అహ్మద్ సాహిబ్ సీరత్ ఖాతమున్-నబియ్యీన్‌లో లో ఇలా వ్రాశారు:
" మహాప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం యొక్క మక్కా జీవితంలో, ఖురైషులు ముస్లింలపై విధించిన క్రూరత్వాలు మరియు ఇస్లాంను నిర్మూలించడానికి వారు పన్నిన పన్నాగాలు, ఏవేని రెండు దేశాల మధ్య, ఏ యుగంలోనైనా యుద్ధం జరగడానికి తగిన కారణం కావచ్చును. అన్ని రకాల పరిస్థితులలో. అత్యంత అవమానకరమైన అవహేళన, మరియు విపరీతమైన అవమానకరమైన నిందలు మరియు అపవాదులతో పాటు, మక్కా అవిశ్వాసులు ముస్లింలను అల్లాహ్‌ను ఆరాధించకుండా మరియు అతని దైవత్వాన్ని ప్రకటించకుండా బలవంతంగా నిలిపివేశారని చరిత్ర నిరూపణగా చేస్తుంది. వారు చాలా క్రూరంగా కొట్టబడ్డారు మరియు కనికరం లేకుండా కొట్టబడ్డారు. వారి సంపద చట్టవిరుద్ధంగా లాక్కోబడింది, వారిని చంపి నాశనం చేసే ప్రయత్నం చేశారు. వారు బహిష్కరించబడ్డారు, కొందరు నిర్దాక్షిణ్యంగా హత్య చేయబడ్డారు మరియు వారి స్త్రీలను అగౌరవపరిచారు. ఈ క్రూరత్వంతో కలత చెందిన అనేక మంది ముస్లింలు మక్కాను విడిచిపెట్టి అబిసీనియాకు వలస వెళ్ళారు. అయినప్పటికీ, ఖురైష్‌లు దీనితో విశ్రమించకుండా, ఈ ముహాజిరున్‌లు మక్కాకు తిరిగి రప్పించాలని మరియు ఖురైష్‌లు వారిని వారి విశ్వాసం నుండి వెనక్కి తీసుకురావడం లేదా వారిని అంతమొందించడంలో విజయం సాధించాలనే ప్రయత్నంలో నజ్జాషి వద్దకు ఒక ప్రతినిధి బృందాన్ని పంపారు. అంతేగాకా వారి ప్రాణాల కంటే వారికి ప్రియమైన మార్గదర్శకున్ని మరియు నాయకుడిన్ని చాలా బాధించారు. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని రకాల బాధలకు గురయ్యారు. ఖురైష్‌ల స్నేహితులు మరియు సహచరులు దేవుని పేరును ప్రకటించడంతో, తైఫ్‌లో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై రాళ్లతో దాడి చేశారు, హుజూర్ (స) శరీరం రక్తంతో తడిసిపోయింది. అంతిమంగా, ఖురైష్‌లోని వివిధ తెగల ప్రతినిధులందరి ఒప్పందంతో, ఇస్లాం యొక్క అన్ని జాడలు తుడిచి పెట్టుకుపోయేలా మరియు దైవిక ఐక్యత కోసం అల్లాహ్ యొక్క దూత అయిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హత్య చేయాలని మక్కా వారి సమావేశంలో నిర్ణయించబడింది. తద్వారా ఇస్లాంను నామ రూపాలు లేకుండా చేయవచ్చునని, దైవారాధనను అంతమొందించ వచ్చునని భావించారు. ఈ రక్తపాత తీర్మానాన్ని ఆచరణాత్మకంగా అమలు చేయడానికి, ఖురైష్‌లోని వివిధ తెగలకు చెందిన మక్కా యువకులు ఒక గుంపుగా సమావేశమై, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటిపై రాత్రి దాడి చేశారు. అయినప్పటికీ దేవుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించాడు. హుజూర్ (స) వారి కళ్ళలో మట్టి చల్లి నట్లుగా ఇంటి నుండి బయలుదేరారు - సూర్ గుహలో ఆశ్రయం పొందారు.

"ఈ క్రూరత్వాలు మరియు రక్తపాత తీర్మానాలు ఖురైషుల యుద్ధ ప్రకటనకు సమానం కాదా? ఈ సంఘటనల నేపథ్యంలో, మక్కా ఖురైష్‌లు ఇస్లాం మరియు ముస్లింలతో యుద్ధం చేయలేదని తెలివిగల వ్యక్తి ఎవరైనా చెప్పగలరా? ఖురైషుల ఈ క్రూరత్వాలు ముస్లింల రక్షణాత్మక యుద్ధానికి తగిన ఆధారాలుగా మారలేదా? అటువంటి పరిస్థితులలో, ఖురైషులు ముస్లింలకు ఇచ్చిన అల్టిమేటమ్‌ను ఆమోదించకుండా ఆత్మహత్యకు సిద్ధమవ్వాలని ఏ ప్రముఖ దేశమైనా పేర్కొనగలదా? ఖచ్చితంగా, ముస్లింల స్థానంలో మరొక దేశం ఉండి ఉంటే, వారు చాలా ముందుగానే ఖురైష్‌లకు వ్యతిరేకంగా యుద్ధ రంగంలోకి దిగి ఉండేవారు. కాని ముస్లింలకు మాత్రంఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సహనం మరియు క్షమాగుణంతో ప్రదర్శించాలని ఆదేశించారు. అందుకని, ఖురైషుల హింస తీవ్రం అయినప్పుడు, 'అబ్దుర్-రహ్మాన్ బిన్' ఔఫ్ మరియు ఇతర సహచరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు తమను తాము సమర్పించుకుని, ఖురైష్‌లతో పోరాడటానికి అనుమతిని కోరినట్లు వ్రాయబడింది, అయితే పవిత్ర ప్రవక్త స్పందించారు. ఇన్నీ ఉమిర్‌తు బిల్ అఫువి ఫలా తుఖాతిలూ. "'ప్రస్తుతానికి, నన్ను క్షమించమని ఆదేశించబడింది. అందువల్ల, నేను మీకు పోరాడటానికి అనుమతి ఇవ్వలేను అన్నారు. "అలా సహచరులు ధర్మ మార్గంలో ప్రతి బాధను మరియు అవమానాన్ని భరించారు కానీ, సహనంను విడిచిపెట్టలేదు. ఖురైష్‌ల వేధింపులు హద్దులు మీరినప్పుడు మరియు ఈ విశ్వం యొక్క దేవుడు దైవిక సందేశాన్ని వివాదాస్పదం అని పేర్కొన్నప్పుడు మాత్రమే దేవుడు తన సేవకుడిని నగరాన్ని విడిచిపెట్టమని ఆదేశించాడు. ప్రస్తుతానికి, విషయం క్షమాపణ యొక్క పరిమితిని మించిపోయింది మరియు నేరస్థులు వారి చెడు ముగింపుకు చేరుకునే సమయం వచ్చింది. అందువల్ల, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఈ వలస ఖురైషుల అంతిమాన్ని అంగీకరించడానికి సంకేతం. ఇది యుద్ధ ప్రకటనగా దేవుని సూచన. ముస్లింలు మరియు అవిశ్వాసులు ఇద్దరూ దీనిని అర్థం చేసుకున్నారు. అందుకని, దారున్-నద్వా (కాబాకు సమీపంలో ఉన్న ఖురైష్‌ల సంప్రదింపుల స్థలం) వద్ద సంప్రదింపులు జరుపుతున్నప్పుడు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మక్కా నుండి బహిష్కరించాలని ఒక వ్యక్తి ప్రతిపాదించినప్పుడు, ఖురైషుల పెద్దలు ఈ ప్రతిపాదనను తిరస్కరించారు. ముహమ్మద్ మక్కాను విడిచిపెట్టినట్లయితే, ముస్లింలు ఖచ్చితంగా వారి అల్టిమేటంను అంగీకరించి, వారికి వ్యతిరేకంగా యుద్ధ రంగంలోకి ప్రవేశిస్తారు అని చెప్పారు. "అకాబాలో రెండవ బైఅత్ సందర్భంగా, మదీనాలోని అన్సార్ల ముందు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క వలస గురించి ప్రశ్న తలెత్తినప్పుడు, వారు వెంటనే ఇలా అన్నారు, 'ఇప్పుడు మనం మొత్తం అరేబియాపై యుద్ధానికి సిద్ధం కావాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాను విడిచిపెట్టినప్పుడు, మక్కా సరిహద్దుల వైపు దుఃఖంతో కూడిన చూపు వేసి, 'ఓ మక్కా! నీవు నాకు అన్ని నగరాల కంటే చాలా ప్రియమైనదానివి, కానీ నీ ప్రజలు నన్ను ఇక్కడ నివసించడానికి అనుమతించ లేదు.' దీనిపై హజ్రత్ అబూ బకర్ రజి ఇలా అన్నాడు, 'వారు దేవుని దూతను బహిష్కరించారు. ఇప్పుడు వారు నిజంగా నాశనం చేయబడతారు.

"సారాంశంలో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో నివసించే వరకు, వారు (స) అన్ని రకాల హింసలను భరించారు, కానీ ఖురైష్‌లపై కత్తి పట్టలేదు. కారణం ఏమిటంటే, మొదటగా, ఖురైష్‌లకు వ్యతిరేకంగా ఏదైనా చర్యలు తీసుకోవడానికి ముందు, అల్లాహ్ యొక్క ఆచారం ప్రకారం, దైవ సందేశాన్ని వివాదాస్పదం అని వ్యతిరేకులు ప్రకటించవల్సిన అవసరం ఉంది. ఆ తరువాత వారికి సమయం ఇవ్వబడుతుంది. రెండవది, ముస్లింలు ఆ చివరి వరకు క్షమాపణ మరియు సహనం యొక్క నమూనాను ప్రదర్శించాలని భగవంతుని కోరిక, ఆ తర్వాత మౌనంగా ఉండటం ఆత్మహత్యతో సమానం, ఇది ఏ తెలివిగల వ్యక్తి ప్రశంసనీయమైన చర్యగా పరిగణించబడదు. మూడవదిగా, ఖురైష్‌లు మక్కాలో ఒక రకమైన ప్రజాస్వామ్య ప్రభుత్వానికి నాయకత్వం వహించారు మరియు పవిత్ర ప్రవక్త దాని పౌరుల్లో ఒకరు. అందువల్ల, పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ఉండే వరకు, వారు (స) అధికారాన్ని గౌరవించాలని, శాంతికి భంగం కలిగించే దేనినీ అనుమతించ కూడదని, మరియు సమస్య క్షమాపణ పరిమితిని మించిపోయినప్పుడు, వారు (స) అక్కడి నుండి వలస వెళ్లాలని మంచి పౌరసత్వం కోరింది."నాల్గవది, దేవుని అంచనాలో మక్కా ప్రజలు వారి చర్యల కారణంగా శిక్షకు అర్హులయ్యే వరకు మరియు వారిని నాశనం చేసే సమయం రాని వరకు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మధ్య నివసించడం మరియు సమయం వచ్చినప్పుడు, వారు (స) అక్కడి నుండి వలసపోయారు. కారణం ఏమిటంటే, అల్లాహ్ యొక్క ఆచారం ప్రకారం, దేవుని ప్రవక్త తన ప్రజలలో ఉన్నంత వరకు, వారిని నాశనం చేసేంత శిక్ష వారికి ఉండదు. "విధ్వంసక శిక్ష ఆసన్నమైనప్పుడు, ప్రవక్త అటువంటి ప్రదేశాన్ని విడిచిపెట్టమని ఆజ్ఞాపించబడ్డారు. ఈ కారణాల వల్ల, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వలసలు దానిలో ప్రత్యేకమైన సూచనలను కలిగి ఉన్నాయి, అయితే ఈ తప్పు చేసే వ్యక్తులు వాటిని గుర్తించకపోవటం దురదృష్టకరం పైగా వారి దౌర్జన్యం మరియు అణచివేత పెరుగుతూనే ఉంది. ఖురైష్‌లు ఇప్పుడైనా అట్టి పనులు మానేసి, మతంలో బలవంతపు విధానాన్ని పాటించకుండా ఉండి, ముస్లింలను శాంతియుతంగా జీవించడానికి అనుమతించినట్లయితే, దేవుడు దయగలవారిలో అత్యంత దయగలవాడు మరియు అతని ప్రవక్త రహ్మతుల్లిల్-'ఆలమీన్ కావున ఖచ్చితముగా వారు క్షమించబడేవారు అలా అరబ్బులు మారణహోమం మరియు రక్తపాతాన్ని చూడవలసిన అవసరం వచ్చేదికాదు). అయితే, దైవిక శాసనం యొక్క రచనలు నెరవేరవలసి ఉంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వలస ఖురైషుల శత్రుత్వానికి ఆజ్యం పోసింది కావున వారు ఇస్లాంను నిర్మూలించడానికి మునుపటి కంటే ఎక్కువ ఉత్సాహంతో మరియు కోలాహలంతో నిలబడ్డారు.

"ఇప్పటి వరకు మక్కాలో ఉన్న పేద మరియు బలహీన ముస్లింలపై హింస మరియు దౌర్జన్యం చేయడంతో పాటు, పవిత్ర ప్రవక్త మక్కాను విడిచిపెట్టారని తెలుసుకున్న వెంటనే, ఖురైషులు చేసిన మొదటి ప్రయత్నంగా వారు బయటికి వెళ్ళి హుజూర్ (స) వెంబడించారు. వారు మక్కా లోయలోని ప్రతి అంగుళాన్ని స్కాన్ చేసి, పవిత్ర ప్రవక్త కోసం వెతుకుతూ సూర్ గుహ ముఖద్వారానికి కూడా చేరుకున్నారు. అయినప్పటికీ, అల్లాహ్ పవిత్ర ప్రవక్తకు సహాయం చేశాడు మరియు ఖురైష్‌ల కళ్లపై ముసుగు వేసాడు, అలా గమ్యస్థానానికి చేరుకున్న తర్వాత, వారు నిరాశతో మరియు నిస్పృహలతో తిరిగి వచ్చారు. ఈ శోధనలో వారు నిరుత్సాహానికి గురైనప్పుడు, ముహమ్మద్ (స)ను - చనిపోయిన లేదా సజీవంగా తిరిగి తీసుకువచ్చిన ఏ వ్యక్తికి వంద ఒంటెలను బహుమానంగా ఇవ్వడం జరుగుతుందని వారు బహిరంగ

ప్రకటన చేసారు, ఇది నేటి కరెన్సీలో సుమారు 20,000 రూపాయలకు సమానం. (ఇది 1931లో హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్రా దీనిని వ్రాసినప్పుడు. ఈ రోజుల్లో, అది కోట్లకు చేరుకుంటుంది.) ఖురైష్‌లోని వివిధ తెగలకు చెందిన అనేక మంది యువకులు అత్యాశతో పవిత్ర ప్రవక్త కోసం వెతకడానికి నలువైపులా బయలుదేరారు. ఈ క్రమంలో సురాఖా బిన్ మాలిక్ వెంబడించడం కూడా ఈ రివార్డ్ ప్రకటన ఫలితంగా ఉంది. అయితే, ఖురైష్‌ల ఈ పథకం కూడా వైఫల్యాన్ని ఎదుర్కొనేలా చేసింది. ఆలోచిస్తే, ఈ ఒక్క కారణం రెండు జాతులు యుద్ధం చేసుకోవడానికి సరిపోతుంది, ఆ కారణం ఒక జాతి ప్రజల నాయకుడిపై ఈ రకమైన బహుమానం ప్రకటించడం. (సిరత్ ఖతమున్-నబియ్యిన్, సాహెబ్జాదహ్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ రజి ఎం.ఏ పుట 298-300).

అలా ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమంగా మక్కా నుండి మదీనాకు చేరుకున్నారని ఖురైష్‌లు తెలుసుకున్నారు... ఖురైష్‌ల నాయకులు మదీనా అధిపతి అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులూల్ మరియు అతని సహచరులకు భయంకరమైన బెదిరింపు లేఖ పంపారు:

“మీరు మా వ్యక్తికి (అంటే, ముహమ్మద్ (స)) రక్షణ కల్పించారు మరియు మీరు వారిని బహిష్కరించండి లేదా కనీసం వారితో యుద్ధం చేయండి లేనిచో మేము ఖచ్చితంగా మా సైన్యం మొత్తాన్ని సేకరించి మీపై దాడి చేస్తాము మరియు మేము మీ పురుషులను చంపి, మీ స్త్రీలను మా స్వంత స్వాధీనములోనికి తీసుకొని, వారిని మాకు చట్టబద్ధముగా చేయుదుము అని మేము అల్లాహ్ పేరిట ప్రమాణం చేస్తున్నాము. అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులూల్ మరియు అతని బహుదేవతారాధన సహచరులు ఈ లేఖను అందుకున్నప్పుడు, వారు మహా ప్రవక్తపై యుద్ధం చేయడానికి సమావేశమయ్యారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతని వద్దకు వెళ్లి ఇలా అన్నాడు: “ఖురైషులు మీకు ఇచ్చిన బెదిరింపు చాలా పెద్ద బెదిరింపుగా మీరు భావించవచ్చు, అయినప్పటికీ, వారు మీకు కలిగించే హాని కంటే ఎక్కువ హాని మీరు చేసుకోబోతున్నారు. మీరు మీ స్వంత కొడుకులు మరియు సోదరులతో పోరాడాలనుకుంటున్నారా?” నిజానికి వారిలో చాలా మంది మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నుండి చాలా మంది ముస్లింలుగా మారినారు. యూదులు దీనిని విన్నప్పుడు, వారు ఆ లేఖను పట్టించుకోకుండా అక్కడి నుండి లేచి వెళ్ళిపోయారు.

(సునన్ అబూదావూద్, కితాబుల్ ఖరాజ్, బాబ్ ఫి ఖబర్ అన్నజీర్, హదీస్ సంఖ్య 3004).

అదేవిధంగా, మక్కాలోని ఖురైష్లు అరబ్ తెగలను ముస్లింలకు వ్యతిరేకంగా ప్రేరేపించడానికి వారిని సందర్శించడం ప్రారంభించారు. ఈ విషయంలో, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ సీరత్ ఖాతమున్-నబియ్యిన్‌లో ఇలా వ్రాశారు:

“ వారు అంతటితోనే ఆగకుండా ఆస్ మరియు ఖజ్రాజ్ మహా ప్రవక్త (స) యొక్క రక్షణను వదులుకోవడానికి నిరాకరించినట్లు ఖురైష్‌లు తెలుసుకొని ఎక్కడ ఇస్లాం మదీనాలో వేళ్లూనుకుంటుందో అని భయపడి వారు అరేబియాలోని ఇతర తెగలలో పర్యటించి ముస్లింలకు వ్యతిరేకంగా వారిని రెచ్చగొట్టడం ప్రారంభించారు. ఖురైష్‌లు అరేబియాలోని ఇతర తెగలపై ప్రత్యేక ప్రభావాన్ని కలిగి ఉన్నందున, కాబా యొక్క సంరక్షకత్వం వారి చేతిలో ఉన్న కారణంగా, ఖురైష్‌ల ప్రేరణతో, అనేక తెగలు ముస్లింలకు ఘోరమైన శత్రువులుగా మారాయి. మదీనా రాష్ట్రం చుట్టుముట్టిన అగ్నిప్రమాదంలా మారింది.” (సిరత్ ఖతమున్-నబియ్యిన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 301)

ఈ క్రమంలో మరొక కథనమేమనగా, విశిష్ట సహచరుల నుండి వచ్చిన ఉబయ్ బిన్ కాబ్ ఇలా తెలిపారు ‘ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అతని సహచరులు మదీనాకు వలస వచ్చినప్పుడు, అన్సార్‌లు వారికి రక్షణ కల్పించినప్పుడు, అరేబ్ మొత్తం సమిష్టిగా ముస్లింలకు వ్యతిరేకంగా నిలిచింది. ఆ కాలంలో, ముస్లింలు రాత్రిపూట ఆయుధాలను ప్రక్కన పెట్టుకొని పడుకునేవారు. మరియు పగటిపూట ఆకస్మిక దాడి జరుగవచ్చునని వారు ఆయుధాలతో తిరిగేవారు. వారు ఒకరినొకరు ఇలా చెప్పుకునేవారు ‘దేవుని భయం తప్ప ఎటువంటి భయం లేకుండా రాత్రిపూట ప్రశాంతంగా నిద్రించగలిగే అటువంటి కాలం వరకు మనం జీవిస్తామో లేదో చూద్దాం. ”, కితాబ్-ఉల్-తఫ్సీర్, అన్నూర్ అధ్యాయం హదీస్ 3512 పుట 435, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2002)

‘ఆ రోజులలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి స్థితిలో ఉన్నరో తెలియజేస్తూ హజ్రత్ ఆయిషా (రజి) ఇలా వివరించారు: “ప్రారంభంలో, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం మదీనాకు వచ్చినప్పుడు, శత్రువుల దాడుల చింతనలో రాత్రిపూట హుజూర్ (స) తరచుగా మెలకువగా ఉండేవాడు.’ (సునన్ అల్-కుబ్రా లి అల్-నిసాయ్, కితాబ్ అల్-మునాకిబ్, సఅద్ ఇబ్నే మాలిక్, ఎహదీథ్ నెం. 8617, సంపుటి 5, పుట 61, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1991)

‘అదే యుగానికి సంబంధించి, పవిత్ర ఖురాన్ ఇలా పేర్కొంది: వజ్‌కురూ ఇజ్ అన్‌తుట ఖలీలున్ ముస్‌తజ్అఫూన ఫిల్ అర్‌జి తఖాఫూన అన్ యతఖత్తఫకు మున్నాసు ఫ ఆవాకుం వ అయ్యదకుం బినస్‌రిహీ వ రజఖకుం మ్మిన త్తయ్యిబాతి లా అల్లకుం తష్‌కురూన్ (అన్‌ఫాల్: 27) ”ఓ ముస్లింలారా! మీరు కొద్దిమందిగా ఉండి, దేశంలో బలహీనులుగా పరిగణించబడిన సమయాన్ని గుర్తుంచుకోండి మరియు మిమ్మల్ని ఎవరూ లాక్కోకూడదని మరియు నాశనం చేయకూడదని నిరంతరం భయంతో ఉన్నారని గుర్తుంచుకోండి. కానీ దేవుడు మీకు ఆశ్రయం ఇచ్చాడు మరియు అతని సహాయంతో మీకు మద్దతునిచ్చాడు మరియు మీపై స్వచ్ఛమైన తీర్పుల ద్వారాలు తెరిచాడు. కాబట్టి, మీరు ఇప్పుడు కృతజ్ఞతగల సేవకులుగా జీవించాలి.’

పవిత్ర ఖురాన్‌లో పేర్కొన్న బాహ్య బెదిరింపులు ఇవి. మదీనాలో అంతర్గత వ్యవహారాలు కూడా చాలా అనుకూలంగా లేకుండెను.

ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా వ్రాసారు: మదీనాలో కూడా ఇప్పటి వరకు, ఔస్ మరియు ఖజరాజ్‌ల నుండి గణనీయమైన భాగం బహుదేవతారాధనపై స్థిరంగా ఉంది. వారు స్పష్టంగా తమ సహోదరులతో మరియు దయతో ఉన్నప్పటికీ, అటువంటి పరిస్థితులలో, బహుదేవతారాధనిని ఎలా విశ్వసించవచ్చు? రెండవది, మొదట్లో ఇస్లాంను అంగీకరించిన కపటవాదులు ఉన్నారు, కానీ రహస్యంగా, వారు ఇస్లాంకు శత్రువులు, మరియు మదీనాలో వారి ఉనికి బెదిరింపు అవకాశాలను కలిగి ఉంది. మూడవదిగా, యూదులు కూడా ఉన్నారు, వారితో ఒప్పందం ఉన్నప్పటికీ, ఈ యూదులకు ఈ ఒప్పందం విలువ ఏమీ లేదు. అందువల్ల మదీనాలో కూడా ఇటువంటి అంశాలు ఉన్నాయి, అవి ముస్లింలకు వ్యతిరేకంగా దాచిన మందుగుండు సామగ్రి కంటే తక్కువ కాదు. ఈ మందుగుండు సామగ్రిని తగులబెట్టడానికి మరియు మదీనాలోని ముస్లింలను ఒకే పేలుడుతో నాశనం చేయడానికి అరేబియా తెగల నుండి ఒక చిన్న స్పార్క్ సరిపోతుంది. ముస్లిములకు ఇంతకు ముందెన్నడూ ఇలాంటి క్లిష్టమైన సమయం రాలేదు. ఈ దుర్బలమైన సమయంలో, రంగంలోకి దిగిన ఈ అవిశ్వాసులకు వ్యతిరేకంగా మీరు కూడా కత్తి పట్టాలని మహా ప్రవక్త (స) దైవవాణి అవతరించింది. అందుకు కారణం వారు మీకు వ్యతిరేకముగా ఖడ్గాన్ని ఎత్తి మీపై అన్యాయం మరియు దౌర్జన్యం చేస్తూ మైదానంలోకి దిగారు. ఈ విధముగా ఖడ్గపు యుద్ధపు ప్రకటన చేయబడింది.

(సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స) సాహెబ్జాదహ్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 302)

ఖడ్గ జిహాద్‌ను గురించిన మొట్టమొదటి ఖురాన్ సూక్తి 12 సఫర్ 2 హిజ్రి అనగా 15 ఆగష్టు 623 వ సం॥ నాడు అవతరించింది. మహా ప్రవక్త (స) మదీనాకు వచ్చినప్పటి నుండి సుమారు ఒక సంవత్సరం గడిచిన తర్వాత .” (సిరత్ ఖాతమున్-నబియ్యిన్, (స) సాహెబ్జాదహ్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి, ఎం.ఏ పుట 303)

హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ చేసిన పరిశోధనకు అనుగుణంగా ఈ సూక్తి తేది నిర్ధారించబడి ఉంది, ఎందుకంటే ఈ అధ్యాయపు యొక్క కొన్ని భాగాలు మక్కాలో, మరికొన్ని భాగాలు మదీనాలో అవతరించినట్లు నమోదు చేయబడింది. ఏది ఏమైనప్పటికీ, ఈ సూక్తి యొక్క అవతరణకు సంబంధించి భిన్నమైన కథనాలు ఉన్నాయి. (తఫ్సీర్ అల్-ఖుర్తాబీ, అల్ హజ్ అధ్యాయపు విశ్లేషణ, ఉజిన లిల్లజీన యుఖాతలూన పేజి 2110)

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చిన కొంత కాలానికే మదీనా పరిసర ప్రాంతాలలో ఖురైషుల బృంధాలను అడ్డుకొమ్మని ఆదేశిస్తూ, వివిధ రక్షణ సమస్యల కోసం సాయుధ బృందాలను పంపడం ప్రారంభించారు. ఈ సూక్తి ప్రారంభంలో అవతరింపబడిందా లేదా బహుశా ఒక సంవత్సరం తరువాత అవతరించబడిందా అనే విషయం కన్నా, మతానికి వ్యతిరేకంగా పోరాడిన వారికి సమాధానం ఇవ్వడానికి ఇది మొట్ట మొదటి అనుమతి. అది కూడ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గతంలో లోబడి ఉన్న ప్రభుత్వం నుండి నిష్క్రమించిన తర్వాత మాత్రమే. ముందుగా చెప్పినట్లుగా, ప్రభుత్వానికి లోబడి ఉన్న సమయంలో యుద్ధం చేయడం జరుగదు. కాని ఇప్పుడు హుజూర్ (స) గారి స్వంత ప్రభుత్వం అప్పటికే స్థాపించబడింది.అల్లాహ్ తాలా అనుమతినిచ్చిన ఈ

సూక్తు అల్ హజ్ అధ్యాయానికి చెందినది. ఒక విధముగా రెండు సూక్తులుగా చెప్పవచ్చును.

అల్లాహ్ తాలా ఇలా తెలిపాడు: ఉజిన లిల్లజీన యుఖాతలూన బి అన్నహుం జులిమూ విన్నల్లాహ అలా నస్‌రిహిం లఖదీర్. అల్లజీన ఉఖ్‌రిజూ మిన్ దియారిహిం బిఘైరి హఖ్ఖిన్ ఇల్లా అన్ య్యఖూలూ రబ్బునల్లాహు వలౌలా దఫుఉల్లా హిన్నాస బఅజహుం బిబఅజిన్ ల్లహుద్దిమత్ సవామిఉ వ బియ్యఉన్ వ్వ సలవాతున్ వ్వ మసాజిదు యుజ్‌కరు ఫీహస్‌ముల్లాహి కసీరన్ వల యన్‌సురన్నల్లాహు మన్ యన్‌సురుహు ఇన్నల్లాహా ల ఖవియ్యున్ అజీజ్.. (అల్ హజ్: 40-41)

'('అనగా, ముస్లింలకు) అన్యాయం జరిగినందున అవిశ్వాసులు కత్తి పట్టినందుకు ముస్లింలకు పోరాడటానికి అనుమతి ఇవ్వబడుతుంది - మరియు వారికి సహాయం చేసే శక్తి అల్లాహ్‌కు ఉంది - అన్యాయంగా తమ ఇళ్ల నుండి తరిమి వేయబడిన వారు, వారు 'మా ప్రభువు అల్లాహ్' అని చెప్పినందున మాత్రమే - మరికొందరిని అల్లాహ్ ఇతరుల ద్వారా తిప్పికొట్టకపోతే (రక్షణ యుద్ధానికి అనుమతి ఇవ్వడం ద్వారా), సన్యాసులు మరియు క్రైస్తవ చర్చిలకు చెందిన ప్రార్థన మంధిరాలు ఖచ్చితంగా తొలగించబడి ఉండేవి. యూదుల ప్రార్థనా మందిరాలు మరియు మసీదులు, వీటిలో దేవుని పేరు తరచుగా స్మరించబడుతుంది. మరియు అల్లాహ్ తనకు సహాయం చేసే వ్యక్తికి ఖచ్చితంగా సహాయం చేస్తాడు. నిస్సందేహంగా, సర్వోన్నతుడైన అల్లాహ్ శక్తిమంతుడు, శక్తిమంతుడు." అంటే అన్ని ప్రార్థనా స్థలాల పేర్లను పేర్కొనడం వల్ల ఇక్కడ అన్ని మతాలకు రక్షణ కల్పించారు.

జిహాద్ అనుమతి వచ్చిన తరువాత, మహా ప్రవక్త (స) మొదట్లో అవిశ్వాసుల హాని నుండి ముస్లింలను రక్షించడానికి నాలుగు వ్యూహాలను ఉపయోగించారు. ఈ విషయంలో, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ ఈ నాలుగు వ్యూహాలను ప్రస్తావించారు, వారు ఇలా పేర్కొన్నారు."మొదటిది: మహా ప్రవక్త (స) సమీపంలోని తెగల వద్దకు ప్రయాణించి వారితో శాంతి ఒప్పందాలను ఏర్పరచుకోవడం ప్రారంభించారు, తద్వారా మదీనా పరిసర ప్రాంతం ముప్పు లేకుండా ఉంటుంది. ఈ విషయంలో, మహా ప్రవక్త (స) ఖురైషుల సిరియా వాణిజ్య మార్గానికి దగ్గరగా ఉన్న తెగలను ప్రత్యేకంగా పరిగణించారు. ప్రతి వ్యక్తి అర్థం చేసుకునే విషయమేమనగా ముఖ్యంగా ఈ తెగల నుండి మక్కా ఖురైష్‌లు ముస్లింలకు వ్యతిరేకంగా ఎక్కువ ప్రయోజనం పొందవచ్చును. మరియు వారి శత్రుత్వం ముస్లింలకు తీవ్రమైన బెదిరింపులకు దారితీయవచ్చు.

"రెండవది: మహా ప్రవక్త (స) మదీనా నుండి వివిధ దిశలలో గూఢచారాన్ని పొందేందుకు చిన్న బృందాలను పంపడం ప్రారంభించారు, తద్వారా ఖురైష్ మరియు వారి మిత్రుల కదలికల గురించి తెలియజేయగలిగారు. మరియు ఖురైష్‌లు కూడా ముస్లింలు నిర్లక్షముగా లేరని అర్థం చేసుకున్నారు, అలా మదీనా ఆకస్మిక దాడుల ప్రమాదాల నుండి రక్షించబడసాగింది.

'మూడవది: మక్కా మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాలలోని బలహీనమైన మరియు పేద ముస్లింలు మదీనాలోని ముస్లింలలో చేరడానికి తగిన అవకాశాన్ని ఈ బృందాలను పంపడం వెనక గలదు. ఇప్పటి వరకు, మక్కా ప్రాంతంలో చాలా మంది హృదయపూర్వకంగా ఇస్లాంను స్వీకరించిన వారు ఉన్నారు, కానీ ఖురైష్‌ల క్రూరత్వాల కారణంగా ఇస్లాం పట్ల తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించ లేకపోతున్నారు. ఇంకా, వారి పేదరికం మరియు బలహీనత కారణంగా, వారు కూడా వలస వెళ్ళలేకపోయారు, ఎందుకంటే ఖురైష్‌లు అటువంటి వారిని వలస వెళ్ళకుండా బలవంతంగా అడ్డుకుంటారు

"నాల్గవది: పవిత్ర ప్రవక్త ప్రయోగించిన నాల్గవ వ్యూహం ఏమిటంటే, మక్కా నుండి సిరియాకు ప్రయాణించు మార్గంలో మదీనా గుండా వెళుతున్న ఖురైష్‌ల వ్యాపార యాత్రికులను అడ్డుకోవడం ప్రారంభించారు. కారణం ఏమిటంటే, మొదటగా, ముస్లింలు ఎక్కడికి వెళ్లినా వారిపై ఈ యాత్రికులుశత్రుత్వపు మంటలను రేకెత్తిస్తారు. మదీనా పరిసర ప్రాంతాలలో శత్రుత్వపు విత్తనం నాటడం ముస్లింలకు అత్యంత ప్రమాదకరమని స్పష్టమైంది. రెండవది, ఈ యాత్రికులు ఎల్లప్పుడూ ఆయుధాలను కలిగి ఉంటారు మరియు అటువంటి యాత్రికులు మదీనాకు చాలా దగ్గరగా వెళ్ళడం ప్రమాదకరం కాదని ఎవరు భావించగలరు?. మూడవదిగా, ఖురైషుల జీవనోపాధి ప్రధానంగా వాణిజ్యంపై ఆధారపడింది. అందువల్ల, ఈ పరిస్థితులలో, ఖురైష్‌లను అణచివేయడానికి, వారి క్రూరత్వాలను అంతం చేయడానికి మరియు సయోధ్యకు వారిని ఒత్తిడి చేయడానికి అత్యంత ఖచ్చితమైన మరియు ప్రభావవంతమైన విధానం వారి వాణిజ్య మార్గాన్ని అడ్డుకోవడం. అందుకని, ఖురైష్‌లను సయోధ్య వైపు మొగ్గు చూపడానికి కారణమైన అంశాలలో, ఈ వ్యాపార యాత్రికులను అడ్డుకోవడం అత్యంత కీలక పాత్ర పోషించిందని చరిత్ర రుజువు చేస్తుంది. అందువల్ల, ఇది చాలా తెలివిగల వ్యూహం, ఇది సరైన సమయంలో విజయ ఫలాలను అందిచ్చింది. నాల్గవది, ఖురైష్ యొక్క ఈ యాత్రికుల నుండి వచ్చే ఆదాయం ఎక్కువగా ఇస్లాంను నిర్మూలించే ప్రయత్నాలకు ఖర్చు చేయబడింది. బదులుగా, కొందరు యాత్రికులు తమ మొత్తం లాభంను ముస్లింలకు వ్యతిరేకంగా ఉపయోగించాలనే ఏకైక ప్రయోజనం కోసం కూడా పంపబడ్డారు. (ఇస్లాంకు వ్యతిరేకంగా జరిగిన వ్యాపారం ముస్లింలకు వ్యతిరేకంగా యుద్ధం చేయడం కోసమే.) ఈ సందర్భంలో, ఈ యాత్రికుల అడ్డగింపు దాని స్వంత హక్కు, పూర్తిగా చట్టబద్ధమైన ఉద్దేశ్యం అని ప్రతి వ్యక్తి అర్థం చేసుకోవచ్చు. (సీరత్ ఖతమున్-నబియ్యిన్(స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 323-324)

ఈ పరంపర భవిష్యత్తులో కూడ కొనసాగుతుంది, భగవంతుని ఇష్టం.

ఈ సమయంలో, మరణించిన కొంతమంది సభ్యుల అంత్యక్రియల ప్రార్థనలను నేను ప్రస్తావించాలనుకుంటున్నాను. ఒక ప్రత్యక్ష అంత్యక్రియ గౌరవనీయులైన ఖవాజా మునీరుద్దీన్ కమర్ సాహిబ్ యుకేకు చెందినది. మిగిలినవి పరోక్ష అంతక్రియలో నిర్వహించబడతాయి. ఖవాజా మునీరుద్దీన్ ఖమర్ సాహిబ్ ఇక్కడలో నివసించారు. 27 మే 2023న, దైవ శాసనం ప్రకారం, అతను 86 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైనా హజ్రత్ మియాం ఖైరుద్దీన్ సెఖ్వానీ సాహిబ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి మనుమడు, అతని తండ్రి మౌలానా ఖమరుద్దీన్ సాహిబ్‌ను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిన్నతనంలో చూశారు. వారు కూడ హుజూర్ అలైహిస్సలాంను బాల్యంలోనే చూశారు. మృతుడి తండ్రి మౌల్వీ ఖమరుద్దీన్ సాహిబ్ మజ్లిస్ ఖుద్దాం-ఉల్-అహ్మదీయాకు మొదటి కేంద్ర అధ్యక్షుడు. భారతదేశం మరియు పాకిస్తాన్ విభజన జరిగినప్పుడు, వారి కుటుంబం పాకిస్తాన్‌కు వెళ్లింది. ఖవాజా మునీరుద్దీన్ సాహిబ్ ఆఫ్రికాలోని టాంజానియాలో కొంతకాలం నివసించారు. రబ్వాలో వివిధ హోదాల్లో సమాజానికి సేవ చేసే అవకాశం కూడా ఆయనకు లభించింది. తరువాత, 1966లో, అతని మరియు అతని కుటుంబంతో కలిసి యు.కేకి వెళ్లారు, అక్కడ వారు ఫజల్ మసీదుకు సమీపంలో నివసించారు. వారు చాలా కాలం నుండి ఇక్కడ ఉన్నారు, కాబట్టి ప్రతి ఒక్కరూ వారితో పరిచయం కలిగి ఉన్నారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబిఆ సమయంలో, శుక్రవారం ప్రార్థనల కోసం ఫజల్ మసీదులో అధాన్ ఇచ్చే అవకాశం వారికి చాలా కాలం లభించింది. వారు ఫజల్ మసీదు మరియు పుట్నీకి స్థానిక అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం కూడా పొందాడు. 1995లో పదవీ విరమణ చేసిన తర్వాత, అతను తన జీవితాన్ని అంకితం చేసాడు మరియు అతను స్వచ్ఛందంగా సేవ చేస్తూ వచ్చాడు, మొదట వకాలాత్-ఎ-తబ్షీర్‌లో మరియు తరువాత ఇక్కడలోని ప్రైవేట్ సెక్రటరీ కార్యాలయంలో. మరణానికి ముందు రోజు కూడా, అతను జుహర్ నమాజు వరకు ఆఫీసులో పని చేసాడు, ఆ తర్వాత ఇంటికి తిరిగి వచ్చాడు. అతను ఐదు రోజువారీ ప్రార్థనలు చేయడంలో క్రమం తప్పకుండా, నిశ్శబ్ద స్వభావం, దయగలవాడు, స్నేహశీలియైనవాడు, సద్గుణవంతుడు, చిత్తశుద్ధి మరియు విశ్వాసపాత్రుడు. అతను ఒక మూసీ. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలతో పాటు పలువురు మనుమలు ఉన్నారు. అతను అమీర్ సాహిబ్ యొక్క మామ కూడా. సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి క్షమాపణ మరియు దయను ప్రసాదించుగాకా! మరియు అతని స్థితిని ఉన్నతీకరించుగాకా!. ఈ అంత్యక్రియలు భగవంతుని ఇష్టంతో ఇక్కడ ప్రత్యక్షముగా నిర్వహించబడతాయి.

మిగిలినవి పరోక్ష అంత్యక్రియల ప్రార్థనలు. వాటిలో మొదటిది డాక్టర్ మీర్జా ముబాషర్ అహ్మద్ సాహిబ్ గారిది. వారు హజ్రత్ ముస్లే-ఎ-మౌద్ యొక్క మనవడు మరియు మీర్జా మునవ్వర్ అహ్మద్ సాహిబ్ మరియు మహమూదా బేగం సాహిబాల కుమారుడు. వారు హజ్రత్ నవాబ్ ముబారకా బేగం సాహిబా యొక్క మనుమడు. 79 ఏళ్ల వయసులో ఆయన ఇటీవల కన్నుమూశారు. ఇన్నా

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లా దయతో వారు మూసీ అయ్యాడు. వారి ప్రాథమిక విద్యాభ్యాసం లాహోర్‌లో జరిగింది. వారు లాహోర్‌లోని కింగ్ ఎడ్వర్డ్ మెడికల్ కాలేజీలో చేరారు, అక్కడ వారు ఎంబిబిఎస్ పొందాడు. ఆ తర్వాత రబ్వాలోని ఓ ఆసుపత్రిలో కొంతకాలం పనిచేశారు. అప్పుడు వారు చదువుల కోసం యు.కేకి ఇక్కడకు వచ్చాడు మరియు ఎడిన్‌బర్గ్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్‌లో 1970లో పోస్ట్‌గ్రాడ్యుయేట్ మరియు ఎఫ్ఆర్‌సిఎస్ చేసాడు. వారు తన జీవితాన్ని అంకితం చేసినందున, వారు రబ్వాకు తిరిగి వచ్చి ఫజల్-ఎ-ఉమర్ ఆసుపత్రిలో పనిచేశారు, అక్కడ వారు సుమారు 50 సంవత్సరాలు సేవ చేయగలిగారు. జీవిత సమర్పితులు మరియు నుస్రత్ జెహాన్ పథకం కింద అక్కడ పనిచేసిన వైద్యులలో, వారే ఎక్కువ కాలం పనిచేశారు, లేదా డాక్టర్ మీర్జా మునవ్వర్ అహ్మద్ సాహిబ్ ఎక్కువ కాలం సేవలందించే అవకాశం ఉంది. ఏది ఏమైనా 50 ఏళ్ల పాటు సేవ చేసే అవకాశం వచ్చింది. 1983లో, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబిఆ రహ్మ వారిని వక్ఫ్-ఎ-జాదిద్ బోర్డ్ సభ్యునిగా నియమించారు మరియు వారు మరణించే వరకు ఈ బోర్డులో సభ్యునిగా కొనసాగారు.

వారి శ్రీమతి ఇలా వ్రాసారు. "వారు తన బంధువులను గౌరవించారు మరియు వారి బంధువులను చూసుకున్నారు, తల్లిదండ్రులు, తోబుట్టువులు, బంధువులు, నా తల్లిదండ్రులు మరియు బంధువులు. వారు తనపై బాధ్యత వహించని సంతోషం లేదా విచారంలో పాల్గొనని సందర్భం నాకు గుర్తులేదు. వారు తన సంబంధాలను గౌరవించడంలో ఎప్పుడూ అలసత్వం వహించలేదు. కుటుంబంలోని పెద్దలకు కూడా వైద్యం చేసే అవకాశం వచ్చింది. అనారోగ్యంతో బాధపడుతున్న వారి ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకునేవారు. అదేవిధంగా, వారు అవసరంలో ఉన్న వారికి తనకు చేతనైనంతలో సహాయం చేసేవారు. మరియు అతను ఎప్పుడూ అవసరంలో ఉన్న వ్యక్తిని తిరస్కరించలేదు. అతను చాలా మంది అమ్మాయిల చదువును సులభతరం చేశారు మరియు వారి వివాహాల మొత్తం ఆర్థిక భారాన్ని కూడా తనపైనే తీసుకున్నారు. కొంతమంది అమ్మాయిలు ఇలా నాకు వ్రాశారు. వారిలో కొందరు వారి ఇంటిలో కూడా నివసించారు మరియు వారు వారిని తన స్వంత కుమార్తెల వలె పెంచారు. మరియు తరువాత వారికి వివాహం చేశారు. కొంతమంది రోగుల ఫీజులు కూడా మాఫీ చేసేవారని, నిజానికి మందులతో పాటు కొంత డబ్బు కూడా ఇచ్చేవారు. అని కూడ చాలా మంది నాకు రాశారు. వారు ఖులాఫాతో మంచి సంబంధం కలిగి ఉండేవారు. వారు వారితో అనుసంధా నించబడ్డాడు, ఎందుకంటే వారు తన సమయంలో ఖులాఫాలందరికీ బంధువుగా ఉన్నారు, కానీ వారు వారి పట్ల గౌరవం మరియు గౌరవం యొక్క గాఢమైన అనుబంధాన్ని కలిగి ఉన్నాడు. వారు తన పిల్లలలో ఈ అభిమానాన్ని పేరేపించడమే కాకుండా, అభిమానించడంలో తన స్వంత ఉదాహరణను కూడా ప్రదర్శించారు.

వారు నా కంటే దాదాపు ఆరు లేదా ఏడు సంవత్సరాలు పెద్దవారు, కానీ నేను ఖలీఫా అయిన తర్వాత, వారు నన్ను చాలా గౌరవంగా చూసుకున్నారు. నిజానికి, ఇంతకు ముందు కూడా, నేను నజీర్-ఎ-అలాగా ఉన్నప్పుడు, ఆ సమయంలో కూడా వారు నాకు చాలా గౌరవం మర్యాదలను చూపించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబిఅ గారి శ్రీమతి చివరి అనారోగ్యం సమయంలో, హుజూర్ ఫోన్ చేసి డాక్టర్ ముబాషర్‌ను వెంటనే రావాలని కోరినట్లు ముబష్షిర్ గారి భార్య వ్రాసింది. అందుకే, ఈ మెసేజ్‌ని అందుకోగానే, వారు ఆ రాత్రే వెళ్లిపోయారని, వారు చనిపోయేంత వరకు అక్కడే ఉన్నారని కూడ వ్రాసారు. గౌరవనీయులైన హజ్రత్ అసిఫా బేగం సాహిబా మరణించిన తరువాత, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబిఅ ఇలా అన్నారు, "ముబాషర్ నన్ను తీసుకురావడానికి లిఫ్ట్ దగ్గరికి వచ్చాడు మరియు నేను అతనిని చూడగానే, నా భార్య చనిపోయిందని నాకు అర్థమైంది, ఎందుకంటే ఆమె అనారోగ్యంతో ఉంటే, ముబాషర్ ఆమెను ఎప్పటికీ వదిలిపెట్టిరారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబిఅ కూడ అనారోగ్యానికి గురైనప్పుడు త సమయంలో, వారు హుజూర్ చికిత్స కోసం తరచుగా యు.కే కి వచ్చేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబిఅ కూడా ఒక సందర్భంలో తన అనారోగ్య సమయంలో వారి సేవలను ప్రస్తావించారు.

వారి భార్య మరల ఇలా వ్రాసారు. "ఒకసారి, వారిపై తప్పుడు ఫిర్యాదు చేయబడింది మరియు దానిపై దర్యాప్తు చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ సమయంలో కూడా, వారు వర్తమాన ఖలీఫాను గౌరవించారు మరియు ఎలాంటి వాక్యలు చేయలేదు. కమిటీ తన విచారణను నిర్వహించి, వారు ఎలాంటి తప్పు చేయలేదని నిర్ధారించింది.

చినియోట్ మరియు కొన్ని చుట్టుపక్కల ప్రాంతాల నుండి కొంతమంది వ్యతిరేకులు చికిత్స కోసం వారి ఇంటికి వస్తారని వారి కుమారుడు వ్రాసాడు. నిజానికి, వారికి చాలా మంది అహ్మదీయేతర రోగులు ఉన్నారు ఈ విషయం నాకు కూడా తెలుసు. వారు ఈ ప్రాంతంలో లెక్కలేనన్ని మందికి చికిత్స చేశారు, దీని కారణంగా చాలా మందికి రబ్వా మరియు ఆ ప్రాంతంలోని ఆసుపత్రితో పరిచయం ఏర్పడింది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ చివరి అనారోగ్య సమయంలో మందులను తీసుకోవడానికి ఒక టీ చెంచాను ఉపయోగించారు. దానిని హజ్రత్ అమ్మ జాన్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు హజ్రత్ ఉమ్మ్-ఇ-నసీర్ గారికి ఇస్తూ తన కొడుకులలో ఎవరు డాక్టర్ అవుతారో ఈ చెంచాను వారికి ఇవ్వాలి అని తెలిపారు. ఆ చెంచా వారి తండ్రి మీర్జా మునవ్వర్ అహ్మద్ సాహిబ్‌కు ఇవ్వబడింది, ఆ తర్వాత ఆ చెంచా వీరికి ఇవ్వబడింది. కొన్నిసార్లు, శుభం కోసం, డాక్టర్ ముబాషర్ సాహిబ్ తన రోగులకు మందులు ఇవ్వడానికి ఆ చెంచాను ఉపయోగించేవారు.

అన్ని వర్గాల ప్రజలు వారికి సంతాపాన్ని తెలియజేయడానికి వచ్చారు, అయినప్పటికీ, చాలాఎక్కువ మంది నిరుపేదలు. వారు మియా సాహిబ్‌కు రుణపడి ఉన్నారని నిరంతరం వ్యక్తం చేస్తుంటారు. వారిలో కొందరికి వారు చికిత్స చేసిన వారు, మరికొందరిని వేరే విధంగా ఆదుకున్నారు. చాలా మంది భూ యజమానులు తమ భార్యలను లేదా సోదరీమణులను చికిత్స కోసం వారి వద్దకు తీసుకువచ్చారు, మరియు ఆ భూ యజమానులు వచ్చి వారు తమను ఎలా చూసుకున్నారో వ్యక్తపరిచారు. అహ్మదీయేతరులు కూడా వచ్చి తండ్రి లాంటి వారిని పోగొట్టుకున్నారని ఏడ్చారు.

మా ఆసుపత్రి ప్రస్తుతం అనాథగా మారిందని మన ఆసుపత్రి సిబ్బంది చాలా మంది నాకు లేఖ రాసి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అయినప్పటికీ, వారు అందరితో తన అనుబంధాన్ని నిలబెట్టుకున్నారు మరియు పేదలను చూసుకున్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి ఒక వ్యక్తి పార్థివ దేహం వెళు ్ళచుండగా ఊరేగింపులో ప్రశంసించబడితే, అతనికి స్వర్గం ఖచ్చితంగా లభిస్తుందని తెలిపారు.. (సహీహ్ అల్-బుఖారీ, కితాబ్-ఉల్-జనజ, హదీస్ 1367)

సర్వశక్తిమంతుడైన అల్లా ఈ మాటలను అతనికి అనుకూలంగా కూడా నెరవేర్చు గాకా!

డాక్టర్ మీర్జా సుల్తాన్ అహ్మద్ సాహిబ్ ఇలా అన్నారు, "నాకు తెలిసిన ప్రకారం, మన జమాఅత్‌లో, వారు సుదీర్ఘ సేవలను అందించిన వైద్యుడిగా గౌరవించబడ్డాడు." నేను ఇంతకు ముందు చెప్పినట్లే. వారు ఇంకా ఇలా వ్రాశాడు, "వారు పని చేయడం ప్రారంభించిన కాలంలో సహాయకులు లేదా సహాయకురాలు లేరు. వారే క్లోజ్ అప్, ఓపెన్ అప్, తన పేషెంట్‌లను పిలిపించడం మరియు ఇతర పనులను స్వయంగా చేయాల్సి వచ్చింది. వారు కూడా ఆపరేషన్ థియేటర్‌ను మాత్రమే నిర్వహించాల్సి వచ్చింది. మత్తు వైద్యుడు లేడు కాబట్టి ఆ పని కూడా తానే చూసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత, వారు తన సిబ్బందికి క్రమంగా శిక్షణ ఇచ్చారు, ఆ తర్వాత ఆసుపత్రి ప్రజాదరణ పొందింది. వారుఇలా వ్రాశాడు, "ఇతర ప్రైవేట్ ఆసుపత్రుల కంటే అంటువ్యాధుల నిష్పత్తి కూడా తక్కువగా ఉంది. చాలా మంది రోగులు విజయవంతంగా చికిత్స పొందిన తర్వాత ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. అయినప్పటికీ, రోగులు అహ్మదీయేతరులు అయినప్పటికీ వారి పట్ల దయతో వ్యవహరించడాన్ని కూడా వారు గమనించారు. వారు చాలా గౌరవప్రదమైన వ్యక్తి

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

అని నాకు వ్యక్తిగతంగా కూడా తెలుసు.

డాక్టర్ మునీర్ ముబాషిర్ సాహిబ్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. వారు ఇలా వ్రాశాడు, "గౌరవనీయమైన వైద్యుడు అందించే సుదీర్ఘమైన మరియు విస్తృతమైన సేవలను నేను చూసాను, కేవలం రబ్వాలో నివసించే వారి కోసం మాత్రమే కాకుండా చుట్టుపక్కల అన్ని ప్రాంతాలలో కూడా." అతను ఇంకా ఇలా చెప్పాడు, "నేను పూర్తిగా రబ్వా శివార్లలో పనిచేశాను. (అతను రబ్వాలోని వివిధ చిన్న ఆసుపత్రులలో నియమించబడ్డాడు.) వారి రోగులలో దాదాపు అన్ని చుట్టుపక్కల గ్రామాల నుండి చాలా మంది ప్రజలున్నారు. దీని కారణంగా, నేను చెప్పినట్లుగా, చాలా మంది అహ్మదీయేతరులు వారి మరణంపై తమ సంతాపాన్ని తెలియజేయడానికి వచ్చారు.

డాక్టర్ నూరీ సాహిబ్ ఇలా వ్రాశారు, "రబ్వాలో ఒంటరిగా నివసిస్తున్న ఒక వృద్ధుడు తన గదిలో డాక్టర్ ముబాషర్ సాహిబ్ చిత్రాన్ని వేలాడదీశాడు. (డాక్టర్ నూరీ సాహిబ్ ఈ వృద్ధుడిని పరామర్శించడానికి వెళ్ళారు.) రోగి డాక్టర్ ముబాషర్ సాహిబ్‌ను గూర్చి ప్రశంసలతో మాట్లాడాడు, వారు తరచుగా అతని ఆరోగ్యం మరియు యోగక్షేమాలను గురించి విచారించడానికి మరియు వారి శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేసేవారని చెప్పాడు. "

వారి జీవిత కాలంలోనే ఇలాంటి ప్రశంసనీయ సంఘటనలు చోటు చేసుకున్నాయి. వారి సుగుణాలను, సేవలను మరియు రోగుల మనోభావాలను ప్రస్తావిస్తూ చాలా లేఖలు వ్రాసారు, వాటన్నింటినీ ప్రస్తావించడం నాకు అసాధ్యం. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, వారికి ఖిలాఫత్ పట్ల కూడా అసాధారణమైన విధేయత ఉంది. సర్వశక్తిమంతుడైన అల్లా వారికి ఎడతెగని దయ మరియు క్షమాపణ చూపించి, వారి ప్రియమైన వారి మధ్య వారి చోటును ప్రసాదించుగాక.

మూడవ అంత్యక్రియల ప్రార్థన - మరియు పరోక్ష జనాజగా రెండవది - ఇస్లామాబాద్‌కు చెందిన సయ్యద్ మహమూద్ అహ్మద్ సాహిబ్ భార్య గౌరవనీయులైన సయ్యదా అమతుల్ బాసిత్ సాహిబ్ గారిది. వీరు కొన్ని రోజుల క్రితం మరణించారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు డాక్టర్ సయ్యద్ అబ్దుల్ సత్తార్ షా సాహిబ్ మనవరాలు మరియు గౌరవనీయులైన సయ్యద్ అబ్దుల్ రజాక్ షా సాహిబ్ కుమార్తె. వారు హజ్రత్ ఉమ్-ఇ-తాహిర్రా మేనకోడలు కూడా. వారి తండ్రి, అబ్దుల్ రజాక్ షా సాహిబ్, 1945లో మొదటి ఐరిష్ అహ్మదీ మహిళ హనీఫా షా సాహిబాను వివాహం చేసుకున్నారు, వారి పేరు కేథరీన్ ఓ'బ్రియన్. ఈ వివాహం కెన్యాలోని నైరోబిలో జరిగింది. వారి తండ్రి షా సాహిబ్ సింధ్‌లో ఉండగా వారి తల్లి పాకిస్తాన్‌కు వచ్చారు. అక్కడ, వారు ఐర్లాండ్ నుండి వచ్చినప్పటికీ, గొప్ప త్యాగాలు చేసింది.వారు గొప్ప త్యాగాలు చేస్తూ ఒక చిన్న గ్రామంలో నివసించారు. వారి పిల్లలు కూడా గొప్ప త్యాగాలు చేశారు, వారిలో అమతుల్ బాసిత్ సాహిబా కూడా ఉన్నారు.

వారి భర్త, సయ్యద్ మహమూద్ షా సాహిబ్ ఇలా పేర్కొన్నారు, "వారు తన ప్రార్థనలు, ప్రత్యేకించి తహజ్జుద్ ప్రార్థనలు క్రమం తప్పకుండా చేసేవారు. వారి చిన్నతనం నుండి, వారు తన తండ్రితో కలిసి తహజ్జుద్ ప్రార్థనలు చేశారు. వారు మతపరమైన ఆచారాలను గౌరవించేవారు. మరియు గమనించారు. వారు ఎల్లప్పుడూ పేదలకు మరియు అవసరమైన వారికి సహాయం చేస్తుండేవారు. వారు పరదాకు చాలా కఠినంగా కట్టుబడి ఉండేవారు. వారు ఒక ముసియా. వారికి భర్త, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి కుమారులలో ఒకరైన సయ్యద్ బషీర్ అహ్మద్ ఇక్కడ యు.కేలో నివసిస్తున్నారు మరియు వారి మరొక కుమారుడు సయ్యద్ షాహిద్ అహ్మద్. వారి కుమార్తె మజిదా మాలిక్ అమెరికాలో ఉంటున్నారు. అమెరికాకు చెందిన డాక్టర్ అమీర్ మాలిక్ సాహిబ్ భార్య అయిన వారి కుమార్తె ఇలా చెబుతోంది, "మా తల్లి ఇతరులకు బాగా నచ్చింది మరియు అద్భుతమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉంది. వారిని కలిసిన ప్రతి ఒక్కరూ వారి పట్ల ముగ్ధులయ్యారు.

| | |
|---|---|
| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

వారు ఖిలాఫత్‌ను హృదయపూర్వకంగా ప్రేమించేవారు. వారు స్వచ్ఛమైన మనస్సు కల్గియుండేవవారు. మంచి మర్యాద మరియు మంచి నైతికతను కలిగి ఉన్నారు. వారు ఎప్పుడూ తన బాధను బహిరంగంగా చెప్పలేదు. వారు పేదలకు సహాయం చేయడం మరియు అన్నదానం చేయడంలో చురుకుగా పాల్గొనేవారు. వారు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడానికి సహాయం చేసేవారు, పేదలకు ఆశ్రయ గృహాలకు రేషన్ ఇచ్చేవారు, అనాథల విద్య కోసం ఖర్చులు భరించేవారు. మరియు పేదలకు ఆహారం ఇచ్చేవారు. - చివరికి, వారు ప్రార్థనలు లేదా దాతృత్వం ద్వారా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రజలకు సహాయం చేయడంలో తన సమయాన్ని వెచ్చించారు. వారు దేవుడు మరియు దైవిక సహాయాన్ని గురించి ఎక్కువగా మాట్లాడటానికి ఇష్టపడేవారు. మరియు దేవుణ్ణి ప్రేమించే వారితో కూడా స్నేహం చేసేవారు. . సర్వశక్తిమంతుడైన అల్లా వారికి ఒక ప్రత్యేక పద్ధతిలో వారితో వ్యవహరించేవాడు. సర్వశక్తిమంతుడైన అల్లా వారి ప్రార్థనలను అంగీకరించేవాడు. మరియు సర్వశక్తిమంతుడైన అల్లా అనేక విషయాలలో వారి ప్రార్థనలను అంగీకరించడం గురించి వారికి తెలియజేసేవాడు. తీవ్రమైన అనారోగ్యం సమయంలో కూడా వారు తన ప్రార్థనలను విస్మరించలేదు మరియు వారు ప్రార్థనను కోల్పోకుండా ఎల్లప్పుడూ సమయాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ ఉండేవవారు. సర్వశక్తిమంతుడైన అల్లా వారిని క్షమాగుణ మరియు దయను ప్రసాదించి, వారి స్థానాన్ని ఉన్నతీకరించుగాక!. వారి సద్గుణాలను ముందుకు తీసుకువెళ్లేందుకు వారి పిల్లలను అనుగ్రహించు గాక!.

మూడవ పరోక్ష అంత్యక్రియల ప్రార్థన గౌరవనీయమైన షరీఫ్ అహ్మద్ బందేషా సాహిబ్ గారిది. వీరు పాకిస్తాన్‌లోని ఫైసలాబాద్‌లోని చక్ 261 బే ఉ ధోవలీకి చెందిన సదర్ జమాత్‌గా కొనసాగుతున్నారు. కొద్దిరోజుల క్రితం వీరు కూడా మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

వీరి కుమారుడు, మిషనరీగా సేవ చేస్తున్న రహమతుల్లా బందేషా సాహిబ్ ఇలా వ్రాశారు, "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో ప్లేగు వ్యాధితో మా తాత గారి తల్లిదండ్రులు మరియు దగ్గరి బంధువులు మరణించినప్పుడు మా తాతయ్య వయస్సు కేవలం రెండు నుండి మూడు నెలలే. ఆ సమయంలో, వారి ప్రారంభ రోజుల్లో, మా తాత అహ్మదీయులైన దూరపు బంధువుల కుటుంబంలో పెరిగారు. బటాలాలోని ఒక ఖాజి నిర్ణయం తరువాత, వారు తమకు సన్నిహిత బంధువులైన మరొక అహ్మదీ కుటుంబం యొక్క సంరక్షణలో ఉంచబడ్డారు. ఈ విధంగా, వారు మొదటి నుండి అహ్మదీ వాతావరణంలో పెరిగారు మరియు అహ్మదీ సంఘంలో భాగంగానే ఉన్నారు. మృతుడు దాదాపు 25 ఏళ్లుగా స్వగ్రామంలోనే ఉన్నాడు. వారు చాలా గుణాలను కలిగి ఉన్నారు మరియు స్వచ్ఛమైన మనస్థత్వంను కలిగి ఉన్నారు. వారి ఆరాధన ఉన్నత స్థాయి ప్రామాణికాన్ని కల్గి యున్నవారు. అవసరమైన వారికి, ముఖ్యంగా తమ కుటుంబం మరియు స్నేహితులకు సహాయం చేసేవారు. వారు జమాత్ మరియు ఖిలాఫత్ వ్యవస్థలపై అపరిమితమైన ప్రేమను కలిగి ఉన్నారు. వారికి ఐదుగురు కుమారులు మరియు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. నేను చెప్పినట్లుగా, వారిని కుమారులలో ఒకరైన రహమతుల్లా బందేషా సాహిబ్ మిషనరీ మరియు ప్రస్తుతం జామియా అహ్మదీయా జర్మనీలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. తన గ్రామంలో వ్యతిరేకత మరియు విపత్కర పరిస్థితుల కారణంగా, వారు తన తండ్రి అంత్యక్రియలు మరియు అంత్యక్రియలకు సమయానికి హాజరు కాలేకపోయాడు. సర్వశక్తిమంతుడైన అల్లా మరణించిన వారి పట్ల క్షమాపణ మరియు దయ చూపి వారి స్థితిని ఉన్నతీకరించుగాకా!. వారి పిల్లలను కూడా వారి ధర్మాలను ముందుకు తీసుకెళ్లేలా చేయును గాకా!.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం.

وَمَا مُحَمَّدٌ إِلَّا رَسُولٌ ۚ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ الرُّسُلُ ۚ أَفَإِنْ مَاتَ أَوْ قُتِلَ انْقَلَبْتُمْ عَلَىٰ أَعْقَابِكُمْ ۚ وَمَنْ يَنْقَلِبْ عَلَىٰ عَقِبَيْهِ فَلَنْ يَضُرَّ اللَّهَ شَيْئًا ۗ وَسَيَجْزِي اللَّهُ الشَّاكِرِينَ (آل عمران:145)

**అనువాదము:** ముహమ్మద్ కేవలం ఒక ప్రవక్త. నిశ్చయముగా ప్రవక్తలందరు అతని కంటే పూర్వము మరణించిరి. అతడు మరణించినను, లేక నిహతుడైనను మీరు మీ కాలికి బుద్ధి చెప్పి వెనుకకు మరలుదురా?. వెనుకకు మరలినవాడు అల్లాహ్కుఉ ఎన్నడు ఎట్టి నష్టము కల్గించలేదు. కృతజ్ఞతా బద్దులైన వారికి అల్లాహ్ నిశ్చయముగా తగిన ప్రతి ఫలమును ప్రసాదించును.

# మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర శాంతి స్థాపన కోణంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు, ఆదర్శము.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

اِلَی النُّوۡرِ بِاِذۡنِہٖ وَیَہۡدِیۡہِمۡ اِلٰی صِرَاطٍ مُّسۡتَقِیۡمٍ ○
یَّہۡدِیۡ بِہِ اللّٰہُ مَنِ اتَّبَعَ رِضۡوَانَہٗ سُبُلَ السَّلٰمِ وَیُخۡرِجُہُمۡ مِّنَ الظُّلُمٰتِ

(అల్‌మాయిదహ్: 17) అనువాదము: అల్లాహ్ ఇచ్చను అనుసరించిన వారిని అతడు శాంతిపథము నందు నడిపించును. తమ ఆజ్ఞతో వారిని మబ్బుల నుండి వెలుగు బాట వైపు తీసు కొనిపోవును. వారికి సత్పథము చూపును.

ఇస్లాం అర్థమే శాంతి, రక్షణ. ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచ శాంతి, రక్షణ దూత.

శాంతి, రక్షణ, సుఖము ప్రాథమికంగా రెండు రకాలుగా వుండునని గుర్తుంచుకోవలెను.

(అ) వ్యక్తిగతంగా (2) సామాజిక పరంగా

వ్యక్తిగత శాంతి, భద్రత అనేది మానవుని స్వంత, తన హృదయము, మెదడు, శారీరకతతో పాటు తన భార్యా, పిల్లలు. కుటుంబ సభ్యులకు చెందినది. ఇందుకు తన బాధ్యతలు లేదా తన పనుల పరిధి వరకు సంబంధించును.

సామాజిక శాంతి, భద్రత అనేది మానవుని సామాజిక జీవితమనబడును. అనగా తన వీధి, తన నగరము లేదా పట్టణము లేదా ప్రపంచవ్యాప్త శాంతి, సంధి అనబడును.

ప్రతి వ్యక్తి తాను శాంతి, రక్షణతో కూడిన జీవితము గడపాలని ఆశిస్తాడు. తన ఆరోగ్యము మంచిగుండవలెను, సరిపడ మంచి ఆహారము లభించవలెను, నివాసమునకు సరైన ఏర్పాట్లు కలుగవలెను, మంచి భార్య లభించవలెను, పుణ్య, మంచి సంతానము కలుగవలెను, కుటుంబ సభ్యులు అనగా తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కా చెల్లెళ్లతో పాటు ఇతర దగ్గరి, దూరపు బంధు మిత్రులందరు క్షేమంగా వుండాలని, పరస్పరం వివాదములు, జగడములు వుండవద్దని కోరుకొనును.

నాగరికత గల సమాజపు ప్రతి వ్యక్తి ఇలాగే ఆశించును. విద్యావంతుడైనను లేదా నిరక్షరాస్యుడైనను, ధనికుడైనను లేదా బీదవాడైనను, నల్ల జాతీయుడైనను లేదా తెల్ల జాతీయుడైనను, అరబ్బుడైనను లేదా అరబ్బేతరుడైనను, ఆసియా వాసుడైనను లేదా పశ్చిమ ప్రాంత నివాసుడైనను తనకు శాంతి, రక్షణ, సుఖము, మనశ్శాంతి లభించవలెనని కోరుకొనును. ఇందుకు ఇతర వ్యక్తులను బాధకు గురి చేయవలసి వచ్చినను, స్వార్థము కొరకు ఇతరులకు నష్టము కలిగించుటకు కూడ వెనుకాడదు. రెండవ వ్యక్తి తనకు శాంతి లభించాలని, తన బాధను దూరుము చేసుకొనుటకు, తన నష్టమును పూరించుకొనుటకు మొదటి వ్యక్తి వ్యవహరించిన విధంగా అతనితో వ్యవహరించినప్పుడు ఇరు వైపుల అశాంతి పరంపర ప్రారంభమగుతుంది.

ఈ విధంగా ఒక వ్యక్తి వ్యాకులత, అశాంతి ఇంటి పరిధిని దాటి వీధికి, వీధిని దాటి నగరము, నగరమును దాటి మొత్తం దేశమునకు వ్యాపించినప్పుడు చివరికి ఇదే అశాంతి క్రమేణ అంతర్జాతీయ అశాంతికి కారణమవుతుంది.

ఇదేదో కల్పిత కథ లేదా అంశము కాదు. నేడు మీరు ఉత్తర, దక్షిణం, తూర్పు, పడమరలో గమనించి చూడండి! నేడు ప్రపంచ అందోళన, అశాంతి పగలు ఆందోళన కలిగిస్తు రాత్రి నిద్రను అపహరించిన విషయము ఖండించలేని స్థితిలో వాస్తవ రూపం దాల్చెననుటను ప్రతి ఒక్కరు అంగీకరి స్తున్నారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రతి చోట ఇది మారుమోగుతుంది.

ఇప్పుడు వ్యక్తిగత, జాతీయ, అంతర్జాతీయ శాంతిని ఎలా స్థాపించగలమనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమగుతుంది. దీనికి సమాధానమేమనగా కేవలం ప్రటనలు, నినాదాలతో ఈ సమస్య పరిష్కారం కాదు. ఆచరణాత్మక చర్యలు అవసరం. ఈ ప్రయాణమును తమ ఇంటి నుండి మొదలు పెట్టి పొరుగువారు, నగరవాసులు, జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు చేరుట లేదా అందించవలసిన అవసరమున్నది.

కనుక రండి! ఇందుకు మానవజాతి ఉపకారి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితముపై ఒక చూపు వేస్తూ, ఇస్లామీయ బోధనలు, వారి సల్లం ఆదర్శవంతమైన జీవితమును చర్చించుకుందాం.

**కుటుంబ శాంతి:**

అన్నిటికంటే మొదట కుటుంబములలో ఎలా శాంతిని స్థాపించగలమో చూద్దాం. ఇందుకు భార్యా భర్తల హక్కులు, విధులను గుర్తించవలసి వున్నది. ఒకరు మరొకరి మనోభావాలు, కోరికలను గౌరవించుట అనివార్యము, తన విశ్రాంతి కంటే ఇతరుల విశ్రాంతికి అధిక ప్రాధాన్యతనివ్వవలెను లేనిచో రోజు రోజుకు భార్యా భర్తల వివాదముల వలన కుటుంబ శాంతి తునాతునకలైపోతుంది. పిల్లల శిక్షణ తీవ్రంగా ప్రభావితమగును. దీని వివరముల ప్రస్తావనకు ఇక్కడ అవకాశము లేదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శాంతియుత సంసార జీవితము గురించి కొన్ని హదీసులను ప్రవేశపెట్టెదను.

❁ తర్మిజిలోని ఒక హదీసులో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. తమ భార్యా పిల్లలతో మంచిగా వ్యవహరించు వ్యక్తియే మీలో ఉత్తముడు. నేను మీరందరి కంటే ఎక్కువ మంచిగా వ్యవహరించువాడను. శిక్షణ, జాతీయ అవసరాలను దృష్టియందుంచుకొని వారికి అనేక వివాహములు చేసుకోవలసి వచ్చెను. ఏకకాలంలో వారింట్లో తొమ్మండుగురు భార్యలుండిరి. వారి సల్లం సత్ప్రవర్తన, న్యాయము, నిజాయితి వలన అందరు సంతృప్తిగా, సంతోషముతో వుండిరనుటలో ఎలాంటి సందేహము లేదు.

❁ మరల ముస్లింలోని ఒక హదీస్ ప్రవేశపెట్టెదను. త్యాగ స్ఫూర్తిని దృష్టియందుంచుకొని భార్యా భర్తలు ఒకరి మరొకరి విశిష్టతలను అన్వేషించవలెనని ఉపదేశిస్తు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీలో ఒకరికి మరొకరి లోపములు కనిపించినచో లేదా ఒకరి చేష్టలు ఇష్టము లేకున్నచో ఒకరి కొన్ని విషయములు కూడ మీకు ఇష్టముండవచ్చును. కావున వాటిని గమనిస్తు పరస్పరం త్యాగ స్ఫూర్తిని అవలంభిస్తు ఐక్యత, అనురాగ పరిస్థితిని ఏర్పాటు చేసుకోవలెను.

❁ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంట్లో ఏమి చేసేవారని హజ్రత్ ఆయిషా (రజి) ఒకరు ప్రశ్నించగా వారిట్లు సమాధానమిచ్చిరి. ఇతర మనుషులందరి వలె వారు కూడ ఒక మనిషే. చినిగిన బట్టలను స్వయంగా కుట్టుకునేవారు. మేకల పాలు స్వయంగా పిండుకునేవారు, స్వంత పనులు తామే చేసుకునేవారు. (ముస్నద్ అహ్మద్)

రాత్రి ఆలస్యముగా ఇంటికి వచ్చినచో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా లేదా ఎవరిని నిద్ర లేపకుండా స్వయంగా భోజనము చేసేవారు లేదా పాలు త్రాగే వారు. (ముస్లిం)

❁ ఇదే విధంగా సంసార జీవితము గురించి హజ్రత్ ఆయిషా (రజి) గారే ఇట్లు సాక్ష్యమిచ్చిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలందరికంటే ఎక్కువ మృదుస్వభావి, అందరికంటే ఎక్కువ దయుళువు, సాధారణ ప్రజల మాదిరిగా నిరాడంబరంగా ఇంట్లో వుండేవారు. వారెన్నడు విసుక్కోలేదు, ఎల్లప్పుడు చిరునవ్వుతో వుండేవారు. ఇంకా ఆమె (రజి) ఇట్లు తెలిపిరి. వారు జీవితాంతం ఎన్నడు ఒక్క సతీమణిని కూడ కొట్టలేదు, ఏ సేవకుణ్ణి కూడ దండించలేదు. (తిర్మిజి)

మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్ప్రవర్తనపు ఈ గొప్ప ఆదర్శమే వారి సల్లం కుటుంబ జీవితమును ఎంతో శాంతియుత, స్వర్గసీమగా మార్చి వేసెను. అందుకే వారి భార్యలందరు వారి సల్లంను అమితంగా అభిమానించేవారు.

اللّٰھم صلی علیٰ محمد وآل محمد وبارک وسلم۔

**పొరుగు వారితో సత్ప్రవర్తన:**

ఇంట్లో నుండి బయటికి వచ్చినప్పుడు చుట్టు ప్రక్కల ఇరుగుపొరుగు వారితో వ్యవహారముల దశ వచ్చును. తల్లిదండ్రులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించవలెనని, ఇలాగే సమీప బంధువులతో, అనాథలతో, బీదలతో, దగ్గరి పొరుగువారితో, దూరముగా వున్న పొరుగువారితో, ఇంకా కలిసి పని

చేస్తున్న చోట కూడ పరస్పరం సత్ప్రవర్తనతో వ్యవహరించవలెనని పవిత్ర ఖుర్ఆన్ స్పష్టంగా ఆదేశిస్తుంది.

(అన్నిసా:37)

ఈ విషయములు సూచించు కొన్ని హదీసులను కూడ ప్రవేశపెట్టదను.

❁ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఒక వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనెను. నేను మంచి చేస్తున్నానని లేదా చెడు చేస్తున్నానని నాకెలా తెలుస్తుంది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు బదులిచ్చిరి. నువ్వు చాలా మంచివాడవని నీ పొరుగు వారు చెప్పినప్పుడు నీ వ్యవహారము మంచిగా వున్నదని భావించుము. నువ్వు చాలా చెడ్డవాడివని నీ పొరుగు వారు అంటున్నట్లు నువ్వు విన్నచో నీ ప్రవర్తనల మంచిగా లేదని అర్థము చేసుకొనుము.

(ఇబ్నెమాజ)

❁ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారని హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి), హజ్రత్ ఆయిషా (రజి) ఉల్లేఖించారు. ఇరుగు పొరుగువారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించవలెనని జిబ్రాయీల్ నాకు వరుసగా సూచిస్తున్నాడు. చివరికి అతనిని వారసునిగా నిర్ణయిస్తాడని నేను భావించితిని. (బుఖారి)

❁ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరని హజ్రత్ అబూహురైరహ్(రజి) ఉల్లేఖించారు. అల్లాహ్ తఆలా ప్రమాణముగా అతడు విశ్వాసి కాదు, అల్లాహ్ తఆలా ప్రమాణముగా అతడు విశ్వాసి కాదు, అల్లాహ్ తఆలా ప్రమాణముగా అతడు విశ్వాసి కాదు, (ఇలా మూడు సార్లు వరుసగా వారు సల్లం పలికిరి) ఓ దైవ ప్రవక్త సల్లం! ఎవరు విశ్వాసులు కాదు? అని వారిని వేడుకోగా వారిట్లనిరి. ఎవరి పొరుగువారు అతని దుష్టత్వములు, అతని ఆకస్మిక దాడుల నుండి సురక్షితంగా లేరో. (బుఖారి)

ఆకస్మిక దాడులు వివిధ రకాలుగా జరుగుతుంటాయి. ఉదా॥ ఒక్కోసారి రాత్రి పూట రేడియో, టీ.వి.లో పెద్ద శబ్దముతో ప్రసారాలు వింటారు. తద్వారా ఇరుగు పొరుగువారు ప్రశాంతంగా నిద్ర పోలేరు. మరొక్కసారి ఇరుగు పొరుగువారి ద్వారముల ముందట చెత్త వేయబడుతుంది.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపిరని హజ్రత్ అబూజర్ (రజి) మీరెప్పుడైనా మంచి కూర వండినచో దాని పులుసు కొంచెం ఎక్కువ పెట్టండి. తద్వారా తమ పొరుగు వారిని దృష్టియందుంచుకోండి. అనగా ఎవరో ఒక పొరుగు వారికి కూర పంపించండి. (ముస్లిం)

వీధిలో వున్న ప్రజలందరు తమ ఇరుగు పొరుగు వారితో ఇలా వ్యవహరించినచో, అన్ని రకాల బాధాకర చర్యల నుండి దూరమున్నచో నిశ్చయముగా మొత్తం వీధిలో శాంతియుత వాతారణము ఏర్పడును.

**నగర శాంతి:**

సాధారణ పౌరుల హక్కులు, విధుల గురించి సరిగ్గా అవగాహన వుండవలెను, దానికి అనుగుణంగా హక్కులను చెల్లించుటకు ప్రయత్నించవలెను, తద్వారా నగరం మొత్తంలో శాంతియుత వాతావరణము ఏర్పడును. ఈ అంశము గురించి కొన్ని సూచనలు, ఆదేశములను వినిపించెదను.

❁ ఒకటవ విషయమేమనగా ఒకరు మరొకరిని కలిసినప్పుడు అస్సలాము అలైకుమ్ అని చెప్పు కోవలెను. అనగా అల్లాహ్ మీకు శాంతి ఆశీస్సులు అందించుగాక! ఇక్కడ మన దగ్గర భారత దేశములో విభిన్న మతాల అనుయాయులు తమ తమ పద్ధతిలో నమస్తే, సత్ శ్రీ అకాల్, గుడ్ మార్నింగ్ మొదలగు పదాలతో పరస్పరం అభినందలు తెలుపుకుంటారు. అనంతరం పరస్పరం కరచాలనం చేసుకుంటారు. తద్వారా పరిచయం, అనురాగము పెరిగి ద్వేషము, కపటము దూరమవుతుంది.

❁ రెండవ విషయమేమనగా రహదారులలో చెత్త వేయకుండా వుండుటయే కాక బాటసారులకు ఇబ్బంది కలిగించే వస్తువును తొలగించుటకు ప్రయత్నించవలెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇబ్బంది కలిగించే వస్తువులను తొలగించుట కూడ దానమే.

❁ ఇంకా ప్రజల స్థలములలో గట్టిగా వాదించుకొనుట, జగడమాడుట సముచితము కాదనే సూచనలు గలవు. దీని ద్వారా ప్రజల శాంతికి భంగము కలుగుతుంది. అటువంటి ప్రదేశములలో పిల్లలు, స్త్రీలు కూడ వుంటారు. ఇటువంటి సంఘటనల వలన వారికి చాలా ఇబ్బంది, ఆందోళన కలుగుతుంది.

❁ రహదారి మధ్యలో గుంపుగా సమావేశములను నిర్వహించుకొంటూ నిలబడుట కూడ మంచిది కాదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. إِيَّاكُمْ وَالْجُلُوسَ عَلَى الطُّرُقَاتِ జాగ్రత్త! రహదారులలో కూర్చోకండి. అనుచరులు ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇక్కడ కూర్చోవడం తప్ప మాకు మరో మార్గము లేదు. మేము ఇక్కడ కూర్చొని మాట్లాడుకుంటాము, పరస్పరం సలహాలు సేకరిస్తుంటాము. వారు సల్లం ఇట్లనిరి. అటులైనచో రహదారులను హక్కులను చెల్లించండి. రహదారి హక్కు ఏమిటి? అని అనుచరులు అడిగిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. చూపు క్రింద పెట్టుకోండి, ఎవరిని బాధ పెట్టకండి, సలాంకు సమాధానమివ్వండి, మంచి మాటను బోధించండి, చెడు పని నుండి హెచ్చరించండి." (ముత్తఫఖ్ అలైహి)

❁ రోగులను పరామర్శించదనే ఆదేశము కూడ గలదు. వారికి మంచి సలహాలు ఇవ్వడంతో పాటు వారికి ధైర్యము కల్పించవలెను, వారి స్వస్థత కొరకు దుఆ కూడ చేయవలెను.

❁ మృతి చెందిన వారిని సమాధి చేయుటకు చేయు ఏర్పాట్లలో సహకరించవలెననే మార్గదర్శకాలు కూడ గలవు. తమ తమ పద్ధతిలో పార్థివ దేహమును గౌరవ మర్యాదలతో అంతిమ సంస్కారాలు జరిపించవలెను. ఒక యూదుని అంతిమ శవ యాత్ర జరుగుతుండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవం కొరకు నిలబడిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! ఇది ముస్లిమేతరుడైన ఒక యూదుని జనాజ అని అనుచరులు వేడుకొనిరి.వారు సల్లం ఇట్లనిరి. అతనిలో ప్రాణము లేకుండెనా? అనగా మానవజాతి అయినందుకు అందరు సమానులే.

పౌరులకు సుఖము కలిగించుటకు ఇలాంటి అనేక సూచనలు గలవు. ఇవి వారికి శాంతి, భద్రత కల్పించు వాతారణము ఏర్పాటు చేయుటకు చాలా ముఖ్యమైనవి. నేను సమయానుసారము కొన్నిటిని మాత్రమే ప్రస్తావించాను. దీని గురించి నేను మరికొన్ని హదీసులను ప్రవేశపెట్టుతున్నాను.

❁ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఉల్లే ఖించారు. ఒకరు మరొకరి పట్ల ఈర్ష్య పడకండి, ఒకరు మరొకరికి నష్టము కలిగించు ఉద్దేశముతో ధరలను పెంచకండి, పరస్పరం కపటము పెంచుకోకండి, ఒకరు మరొకరిని విస్మరించకండి, అనగా పట్టనట్లు వుండకండి, ఒకరి వ్యాపారముపై మరొకరు వ్యాపారము చేయకండి, అల్లాహ్ తఆలా దాసులుగా, పరస్పరం సోదరులుగా వుండండి. (ముస్లిం)

❁ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అమర్ బిన్ షుఐబ్ (రజి) తమ తండ్రి, తాత ద్వారా విని ఉల్లేఖించారు. చిన్నలను కనికరించని, పెద్దలను గౌరవించని వ్యక్తికి మాతో ఎలాంటి సంబంధము లేదు. (తిర్మిజి)

❁ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) ఉల్లే ఖించారు. ప్రజలందరు అల్లాహ్ తఆలా కుటుంబ సభ్యులు. కావున అతని కుటుంబ సభ్యులతో (అనగా ప్రజలతో) మంచిగా వ్యవహరిస్తు, వారి అవసరాలను తీర్చుతున్న వ్యక్తి అందరికంటే ఎక్కువ ఇష్టమైన వాడు. (మిష్కాత్)

❁ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ముస్లిం లక్షణమును తెలుపుతు ఇట్లనిరి. అతని ద్వారా అనవసరంగా ఏ మానవునికి బాధ కలుగకూడదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

అబూహురైరహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఎవరి నోటితో, చేతితో మరొక ముస్లిం సురక్షితముగా వుండునో అతడే ముస్లిం. ఎవరితో ప్రాణము, ధనము పరంగా ప్రజలకు ఎలాంటి ప్రమాదము కలుగదో అతడే నిజమైన విశ్వాసుడు. (తిర్మిజి)

❁ మానవులకు మాత్రమే కాదు పశువులకు సైతం బాధ కలిగించకూడదని బోధించబడెను.

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ఇట్లనిరి. పిల్లిని ఇబ్బంది పెట్టినందుకు ఒక మహిళ శిక్షించబడెను. ఆమె పిల్లిని కట్టి వేసి చంపివేసెను. దానికి ఆహారము, నీరు ఇవ్వలేదు. అది భూమిలోని ఎలుకలను తిని జీవించేందుకు దానిని విడిచి పెట్ట లేదు. ఈ హింస వలన ఆమె నరకాగ్నిలో పడవేయబడెను. (ముస్లిం)

❁ హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మేము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఒక ప్రయాణములో వుంటిమి. వారు సల్లం ఏదో అవసరము కొరకు బయటికి వెళ్లిరి. మేము హుమ్ర అనే నామము గల ఒక పిట్టను పట్టుకొంటిమి. దాని వెంట రెండు పిల్లలు కూడ వుండెను. మేము దాని పిల్లలను పట్టుకున్నాము. హుమ్ర మా పైన ఎగురుతు మొరుగుతుండెను. ఇంతలోనే హుజూర్ సల్లం వచ్చేసిరి. దీనిని దీని పిల్లల వలన ఎవరు ఇబ్బంది పెడ్తున్నారు. దాని పిల్లలను తిరిగి ఇచ్చి వేయండని సూచించిరి. ఎవరో ఒకరు చీమల పుట్టను దహనం చేసినట్లు వారు సల్లం చూసినపుడు వారు సల్లం ఇట్లనిరి. ఒక ప్రాణిని అగ్నితో శిక్షించుట అల్లాహ్ తఆలాకు తప్ప మరెవరికి తగదు. (అబూదావూద్)

బాహ్యాముగా ఇవి చాలా సాధారణ, చిన్నపాటి సూచనలని అనుకుంటాము. కాని ఇతర మానవులు, ప్రాణులకు ఇబ్బంది కలిగించకుండా వారికి శాంతి, సుఖము కలిగించుటకు, శాంతి స్థాపించుటకు ఇవి చాలా ముఖ్యమైనవి, ప్రాథమికమైనవి.

**ప్రభుత్వ హక్కులు, బాధ్యతలు:**

ఇప్పటి వరకు సాధారణ మానవుల పరస్పర సంబంధములు, వారి హక్కులు, బాధ్యతల గురించి కొన్ని విషయములు తెలుపబడెను. ఇప్పుడు ఇస్లామీయ బోధనల ఆధారంగా ప్రభుత్వము, పాలకుల హక్కులు, బాధ్యతల గురించి కొన్ని విషయములు తెలుపుట అనివార్యమని భావిస్తున్నాను.

అన్నిటికంటే ప్రథమ విషయమేమనగా పౌరుల ప్రాథమిక అవసరాలు అనగా వారికి తగిన మోతాదులో ఆహారము, సముచిత దుస్తులు ప్రభుత్వ వనరుల మేరకు అందిస్తు వారి నివాసము కొరకు ఏర్పాట్లు చేయుట ప్రభుత్వ కర్తవ్యము.

ఈ ప్రాథమిక అవసరాలు సమకూర్చవలెనని పవిత్ర ఖుర్ఆన్ ఒక సూత్రమును సూచిస్తు ఇట్లు బోధించెను.

اِنَّ لَكَ اَلَّا تَجُوْعَ فِيْهَا وَلَا تَعْرٰى ○ وَاَنَّكَ لَا تَظْمَؤُا فِيْهَا وَلَا تَضْحٰى (తాహా:119,120) అనగా ఓ మానవుడా! నువ్వు ఆకలితో, దుస్తులు లేకుండా, ఆకాశము క్రింద తలపై నీడ లేకుండా వుండకూడదనే నీ ప్రాథమిక హక్కు ఆమోదించబడెను.

ఆకలి, దాహము, దుస్తులవంటి అవసరాలను తీర్చుటకు మానవులు కూడ పరస్పరం సహకరించు కుంటారు, ఒకరు మరొకరి అవసరాలను పూర్తి చేయుటకు ప్రయత్నిస్తారు, వివిధ సంస్థలు, NGOs కూడ మానవజాతి సేవలో నిమగ్నమై వున్నాయి.

కాని తమ పౌరులకు ఇటువంటి శాశ్వత అవసరాలు, వనరులను ఏర్పాటు చేయుట ప్రభుత్వ ముఖ్యమైన బాధ్యత. తద్వారా వారికి ఆహారము, దుస్తులు, గృహము అందుబాటులోకి రావలెను. ఏదైనా ప్రభుత్వము ఈ ప్రధాన కర్తవ్యమును నెరవేర్చుటలో నిర్లక్ష్యము లేదా సరిగ్గా ఏర్పాట్లు చేయనందున పౌరులలో అదే రీతిలో వ్యాకులత, ఆందోళన, అశాంతి ఏర్పడుతుంది. దాని ఫలితముగా విభిన్న నేరములు పుట్టుకొస్తాయి.

ఈ పరంపరలో ముఖ్యమైన విషయమేమనగా ప్రజలకు సముచిత ఆదాయ వనరులను సమకూర్చుట కూడ తప్పనిసరి. వారిని వారి ప్రతిభను బట్టి తమ కాళ్లపై నిలబెట్టుటకు ప్రయత్నించవలెను. యాచించు, అడుగు అలవాటు పడకుండా ప్రయత్నించవలెను. ఈ అంశము గురించి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని ఉపదేశములు, ఆచరణాత్మక ఉదాహరణలు ప్రవేశపెట్టుతున్నాను.

❁ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) ఉల్లే ఖించారు. అల్లాహ్ తఆలా విధించిన బాధ్యతలలో ఒక బాధ్యత శ్రమించి సంపాదించుట కూడ గలదు. (మిష్కాత్)

❁ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ మిఖ్దాద్ బిన్ యఁక్రబ్ (రజి) ఉల్లే ఖించారు. తమ స్వంత చేతులతో సంపాదించిన ఆదాయము కంటే మిన్న మరొక ఆదాయము లేదు. (బుఖారి)

❁ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యాచించుట, అడుగుటను ఇష్టపడేవారు కాదు. పై హస్తము అనగా దాత హస్తము క్రింది హస్తము అనగా యాచకుని హస్తము కంటే గొప్పదని ఉప దేశించే వారు. అయినను నిజమైన అవసరముతో ఎవరైనా వచ్చినచో వారి ఆస్థానము నుండి ఉట్టి చేతులతో తిరిగి పోయేవాడు కాదు. కాని ఎవరికైనా ఏమియును ప్రసాదించని యెడల అంతకంటే ఎంతో ఉత్తమ ఏర్పాటు చేసేవారు.

ఈ విషయమును తెలుపుతు హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) ఇట్లు తెలిపారు. ఒక అన్సారి యాచకుని స్థితిలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చెను. అతనికి ఏమైనా ప్రసాదించే బదులు అతనిని ఇట్లడిగిరి. నీ ఇంట్లో ఏమైనా వుందా? ఒక చద్దరు, ఒక ఛాగళ్లు వున్నవని అతడు సమాధానమిచ్చెను. ఆ రెండు వస్తువులను తీసుకొని రా! అని అతనికి వారు సల్లం సూచించిరి. అతడు ఆ రెండు వస్తువులను తీసుకొని వచ్చెను. అనంతరం వారు సల్లం ఆ రెండు వస్తువులను తమ అనుచరులలో వేలం వేయించిరి. నేను ఒక్క దిరహమ్‌లో ఈ రెండు వస్తువులను కొంటానని ఒకరనెను. ఇంతలోనే మరొక అనుచరుడు నేను రెండు దిర్‌హమ్‌లను కొంటానని అనెను. రెండు దిర్‌హమ్‌లలో ఆ రెండు వస్తువులను హుజూర్ సల్లం విక్రయించిరి. తదనంతరం ఆ అన్సారీతో ఇట్లనిరి. వీటిని తీసుకొని ఒక దిర్‌హమ్‌తో ఆహార వస్తువులను కొని ఇంట్లో అందించుము. రెండవ దిరహమ్‌తో ఒక గొడ్డలి కొనుగోలు చేసుకొని నా దగ్గరికి రా!. అతడు గొడ్డలి కొనుగోలు చేసుకొని రాగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ఆ గొడ్డలికి కర్ర బిగించి దీనితో కట్టెలు నరికి, నరికి విక్రయించుము. 15 రోజుల కంటే ముందు నువ్వు నాకు ఇటు వైపు కనిపంచకుమని అతనికి సూచించిరి. కావున ఆ వ్యక్తి కట్టెలు నరుకుతు విక్రయించసాగెను. తుదకు అతడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినప్పుడు అతడు 10 దిర్‌హమ్‌లు సంపాదించెను. అప్పుడు అతనితో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నువ్వు స్వయంగా సంపాదించి తినుట నువ్వు యాచిస్తు తిరగడం కంటే ఎంతో మంచిది. (అబూదావూద్)

❁ కూలీలకు కూలీ ఇచ్చుట గురించి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమిట్లు గలదు. కూలీకి అతని చెమట ఆరక ముందే అతని కూలీ హక్కు చెల్లించండి. (ఇబ్నె మాజ)

ఇంకా వారిట్లు హెచ్చరించేవారు. కూలీకి అతని కూలీ హక్కు ఇవ్వనిచో ఆ కూలీ తరపున నేను ప్రళయ దినమున జగడమాడుదును. ఈ ఆదేశము ద్వారా వెలువడే ఫలితము ఏమనగా ఎవరైనా యజమాని కూలీకి కూలీ ఇవ్వనిచో అతనికి ఆ కూలీ ఇప్పించుట ప్రభుత్వ కర్తవ్యము.

గౌరవనీయ శ్రోతలారా! పౌరులతో న్యాయము, నిజాయితిగా వ్యవహరించుట కూడ ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యము. ఇంకా అన్ని రకాల అన్యాయము, దౌర్జన్యమును అంతమొందించుటకు ప్రయత్నించ వలెను.

నేటి ఆధునిక యుగంలో నీతి, నిజాయితి అదృశ్యమగుట మొత్తం అశాంతి, పీడనమునకు కారణమైనది, ప్రపంచవ్యాప్త వ్యాకులతకు కారణమైనది. ఈ విషయము గురించి హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ పదే పదే ప్రపంచ అధినేతలకు సూచిస్తున్నారు. వారు క్యాపిటల్ హిల్ వాషింగ్టన్ డీ.సి.లో 2012వ సం॥లో తమ ఉపన్యాసములో ఇట్లనిరి.

**"ప్రజలందరు మానవులైనందున సమానమేనని పవిత్ర ఖుర్ఆన్ స్పష్టము చేసెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ చివరి ఖుత్బాలో ముస్లిములందరిని ఇట్లు ఆదేశించిరి. ఒక అరబ్బునికి అరబ్బేతరునిపై ఎలాంటి ప్రాధాన్యత లేదని ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. అలాగే ఒక అరబ్బేతరునికి అరబ్బునిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. తెల్ల జాతీయునికి నల్ల జాతీయుని ఎలాంటి ఆధిక్యత లేదని, ఒక నల్ల జాతీయునికి తెల్ల జాతీయునిపై ఆధిక్యత లేదని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. సర్వ జాతులు, రంగుల మానవులు సమానమని ఇస్లాం ఎంతో స్పష్టంగా బోధించెను. కుల, మతాలకతీతంగా, అసూయరహితంగా అందరికి సమాన హక్కులు**

**లభించాలని వారు సల్లం స్పష్టంగా ఆదేశించిరి. ఇదొక ప్రాథమిక, స్వర్ణక్షరాలతో వ్రాయదగ్గ సూత్రము. దీని ద్వారా అంతర్జాతీయ శాంతి, సామరస్యమునకు పునాది పడును."**

**అంతర్జాతీయ సంప్రదింపులు:**

దేశీయ, జాతీయ హక్కులు, విధుల తర్వాత ఇప్పుడు అంతర్జాతీయ సంప్రదింపుల గురించి సంక్షిప్తంగా కొన్ని విషయములు తెలుపదలచితిని. ప్రత్యేకంగా నేడు ప్రతి పెద్ద శక్తి చిన్న శక్తిని అణచి వేస్తుంది. వివిధ సాకులు, కారణాలు, మార్గముల ద్వారా చిన్న శక్తుల జీవిత పరిధిని తగ్గించటు ప్రయత్నిస్తున్నాయి. ఈ మొత్తం వివాదములు, కలహాలు, యుద్ధముల కారణముల గురించి గమనించినచో వెలువడే అతిపెద్ద కారణము ఏమనగా ఒక దేశము ఇతర దేశ సంపదను వశపరచుకొనుటకు లేదా అన్యాయంగా లబ్ధి పొందుటకు లేదా తమ అధీనములో వుంచుకొనుటకు లేదా తమ పెత్తనమును నడిపించుకొనటకు ప్రయత్నించబడుతుంది.

ఈ స్వార్థ పునాదిని పూర్తిగా అంతమొందించుటకు తాహా అధ్యాయములోని 132వ సూక్తిలో ఇట్లు ఆదేశించెను.

"వారిలో నుండి కొందరికి మేము ప్రాపంచిక అలంకరణ సామాగ్రినిచ్చి వున్నాము. నీవు వారి వైపు తమ రెండు కళ్ళ దృష్టిని విప్పారి వేయకుము. దాని ద్వారా వారిని మేము పరీక్షించుటకు (ఆ సామాగ్రి వారికి ఇవ్వబడెను). నీ ప్రభువు ఇచ్చిన ఆహారము అన్నిటి కంటే ఉత్తమమైనది శాశ్వతముగా నుండును."

రెండవ ప్రాథమిక ఆదేశము మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిలో ఇట్లు ఇచ్చెను.

"ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయము కొరకు ధృఢముగా నిలువుము. న్యాయము కొరకు సాక్షులై యుండుము. ఒక జాతిపట్ల మీకున్న శత్రుభావము వలన ఆ జాతికి మీరు అన్యాయము చేయుకుందురు గాక! ఎల్లప్పుడును న్యాయ బద్ధముగా నుండుము. అది ధర్మమునకు అత్యంత సమీపము. అల్లాహ్ ధర్మమును పాటింపుము. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్‌కు విధితమే."

నేడు చూడండి! పశ్చిమ శక్తులు కూడ తూర్పు శక్తులు కూడ, ఉత్తర శక్తులు కూడ, దక్షిణ శక్తులు కూడ ఒకరు మరొకరి వనరుల వైపు దురాశ, స్వార్థముతో చూస్తున్నారు. దండయాత్ర, ఇతరులను వశపరచుకొను, తమ పెత్తనం చెలాయించుటకు, తమ లాభములను రక్షించుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. తద్వారా ఇతర జాతులు, దేశములు ఎంతగా నష్టపోయినను, ఏ విధంగానైనను ఆ దేశములు, జాతులు నాశనమైనా పట్టించుకోరు.

అహ్మదియ్యా జమాఅత్ నాలుగవ ఇమామ్ హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహ్(రాబె రహిమహుల్లాహు తఆలా నేటికి చాలా సంవత్సరముల క్రితం ఇట్లు తెలిపిరి.

"నేటి కాలములో రాజకీయము చాలా మలినమైనపోయినది. న్యాయము, నిష్పాపరత లేకుండా పోయింది. ఇస్లాం పేరున తమ అధిపత్యమును ప్రకటించుకుంటున్న ముస్లిం దేశములు సైతం తమ విశ్వసనీయతలో ఇస్లామీయ ప్రవర్తనలను కోల్పోయాయి. ఇస్లామీయ మహా గొప్ప న్యాయ సూత్రములను పాటించకుండా తమ స్వార్థములతో నడుస్తున్నాయి.......(మరో వైపు) ఇతర దేశములు న్యాయము పేరున పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తున్నాయి. తామే న్యాయమును స్థాపించుటకు ప్రపంచములో నియమించ బడ్డామని, తాము లేనిచో, తమ శక్తి లేనిచో ప్రపంచములో న్యాయము కనుమరుగుననే రీతిలో మాట్లాడుతున్నాయి. కాని మీరు వివరంగా చూసినచో పవిత్ర ఖుర్‌ఆన్ ప్రవేశపెట్టిన న్యాయము ఇటు వైపు లేదు, అటు వైపు కూడ లేదు."

(ఖలీజ్ కా బుహ్‌రాన్ : పుట 14)

**ధార్మిక సంప్రదింపులు:**

ఇలాగే శాంతి కొరకు ధార్మిక సంప్రదింపులు కూడ చాలా ముఖ్యమైనవే. నేడు ధార్మిక బోధనల గురించి సరియైన అవగాహన లేనందున, తెలియనందున ధర్మ వ్యవస్థాపకుల బోధనలను పట్టించు కోకుండా నామమాత్రపు ధార్మిక నాయకులైన స్వంత అభిప్రాయములు, ఆలోచనలను గుడ్డిగా పాటిస్తున్నందున వివిధ ధర్మముల అనుయాయుల మధ్య ద్వేషము వ్యాపింపజేయబడుతుంది. ఇలా మత స్వేచ్ఛ, సామరస్యము అదృశ్యమైనందు వలన ప్రజల శాంతి, సుఖము ఎంత వరకు నిర్వీర్యమగు తుందనగా ప్రజలు ధర్మముతో విసిగిపోయి, దానిని విడిచి పెడ్తున్నారు. ధర్మముతో ముడిపడివున్నవారు కూడ ఆచారముగా మాత్రమే వున్నారు. కాని వారికి ధర్మ నిజమైన బోధనలు, విశ్వాసములు తెలియనే తెలియవు.

దీని గురించి ఇస్లాం శాంతియుత బోధనలు, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఆదర్శము ఒక నూతన కాంతిమయ అధ్యాయము. దానిని వివరించుటకు ఇప్పుడు సమయము లేదు.

కాని సంక్షిప్తంగా ఈ కొన్ని విషయములను మాత్రమే తెలుపుతున్నాను.

సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ కేవలం ముస్లిముల సంరక్షకుడు మాత్రమే కాదని పవిత్ర ఖుర్‌ఆన్ బోధిస్తుంది. దీనికి నిదర్శనమేమనగా అల్లాహ్ తఆలా ప్రతి జాతిలో తమ మార్గదర్శకుణ్ణి, సందేశహరుణ్ణి పంపెను. అందుకే ఏ మతమైనా తన నిజ స్వరూపాన్ని మార్చివేయబడినను దానిని పూర్తిగా మంచిది కాదని అనలేము.

ఇంకా తమ మతమును లేదా ధర్మమును విస్తరింపజేయుటకు ఒకరిని బలవంత పెట్టడం లేదా యుద్ధము చేయడము ధర్మబద్ధము కాదు. لَآ اِكْرَاهَ فِي الدِّيْنِ అనగా మతములో ఎట్టి నిర్బంధము లేదని పవిత్ర ఖుర్‌ఆన్ స్పష్టంగా ఆదేశించెను. మతమును ఖడ్గ మాటున విస్తరింపజేయుటకు బోధిస్తుందనే నింద పూర్తిగా తప్పు. ఇస్లామీయ యుద్ధములు కేవలం రక్షణాత్మకమైనవి లేదా అశాంతిని పారదోలుటకు, శాంతి భద్రతలను స్థాపించుటకు మాత్రమే చేయబడినవి.

ఈ ఆరోపణను ఆచరణ రూపంలో కూడ దూరము చేయుటకు అల్లాహ్ తఆలా ఈ కాలములో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నిజమైన అభిమాని హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఖడ్గము లేకుండా ప్రపంచానికి పంపెను. వారి ద్వారా, వారి ఉత్తరాధికారులు, అహ్మదియ్యా జమాఅత్ ద్వారా ఇస్లాంను ప్రపంచములో వ్యాపింపజేసి ఇస్లాం తన శాంతియుత బోధనల ద్వారా వ్యాపించినదని, దానికి ఎలాంటి ఖడ్గము లేదా యుద్ధము అవసరము లేదని నిరూపించదలచెను.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తఆలా మొత్తం ప్రపంచానికి మార్గదర్శకునిగా, ప్రవక్తగా చేసి పంపెను. స్థాయి పరంగా ఖాతమున్నబియ్యీన్ చేసి ప్రభవింపజేసెను. అయినను తన అనుయాయులెవరైనా తమను ఇతర ప్రవక్తల కంటే ఉత్తముడని వాదించి శాంతియుత వాతావరణమునకు భంగము కలిగించుటకు వారు భరించలేదు. బుఖారి షరీఫ్‌లో దీని గురించి ఒక కథనము ఇట్లు లభిస్తుంది. ఒకసారి ఒక యూదుడు బాజారులో ఏదో వస్తువు విక్రయిస్తుండెను. అతనికి ఒక ముస్లిం వ్యక్తి దాని విలువ తక్కువ చెప్పెను. ఆ విషయము ఆ యూదునికి నచ్చలేదు. అప్పుడతడు ఇట్లనెను. మూసా (అ)కు మానవులందరిపై ఆధిక్యత నొసంగిన అల్లాహ్ ప్రమాణము! ఇది విని ఆ ముస్లింకు కోప మొచ్చెను. కావున అతడు ఆ యూదుని చెంపపై కొట్టెను. అప్పుడా యూదుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు హాజరై ఇట్లు వేడుకొనెను. మేము మీ బాధ్యత, శాంతి ఒప్పందములో వున్నాము. ఈ ముస్లిం వ్యక్తి నన్ను చెంప దెబ్బ కొట్టి హింసించెను. బదులుగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చాలా ఆగ్రహానికి గురై, నాకు ప్రవక్తలపై ఆధిక్యతను ఇవ్వకండని ఆదేశించిరి (బుఖారి)

సారాంశమేమనగా మానవజాతిలో వ్యక్తిగత, జాతీయ స్థాయిలో సహనము, ఓర్పు విశాలంగా ఏర్పడదో అప్పటి వరకు ఇతరులకు బాధ కలిగించకుండా విశ్రాంతి కలిగించు స్ఫూర్తి ఏర్పడదు. ఇతరులకు ప్రయోజనము కలిగించుటకు స్వలాభమును త్యాగము చేయు ఉదాహరణ చూపించు భావము కలుగదో అన్నిటిని మించి న్యాయము, నిజాయితి స్థాపించబడదో అప్పటి వరకు ఇండ్లలో శాంతి ఏర్పడదు, వీధులలో శాంతి ఏర్పడదు, నగరములలో శాంతి ఏర్పడదు, దేశములో శాంతి ఏర్పడదు, అంతర్జాతీయ స్థాయిలో శాంతి ఏర్పడదు. ఇందుకు నేడు కాకున్నా రేపు లేదా ఎల్లుండి ప్రపంచము ఇస్లాం శాంతియుత బోధనలు, మానవ పరోపకారి, దయాసాగరులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఉపదేశములు, పవిత్ర ఆదర్శమును అనుసరించక తప్పదు. ఇలా జరగనిచో ప్రపంచములో శాంతి, భద్రతలు ఎన్నడు కనిపించవు.

ఇదే సందేశమును ప్రస్తుత ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ప్రపంచములోని పెద్ద పెద్ద సభలలో, ప్రపంచ అధినేతలకు అందిస్తున్నారు. గుమ్మం బయట నిలబడినదే కాక జాతులు, దేశముల లోనికి ప్రవేశించిన ప్రపంచవ్యాప్త వినాశనము నుండి హెచ్చరిస్తున్నారు. కొన్ని నెలల క్రితం

జర్మనీ జల్సా సాలానా ముగింపు సభలో ప్రసంగిస్తు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బిన్రసిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"శాంతి ఎంతో ముఖ్యమైన విషయమని మనము చూస్తున్నాము, భావిస్తున్నాము. శాంతి గురించి మాట్లాడుకుంటారు, శాంతి చాలా ప్రధానమని ప్రతి ఒక్కరు అంటారు. శాంతియుత వాతావరణమే ఇంటి ప్రశాంతత, రక్షణకు అనుషంగికమని, అంతర్జాతీయ స్థాయిలో కూడ ప్రశాంతత, రక్షణకు కూడ అనుషంగికమని ప్రతి ఒక్కరు అంటున్నారు. ప్రతి దశలో శాంతి స్థాపించబడాలని కోరుకుంటారు. కాని కోవలం కోరిక మాత్రమే శాంతిని పుట్టించదు. ఎందుకనగా ఇక్కడ కూడ శాంతి కోరిక స్వార్థముతో కూడుకున్నది. ఇదే మనము ప్రపంచములో చూస్తున్నాము."

"ప్రపంచములోనే కాక సాధారణంగా ప్రజలలోనైనా నాయకులోనైనా ఇవే దృశ్యములు మనకు కనిపిస్తున్నాయి. రాజకీయ నాయకుల పరస్పర వివాదములు, అధికారములోకి రావాలని ఒకరు మరొకరిపై దౌర్జన్యము, తమ దేశములోనే మనము చూస్తున్నాము, ఒకరు మరొకరిపై ఇలా చేయుటకు కారణము ఈ ఆలోచన ధోరణే. కేవలం శాంతిని ఆశించినచో అది పీడనమునకు కారణము కావచ్చును. ఎందుకనగా ఇందులో స్వార్థము చేరి వున్నది. అనగా శాంతిని కాంక్షించేవారు కేవలం తమకు, తమ సమీపులకు లేదా తమ దేశమునకు శాంతి కలుగవలెనని ఆశిస్తున్నారు. కాని ఇతరులు, శత్రువులకు శాంతి కలుగకూడదని వారు కోరుకుంటారు. తమ కొరకు వేరే ప్రమాణము, ఇతరుల కొరకు మరో ప్రమాణమును కోరుకున్నచో ప్రపంచములో స్థాపించబడే శాంతి పరిమిత ప్రజలకు శాంతి లభించును, మొత్తం ప్రపంచానికి శాంతి కలుగదు....మొత్తం ప్రపంచములో శాంతి ఏర్పడనప్పుడు అది నిజమైన శాంతి అనబడదు. వ్యక్తిగత, కుటుంబము, వంశము, కులం, జాతి, దేశ హద్దులను దాటి ఏర్పాటుకు కృషి చేసినప్పుడే, ఒక కేంద్రీకృత లక్ష్యముతో ప్రయత్నించినప్పుడే నిజమైన శాంతి అనబడును. నాపై వున్నటువంటి ఉనికి నా కొరకు మాత్రమే శాంతిని ఆశించక మొత్తం ప్రపంచమునకు శాంతిని కోరుకుంటున్నది, నా ఇంటి కొరకు, దేశము కొరకే కాక సకల దేశములకు శాంతిని ఆశిస్తున్నదని మానవుడు అర్థము, అవగాహన చేసుకోనంత వరకు ఇది సాధ్యము కాదు. కనుక ఇది హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శాంతి బోధనకు కేంద్ర బిందువు. అనగా ఒక పై ఉనికి నన్ను చూస్తున్నది, అతని కొరకు నేను నా మాటను, పనిని ఒకేలా చేసుకోవలెననే భావన కలుగవలెను. తమ కొరకు కోరుకుంటున్నదే ఇతరులకు కోరుకోవాలనే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన ఈ సూత్రమును శాశ్వతంగా పాటించవలెను.

తమ ఇహ, పరలోకమును చక్కదిద్దుకోవాలంటే, శాంతి, భద్రలతో వుండాలటే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన అల్లాహ్ తఆలా శాసనమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. يَّهْدِيْ بِهِ اللّٰهُ مَنِ اتَّبَعَ رِضْوَانَهٗ سُبُلَ السَّلٰمِ (అల్ మాయిదహ్:17) అనగా అల్లాహ్ ఇచ్చను అనుసరించిన వారిని అతడు శాంతిపథము నందు నడిపించును. ఈ జ్యోతిమయ సూచనను చదవడం, గుర్తుంచుకోవడంతోనే శాంతియుత మార్గములను అనుసరించిన వారగుదురు. రక్షణ మార్గములలో నడిచిన వారగుదురు. మానవ శాంతికి భంగం కలిగించే విధంగా ఏ వాక్యము ఈ గ్రంథములో లేదు. నేడు ఇటువంటి సందేశమును మనము మనవారికి, ఇతరులకు అందించుట మన కర్తవ్యము. ఇదే ప్రపంచ శాంతికి అనుషంగికము.

నేడు ఈ కర్తవ్యము మసీహ్ మౌవూద్ జమాఅత్‌నకు అప్పగించబడెను. మనము కుటుంబ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు దీని ప్రకారము మనము తమ వంతు పాత్ర పోషించనిచో మనము కూడ శాంతి, భద్రలతో వుంటామనే నమ్మకము లేదు. మన సంతానము కూడ శాంతి, భద్రలతో వుంటా నమ్మకము కూడ లేదు. అంధకారముల నుండి కాంతి వైపు తీసుకెళు టకు అల్లాహ్ తఆలా మనందరిని కారకులుగా చేయు గాక! ఉత్తమ రీతిలో ఈ కర్తవ్యమును నెరవేర్చుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించు గాక!"(ఇఖ్తితామి ఉపన్యాసము జల్సా సలానా జర్మని సెప్టెంబర్ 2022)

వ ఆఖిరు దావానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్

ఎందుకనగా ఈ స్థితిలో అసలు, శాశ్వత, శాసన ప్రయోజకుని విధంగా వారే అంతిమంగా యుందురు. లేనిచో హజ్రత్ ఈసా అలైహిస్సలాం మరల ప్రపంచములో వచ్చినచో ఖత్మె నబువ్వత్ ముద్ర తొలగిపోవును. తద్వారా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అవమానము జరుగును.

అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఈ ముఖ్య విషయమునే ప్రస్తావించుచు ఇట్లనిరి. "ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపైనే ప్రవక్తృత్వ విశిష్టతలన్ని ముగిసినవని నేను ఎంతో నమ్మకము, దావాతో చెప్పుచున్నాను. వారికి వ్యతిరేకంగా ఒక సంస్థను స్థాపించు వ్యక్తి అసత్యుడు, మోసకారి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరొకరిని ప్రవక్తగా విశ్వసించుచు వారి ఖత్మె నబువ్వత్‌ను ముక్కలు చేయు వ్యక్తి శాపితుడని నేను స్పష్టముగా తెలుపుచున్నాను. అందుకే అదే ముహమ్మదీయ ప్రవక్తృత్వ ముద్ర లేని వ్యక్తి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రవక్తగా వచ్చే ఆస్కారం లేదు. మా వ్యతిరేక ముస్లిములు పొరపాటు పడి ఖత్మె నబువ్వత్‌ను విడిచి ఇస్రాయీలీ ప్రవక్తను ఆకాశము నుండి దింపుచున్నారు. నేను తెలుపునదేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి, వారి శాశ్వత ప్రవక్తృత్వ చిన్నపాటి మహిమ ఏమనగా 13 వందల సంగల తరువాత కూడ వారి శిక్షణ, బోధనతో మసీహ్ మౌవూద్ వారి సమాజములో అదే ప్రవక్తృత్వ ముద్రను తీసుకొని వచ్చును. ఇది అవిశ్వాసమైనచో నేను ఈ అవిశ్వాసమును ఆశింతును. కాని వీరి తెలివి చీకటి పాలయ్యెను. ప్రవక్తృత్వ కాంతిలోని ఏ భాగము వీరికి లభించలేదు. కనుక దీనిని అర్థము చేసుకోలేరు. దీనిని అవిశ్వాసమని నిర్ణయించుచున్నారు. వాస్తవానికి దీనితో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టత, వారి జీవిత సాక్ష్యము లభించును. *(అల్‌హకమ్: 10 జూన్ 1905 : పుట 2)*

కాని విచిత్ర విషయమేమనగా నేడు కేవలము అహ్మదియ్యా జమాఅత్ వ్యతిరేకతలో అంధులై కోపము, ఈర్ష్య, అసూయ భావములకు లోనై సులభంగా ఖ్యాతిని పొందుటకు, సామాన్య ముస్లిములను రెచ్చగొట్టుటకు అహ్మదియేతర ఉలమాలందరు పవిత్ర ఖుర్‌ఆన్ వాస్తవములను ప్రక్కకు పెట్టి ఎంతో అబద్ధము, అసత్యము పలుకుచు "ఖాతమున్నబియ్యీన్" అనగా అన్ని రకాల ప్రవక్తృత్వము శాశ్వతముగా అంతమైనదని, ఇదే ముహమ్మదీయ సమాజ ఏకగ్రీవ విశ్వాసమని అంటున్నారు. వాస్తవానికి ఒక్క వ్యక్తి కూడ విభేదించనప్పుడే ఏకగ్రీవ విశ్వాసమనబడును. ఈ విశ్వాసములో ఒక్కరిద్దరే కాదు గొప్ప పండితులు తమ విభేదమును తెలిపిరి. వారి అభిప్రాయములను నేను తరువాత ప్రస్తావింతును. ప్రస్తుతము ఖత్మె నబువ్వత్ గురించి నేను కొన్ని విషయములను తెలిపెదను.

మన సాధారణ ముస్లిం సోదరులు వారి ఉలమాలు ఖత్మె నబువ్వత్ గురించి తమ విశ్వాస సాక్ష్యముగా కేవలము ఒక్క సూక్తిని وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ మాత్రమే ప్రవేశపెట్టెదరు. ఈ సూక్తియే విచారార్హణ గలది. పవిత్ర ఖుర్‌ఆన్ పద్ధతి يُفَسِّرُ بَعْضُهٗ بَعْضًا ఏమనగా అదొక అంశమును తెలిపినపుడు వివిధ చోట్ల దానిని విశదీకరించును, స్పష్టము చేయును. కాని ఈ ముఖ్యమైన అంశములో పవిత్ర ఖుర్‌ఆన్ وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ అని మౌనము పాటించెను. మన ముస్లిం సోదరులు దీనితో వెలికితీయదలచిన అంశమును దీనిని బలపరచుటలో ప్రస్తావించక పోవడమే కాక దీనికి వ్యతిరేకంగా అనేక చోట్ల ప్రస్తావించడం, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ లబ్దిని ఇతర ప్రవక్త కంటే గొప్ప రీతిలో విస్తృతంగా ప్రవేశ పెట్టుట మన ముస్లిం సోదరులు ఖాతమున్న బియ్యీన్ సూక్తితో తీయదలచిన అర్థము, భావము కాదనుటకు గట్టి నిదర్శనము.

అరబ్బీ నిఘంటువు ప్రకారము 'ఖతమ్' నకు మూడు అర్థములు తెలుపబడెను. ఇమామ్ ఇస్ఫహాని రాఘిబ్ రహ్మతుల్లాహ్ అలైహి తమ పుస్తకము "ముఫ్రదాతె రాఘిబ్' లో 'ఖతమ్' అను పదమును ప్రస్తావించిరి.

(1) 'ఖతమ్'నకు మొదటి అసలు అర్థము "తాసీరుష్షైయి" ఇతర వస్తువులపై తమ ప్రభావము వేయుట. ఉదాః ముద్ర తన చిత్రము, ప్రభావమును ఇతర వస్తువులపై వేయును.

(2) 'ఖతమ్' నకు రెండవ అర్థము నిలుపుదల, నివారించుట కూడ. కాని ఇది అసలు అర్థము కాక భావార్థము. ఉదాః خَتَمَ اللّٰهُ عَلٰى قُلُوْبِهِمْ وَعَلٰى سَمْعِهِمْ అల్లాహ్ వారి హృదయములపై ముద్ర వేసెను. అనగా సత్యమును స్వీకరించకుండా వారి హృదయముపై ముద్ర వేసెను. కాని ప్రతి విషయము కొరకు వారి హృదయములు మూసుకపోలేదు.

(3) 'ఖతమ్' నకు మూడవ అర్థము చివరి వరకు చేరుట కూడ. కాని ఇది కూడ అసలు అర్థము కాక భావార్థమే. ఉదాః ఇట్లందురు. నేను పవిత్ర ఖుర్‌ఆన్ ను ముగించినాను. దీని అర్థము ఖుర్‌ఆన్‌ను మూసి వేయుట లేదా ఆటంకము సృష్టించుట కాదు. తిలావత్ చేయుచు దాని చివరి వరకు చేరినామని దీని అర్థము.

'ఖతమ్'నకు నిజమైన నిఘంటువు అర్థము ఇతర వస్తువులో తమ చిత్రములను పుట్టించుట అని దీనితో స్పష్టమగుచున్నది. ఇదే అసలైన అర్థము. ఇతరత్రా అన్ని భావార్థములే. భాషా పండితుల ఆమోదిత సూత్రాను సారము ఒక పదమునకు అసలు అర్థము చేయుటలో ఆటంకముగా ఏర్పడే సూచన దాని వెనుక ముందు వుండనంత వరకు భావార్థము తీసుకోరాదు. (24వ పేజిలో చదువుము)

# అనుచరుల జీవిత చరిత్ర:
# హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు,
# హజ్రత్ మౌలాన నూరొద్దిన్ రజియల్లాహ్ తాలా అన్‌హు.

**బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం.**
**మినల్ మోమినీన రిజాలున్ సదఖూ మా ఆహదూ అల్లాహ అలైహి ఫమిన్‌హుం మ్మన్ ఖజా నహబహూ వ మ్మిన్ హుం మ్మన్ యన్‌తజిరు వమా బద్దలూ తబ్‌దీల** (అహజాబ్: 24)

అనువాదం: విశ్వాసులలో అల్లాహ్‌తో ఏ విషయము కొరకు వాగ్దానము చేసి యుండిరో దానిని సత్యరూపమిచ్చిన పురుషులున్నారు. వారిలో తన మొక్కుబడిని చెల్లించిన వారు కూడ యున్నారు. వారిలో ఇంత వరకు ఎదురు చూస్తూ ఉన్నవారు కూడ ఉన్నారు. వారు (తమ నడవడి)లో ఎట్టి మార్పు చేయలేదు.

గౌరవనీయులైన సభాధ్యక్షులు, సభకు విచ్చేసిన శ్రోతలారా! అందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్ కాతహు.

ఈ భవధీయుడి ఉపన్యాస శీర్షిక హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు మరియు హజ్రత్ హకీం మౌల్వీ నూరొద్దిన్ రజియల్లాహ్ అన్‌హు.

శ్రోతలారా! అల్లాహ్ తాలా తన ప్రియమైన దాసులను ఈ భూమండలంపై పైకి పంపిన ప్రతి కాలంలో వారికి సహాయ సహకారాలు అందించుటకు భూమ్యాకాశముల సంకేతాలను ప్రదర్శిస్తుంటాడు. వీటికితోడుగా వారిని పూర్తి స్థాయిలో అనుసరించు అనుచరులను కూడ అనుగ్రహిస్తుంటాడు. అలాగే అల్లాహ్ తాలా ప్రారంభ కాలంలో ఈ సృష్టికే కారకులైన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హజ్రత్ సిద్దీఖే అక్బర్‌ను అనుగ్ర హించినట్లుగానే చివరి కాలంలో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు నూరొద్దీన్ రజిను అనుగ్రహించాడు.

ఈ భవదీయుడు క్రమంగా ఆ ప్రవక్తల ఇరువురి అనుచరుల జీవిత చరిత్రను గూర్చిన కొన్ని ఆ ంశాలను ప్రసంగించుటకు ప్రయత్నించెదను. అల్లాహ్ తాలా అనుగ్రహించునుగాకా!. ప్రవక్తల తరువాత మానవ జాతిలో అందరి కంటే గొప్ప వ్యక్తిత్వం గలవారు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు. వీరిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మిత్రునిగా చేసుకున్నారు. వీరిని గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో సత్యాన్ని బలపర్చువారిగా, నీతి, నిజాయితిలకు ఆదర్శము, ఉదాహరణలుగా పేర్కొన్నాడు. వీరు మూర్ఖత్వపు కాలంలో కూడ మధ్యపానంను సేవించలేదు. జూదం వంటి చెడు వ్యసనాల నుండి పూర్తిగా దూరంగా ఉన్నారు. వీరిని గూర్చి హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెలిపారు. నేను వారి స్థాయికి, అంతస్తు వరకు ఎన్నడు చేరుకోలేను. వారిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులకు ఇమాంగా నియమించారు. వీరు స్వర్గపు అన్ని ద్వారాల నుండి ప్రవేశించుమని ఆహ్వానించబడుదురు. వీరు ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకులై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎంతగా సహాయ సహకారాలు అందించారనగా వాటిని గూర్చి తెల్పుచూ స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇందుకు ప్రతిఫలమును అల్లాహ్ తాలాయే వారికి నొసంగును అని తెలిపారు.

శ్రోతలారా!. హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆస్థాన కవులలో ఒకరైన హస్సాన్ బిన్ సాబిత్ అన్సారి రజి హజ్రత్ అబూబకర్ రజిను గూర్చి ఇలా తెలిపారు.

" ఎప్పుడైన నీ మనస్సులో ఏదైన బాధించువిషయం ఏదేని నీ మిత్రుని గూర్చి గుర్తుకువచ్చినప్పుడు అప్పుడు నీవు నీ సోదరుడైన అబూబకర్‌రజిను గుర్తు చేసుకో. వారి విశిష్టతల వలన వారు గుర్తుంచుకోబడతారు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మానవులందరిలో అందరి కంటే ఎక్కువ నిష్ఠాపరులు, అందరి కంటే ఎక్కువ ధర్మమూర్తులు. వారు తీసుకున్న బాధ్యతలకు ఎంతో బాధ్యతతో అందరి కంటే ఎక్కువగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేవారు. ఆం ఆ అబూబకర్‌యే సూర్ గుహలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్న రెండవ వ్యక్తి. వారు తమను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణలో పూర్తిగా అంకితం చేసుకున్నారు. వారు ఏ పని చేపట్టిన దానిని ఎంతో అందముగా ముగించేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిన వారందరిలో అందరి కంటే ప్రథములు. "

శ్రోతలారా! హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ద్వారా అల్లాహ్ తాలా ప్రపంచానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమ, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల విధేయత, మృదుత్వం, క్షమాగుణం, వీరత్వం, ఇస్లాం పట్ల పౌరుషం, పేదల పెన్నిది, ఉపకారం, సత్ప్రవర్తన వంటి వాటికి గొప్ప ఆదర్శవాదిగా నిలిపి చూపాడు.

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ అరబి పద్య భాగంలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హును పొగుడుతూ ఈ విధముగా వ్రాసారు. ఆయా పంక్తుల అనువాదం ఈ విధముగా గలదు.

" వారు అల్లాహ్ యొక్క ప్రవక్త వద్దకు స్వచ్ఛమైన మనస్సుతో వచ్చారు. ఫలితముగా కాంతివంతులైనారు. విద్వేషాలను పుట్టించు అంధాకారముల ప్రభావం ఏ మాత్రం మిగిలి యుండలేదు. వారు విధేయతను ప్రదర్శిస్తూ అభిమానం అనే రెక్కల సహాయంతో ఆకాశంలోకి ఎగిరిపోయారు. గౌరవనీయులైన ప్రవక్త కోసం కుడిభుజంగా మారిపోయారు. నేను మీరు ఈ రోజు తోటలలో ఆనందపు అనుభూతులను పొందుతున్నాము. కాని వారు మాత్రం యుద్ధ మైదానంలో ప్రళయ దినమున నిలబడినట్లుగా నిలబడేవారు. వారు స్వచ్ఛమైన మనస్సుతో అల్లాహ్ కొరకు తమ జన్మస్థలాలను వీడినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంలో ఒక అమితమైన అభిమానిగా ఉండిపోయారు. "

(సిర్రుల్ ఖిలాఫా, పుట 182)

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు అసలు పేరు అబ్దుల్లాహ్. వారి తండ్రి పేరు ఉస్మాన్ బిన్ ఆమిర్. వారి నానుడి పేరు అబూబకర్. వారి బిరుధులు అతీఖ్ మరియు సిద్దీఖ్. వారు క్రీ॥శ॥ 573 వ సంవత్సరములో జన్మించారు. వారి తల్లి పేరు సల్మా బిన్త్ సఖ్‌ర బిన్ ఆమిర్ . వారి నానుడి పేరు ఉమ్ముల్ ఖైర్.

ఇస్లాంను స్వీకరించుటకు ముందు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారి వృత్తి మరియు స్థాయి అంతస్థులను గూర్చి తారీఖే తిబ్రిలో ఈ విధముగా గలదు. అబూబకర్ రజి తమ జాతి ప్రజలలో గౌరవనీయులు, సమ్మతీయులుగా ఉండేవారు. మృదు స్వభావం గలవారు. వ్యక్తుల తాత ముత్తాతలను గూర్చి, వారి మంచి చెడులను గూర్చి అందరి కంటే ఎక్కువగా తెలిసినవారు. వారు వ్యాపారం చేసేవారు. సద్గుణాలు కల్గినవారు. సత్కార్యములకు నాయకులు. వారి జాతి ప్రజలు వారి హితోక్తుల వలన వారిని అభిమానించేవారు. వారి అనుభవం వలన, వారి శ్రేయస్కరమైన సమావేశాల వలన వారి సన్నిధికి రావడానికి ఎక్కువగా ఇష్టపడేవారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 1, పుట 540)

శ్రోతలారా! హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించు ఘటనను గూర్చి చాలా కథనాలు గలవు. వాటిలో నుండి కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించుచూను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి హజ్రత్ అబూబకర్ రజి గారి ఇస్లాంను స్వీకరించు ఘట్టంను గూర్చి తెలియజేస్తూ ఒకచోట ఇలా వివరించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేసిన సమయంలో హజ్రత్ అబూబకర్ రజి ఏదో పనిమీద బయటికి వెళ్ళారు. వారు తిరిగి వచ్చిన తరువాత వారి సేవకురాలు ఒకరు వారితో " మీ మిత్రుడు (నవూజు బిల్లాహ్) పిచ్చివాడైనాడు. చిత్ర విచిత్రముగా మాట్లాడుతున్నాడు. తనపై ఆకాశం నుండి దేవదూతలు అవతరిస్తున్నట్లుగా ప్రచారం చేస్తున్నాడ" అని అన్నది. అందుకు హజ్రత్ అబూబకర్ రజి వెంటనే అక్కడి నుండి బయలుదేరి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి చేరుకోని హుజూర్ (స) ఇంటి తలుపును కొట్టారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటకి రాగానే హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స)తో మీరు నాకు ఎలాంటి వివరణ ఇవ్వకుండా కేవలం ఈ ఒక్క విషయాన్ని అనగా మీపై దేవదూతలు అవతరిస్తున్నట్లుగా, మీతో మాట్లాడుతున్నట్లుగా మీరు ప్రకటించారా? చెప్పండి.

అని అడిగారు. హజ్రత్ అబూబకర్ రజి ఎక్కడ పొరపాటుకు గురి అవుతారో అనే భయంతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వివరణ ఇవ్వడానికి ప్రయత్నించారు. కాని హజ్రత్ అబూబకర్ రజి మరల హుజూర్ (స)తో మీరు వివరణ ఇవ్వకండి. మీరు కేవలం నాకు మీరు ప్రకటన చేసిన విషయాన్ని గూర్చి చెప్పండి? అని అడిగారు. మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కనీసం నచ్చజెప్పాలి అనే ఉద్దేశంతో మాట్లాడుచుండగా హజ్రత్ అబూబకర్ రజి కాదు కాదు మీ గురించి విన్న విషయం నిజమేనా? అదొక్కటే చెప్పండి అని మరల అడిగారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి వెంటనే నేను మిమ్ములను విశ్వసించుచున్నాను అని విన్నవించుకున్నారు. ఆపై "నేను కేవలం ప్రకటనను తెలుసుకోని విశ్వసించాలని భావించాను కాని ఆధారాలను తెలుసుకోని కాదు అందుకే నేను మిమ్ములను ఆధారాలు చూపడాన్ని అడ్డుకున్నాను. ఎందుకనగా మీరు సత్యవంతులు, సన్మార్గమును అవలంభించువారు అని నమ్మిన తరువాత ఎలాంటి ఆధారాల అవసరమే ఉండదు. అని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మొత్తానికి మక్కావారు దాచిపెట్టిన విషయాన్ని హ్జత్ అబూబకర్ రజి తమ నడవడిక ద్వారా స్పష్టం చేశారు. (తఫ్సీరే కబీర్ సంపుటి 2, పుట 251)

ఇక రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విషయమేమనగా "నేను ఎవరిని ఇస్లాం వైపు ఆహ్వానించిన వారు ఎంతో కొంత సందిగ్ధంలో పడ్డారు. కాని అబూబకర్ రజి మాత్రం ఒక్కరే నేను ఇస్లాంను తెలుపగా వారు క్షణం ఆలస్యం చేయకుండా ఇస్లాంను స్వీకరించారు. "

(ఇబ్నే హిష్షామ్ సంపుటి 1, పుట 2267)

శ్రోతలారా! ఇస్లాంను స్వీకరించిన తరువాత మక్కావారు వారిపై దౌర్జన్యం చేయడం ప్రారంభించారు. రకరకాలుగా చిత్రహింసలకు గురి చేశారు. సన్మార్గంలో నడుచువారికి ఎదురయ్యే సమస్యలు, ఇబ్బందుల సాంప్రదాయ పర్వం మొదలైనది. అనుచరుల జీవితాలలో కూడ ఈ సాంప్రదాయం కొనసాగింది. ఎంతగా దౌర్జన్యానికి గురైనారనగా వారి స్థితిని చూసి పెద్ద పెద్ద పర్వతాలే కరిగిపోయాయి. కాని వీరు మాత్రం తమ పవిత్ర సంకల్పంతో తమ ప్రాణాలను, సంపదలను దైవ మార్గంలో ఖర్చు చేస్తూనేపోయారు. మక్కాకు చెందిన అవిశ్వాసులు ఇస్లాంను స్వీకరించిన వారిని రకరకాల చిత్రహింసలకు గురి చేశారు. బలహీనులు, నిరుపేదల ముసల్మానులే కాకుండా స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజి కూడ మక్కా అవిశ్వాసుల చేతులలో పీడించబడ్డారు. బాధించబడ్డారు. వారిని కూడ రకరకాల చిత్రహింసలకు గురి చేసినట్లు చరిత్ర ఆధారాలను భద్రపరిచింది. ఒక కథనములో ఈ విధముగా గలదు. ఒకసారి అన్యారాధులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మీరు మా ఆరాధ్య దైవాలను వ్యతిరేకిస్తూన్నారు కదా? అని అడిగారు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానం ఇచ్చారు. వెంటనే మక్కావారు హుజూర్ (స) ను చుట్టు ముట్టారు. ఆ సమయంలో ఎవరో ఒకరు హజ్రత్ అబూబకర్ రజితో నీవు నీ మిత్రున్ని కాపాడుకో అని సందేశం పంపారు. హజ్రత్ అబూబకర్ రజి వెంటనే ఖాన కాబా వద్దకు చేరుకొని చూడగా ప్రజలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చుట్టు ముట్టిఉండడం కనిపించింది. హజ్రత్ అబూబకర్ రజి వారితో మీరు నాశనమైపోవుదురు గాకా!. అ తఖ్తులూన రజులన్ అన్ య్యఖూల రబ్బియల్లాహు వఖద్ జాఅకుం బిల్ బయ్యినాతి మిన్ రబ్బికుం (అల్ మోమినీన్: 29) నాదైవం అల్లాహ్ అని ప్రకటించినందునే మీరు ఒక వ్యక్తిని చిత్రహింసలకు గురి చేస్తారా?. నిజానికి ఆ వ్యక్తి మీ వద్దకు స్పష్టమైన సంకేతాలతోనే వచ్చాడు కదా!. అని హెచ్చరించారు. అప్పుడు వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వదిలి వేసి హజ్రత్ అబూబకర్ రజిను చుట్టు ముట్టి వారిని కొట్టారు. హజ్రత్ అబూబకర్ రజి కుమార్తే హజ్రత్ అస్మా రజి ఇలా తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజి మా ఇంటికి తీవ్రగాయాలతో వచ్చారు. వారి వెంట్రుకలను చేతితో పట్టుకున్నచో చేతి నిండ ఊడిపోయేవి. కాని ఆ సమయంలో కూడ వారు రజి తబారక్త యా జుల్ జలాల్ వ ల్ ఇక్రామ్ అని పఠిస్తున్నారు.

శ్రోతలారా! హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఇస్లాంను స్వీకరించిన తరువాత ఎంతో ఉత్సాహంతో ఇస్లాంను గూర్చిన ప్రచారం చేసేవారు. ఆ ప్రచార ఫలితముగానే హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి, తల్హా బిన్ అబ్దుల్లాహ్, సఅద్ బిన్ అబీ వఖాస్ రజి, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిలతో పాటు మరి కొందరు ప్రముఖ అనుచరులు కూడ ఇస్లాంను స్వీకరించారు. వారు రజి గారి స్వీయ పుణ్యస్వభావం, నిష్టాపరత వారు కలిసే ప్రతి ఒక్కరిని ప్రభావితం చేసేది. వారు రజి జీవితం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు పేద ముసల్మానుల సేవకు పూర్తిగా అంకితం చేశారు. ఇస్లాంను స్వీకరించినందున అనేక మంది బానిసలు, బానిసరాల్లు తమ యజమానుల చేతిలో చిత్రహింసలకు గురి అయ్యేవారు. కాని వారందరు హజ్రత్ అబూబకర్ రజి వలనే స్వతంత్రమును పొందారు. ఈ బానిసలలో హజ్రత్ బిలాల్ రజి, హజ్రత్ ఆమిర్ బిన్ ఫహీమిర రజి లు కూడ ఉన్నారు. అల్లాహ్తాలాపై మనస్సును కేంద్రీకరించుకోవడం కోసం వారు రజి తమ ఇంటి ముందు ఉన్న వరాండాలో ఒక చిన్న మస్జిద్‌ను నిర్మించుకున్నారు. వారు రజి చేసే ప్రార్ధనలు ఎంత అద్భుతముగా ఉండేవనగా, ప్రజలు కేవలం వారి ప్రార్ధనలను చూడడానికే వచ్చేవారు. ఆపై ప్రభావితులయ్యేవారు. వారు రజి అల్లాహ్ తాలా ఆదేశం "ఖుల్ ఇన్ని స్వలాతి వ నుసుకీ వ మహయాయ వ మమాతి లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ " ను అనుసరించి తమ జీవితపు ఒక్కొక్క క్షణాన్ని గడిపారు.

శ్రోతలారా! హజ్రత్ అబూబకర్ రజి అల్లాహ్ తాలా కొరకు ధనమును ఖర్చు చేయుటలో, ధానగుణంలో ఇతర అనుచరులందరిలో అధికత్యను చాటారు. ఒక కథనము మేరకు ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ మార్గంలో ఖర్చుచేయుమని మమ్ములను ఆదేశించారు. ఆరోజు హజ్రత్ ఉమర్ రజి తమ మనస్సులో నేను ఈ రోజు హజ్రత్ అబూబకర్ రజి కంటే ఎక్కువగా ఖర్చుచేస్తాను అని భావించుకున్నారు. ఈ క్రమంలో వారు తమ ఇంటికి వెళ్ళి ఇంట్లో ఉన్నటు వంటి ధనములో సగాన్ని తీసుకవచ్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మా అబ్ఖైతు లి అహ్లిక అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సగం ధనమును అని సమాధానం ఇచ్చారు. అంతలోనే హజ్రత్ అబూబకర్ రజి ఒక పొట్లమును తీసుకొని రసూలుల్లహ్ సల్లల్లహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఓ అబూబకర్ మీ కుటుంబ సభ్యుల కోసం ఏమి వదిలి వచ్చావు? అని అడిగారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్తను వదిలి పెట్టి వచ్చాను అని సమాధానం ఇచ్చారు.

(మిష్కాత్: పుట 554)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకచోట ఇలా తెలిపారు. అబూబకర్ రజి సంపద నాకు లాభము చేకూర్చినంతగా మరెవరి సంపద లాభమును చేకూర్చలేదు. హుజూర్ (స) మరలఇలా అన్నారు.: నేను ప్రపంచంలో అందరు ఉపకారులకు పరోపకారములు చేశాను. కాని సిద్దీఖే అక్బర్ ఉపకారాలకు మాత్రం పరోపకారములను అల్లాహ్ తాలా అనుగ్రహిస్తాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హుకు సిద్దీఖ్ అనే బిరుదును ప్రధానం చేశారు. కావున వారి రజిలో ఎలాంటి విశిష్టతలు ఉన్నాయో అల్లాహ్యే బాగుగా ఎరుగును.ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా కూడ తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హు మనస్సులో ఉన్న దాని వలనే వారికి ఆ ప్రాధాన్యత లభించింది. ఒకవేళ క్షుణ్ణంగా పరిశీలించి చూసినచో నిజానికి హజ్రత్ అబూబకర్ రజి చూపించిన సత్యతకు ఉదాహరణ మరెక్కడ కూడ మనకు కనిపించదు. వాస్తవమేమనగా ప్రతి కాలంలో ఎవరైతే సిద్దీఖ్ విశిష్టతలను పొందాలను ఆకాంక్షిస్తుంటారో వారు హజ్రత్ అబూబకర్ రజి వంటి లక్షణాలను, గుణగణాలను స్వాభికమును తమలో పుట్టించుకోవలెను. సాధ్యమైనంత వరకు ఇందుకోసం ప్రయత్నించాలి. ఇంకా సాధ్యమైనంత వరకు దుఆలు చేయాలి. ఎప్పటి వరకైతే అబూబకర్ స్వభావపు లక్షణాలను తనలో పుట్టించుకోనంత వరకు, వారి విధానాన్ని అనుసరించనంత వరకు సిద్దీఖ్ యొక్క విశిష్టతలు పొందలేరు.

శ్రోతలారా! హజ్రత్ సిద్దీఖే అక్బర్ రజి స్వభావం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయంనకు అనుగుణముగా ఉన్నది. వారి ప్రతి పని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించడం, విధేయతను చూపడంగానే కనిపిస్తుంది. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఈ రోజు మీలో ఎవరు ఉపవాసం ఉన్నారు? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి నేను ఉన్నాను అని సమాధానం ఇచ్చారు. మరల ఈ రోజు మీలో జనాజ నమాజ్‌లో పాల్గొన్నారు? అని హుజూర్ (స) ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి నేను పాల్గొన్నాను అని సమాధానం ఇచ్చారు.

మరల ఈ రోజు మీలో ఎవరు ఆకలితో ఉన్నవారికి అన్నం వడ్డించారు? అని హుజూర్ (స) ప్రశ్నించారు. అందుకు కూడ హ్జ్రత్ అబూబకర్ రజి నేను అని సమాధానం ఇచ్చారు. మరల హుజూర్ (స) మీలో ఎవరు ఈ రోజు అనారోగ్యంతో ఉన్నవారిని పరామర్శించారు? అని అడిగారు. అందుకు హ్జ్రత్ అబూబకర్ రజి నేను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఈ విశిష్ట లక్షణాలు ఉన్నటు వంటి వ్యక్తి ఖచ్చితముగా స్వర్గములోకి ప్రవేశిస్తాడు. (ముస్లిం, 1028)

శ్రోతలారా! మదీనా ముబారక్‌కు ప్రస్థానం చేయుచున్న తరుణంలో హ్జ్రత్ అబూబకర్ రజి చూపించిన విధేయత, అంకిత భావానికి ఉదాహారణ మరెక్కడ కనిపించదు. ప్రస్థానం కోసం ముందుగానే సిద్ధము చేసిన తన రెండు ఒంటెలలో ఒకదానిని బహుమానంగా రసూలుల్లాహ్ సల్లల్లహు అలైహి వసల్లంకు ఇవ్వగా దానిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం నగదుకు కొనుగోలు చేశారు. హ్జ్రత్ అబూబకర్ రజి 5000 దిర్హములను మార్గ మధ్యలో ఖర్చుకోసం వెంటతీసుకవచ్చారు. ఆపై సూర్ గుహలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంను పొందారు. ఈ ఘటనను గూర్చి ఖుర్ఆన్ షరీఫ్‌లో కూడ పొందుపర్చడం జరిగింది. అనగా సానియస్నైని ఇజ్‌హుమా ఫిల్ ఘారి ఇజ్ యఖూలు లిసాహిబిహీ లా తహ్జన్ ఇన్నల్లాహ్ మఅనా (తౌబ: 40)అనగా ఇద్దరిలో రెండవ వ్యక్తి మొదటి వ్యక్తితో కలిసి గుహలో ఉన్నప్పుడు మొదటి వ్యక్తి తన మిత్రునితో నీవు కలత చెందకుము. నిశ్చయముగా అల్లాహ్ తాలా మ నతో ఉన్నాడు అని అన్నాడు.

ప్రస్థానం చేస్తున్న సమయంలో ఈ అరబ్ వంశీయుడైన నిస్సహాయ సైనికుడు హుజూర్ (స)కు రక్షణ కల్పించడం కోసం కొన్ని సార్లు హుజూర్ (స)కు ముందు ప్రయాణించేవారు, కొన్ని సార్లు వెనకాల ప్రయాణించేవారు. కొన్ని సార్లు కుడివైపు ప్రయాణించేవారు. కొన్ని సార్లు ఎడమవైపు ప్రయాణించేవారు. అలా వారు తమ ప్రియమైన నాయకుడిని సురక్షితముగా మదీనాకు తీసుకవెళ్ళారు.

(సీరతుల్ హల్బియా, పుట 45, ప్రచురణ బేహ్రూత్).

ఈ ప్రస్థాన ప్రయాణంలో హ్జ్రత్ అబూబకర్ రజి ఒక అన్యారాధుడు తమ వెనకాల వెంబడిస్తున్నాడని తెలుసుకుని ఏడ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అందుకు గల కారణాన్ని అడిగినప్పుడు వారు రజి " ఓ రసూలుల్లాహ్ నేను నా ప్రాణ భయంతో ఏడ్వడం లేదు. నా ప్రియమైన నాయకుడు (స)కు ఎలాంటి ఆపద రాకూడదు అని నేను మీ కోసం ఏడుస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. "(మస్నద్ అహ్మద్, సంపుటి 1, పుట 2, ప్రచురణ ఈజిప్ట్).

శ్రోతలారా! సూర్ గుహలోకి ప్రవేశించినప్పుడు హ్జ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గుహ మొత్తాన్ని శుభ్రం చేశారు. పాములు తేల్లు రాకూండ ఉండడం కోసం అన్ని రంధ్రాలను మూసి వేశారు. ఒక రంధ్రం ఉండడంతో దానిని తమ కాలి వ్రేలుతో మూసివేశారు. ఆ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ అబూబకర్ రజి కాలుపై తలపై పడుకున్నారు. కాలు అడ్డుపెట్టిన రంధ్రంలో నుండి ఒక పాము హ్జ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిను కాటువేసింది. అయినా కూడ ఆ నిజమైన అభిమాని తమ ప్రియమైన నాయకుడికి ఎలాంటి ఇబ్బంది కలుగకూడదని అలాగే కదలకుండా ఉండిపోయారు. ఒకవైపు బాధ మరోవైపు అభిమానం ఈ రెండింటి కలయిల వలన వారి కన్నుల వెంట కన్నీరు కారాయి. ప్రవక్త యొక్క ఎంత గొప్ప అభిమాని. వారి కి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి అభిమానం వలనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎగరవేసిన పతాకమును దించుటకు సిద్ధముగా లేకుండెను.

శ్రోతలారా! నిస్సందేహముగా ప్రపంచంలో అనేక మంది అభిమానులు జీవితాన్ని గడిపారు. ఆ అభిమానం వలన కొందరు రాజరికపు కిరిటాన్నే తిరస్కరించ వచ్చును. మరి కొందరు తమ నాయకుడిపై ఉన్న అభిమానం వలన భార్య పిల్లలను వదిలివేసి ఉండవచ్చును. మరి కొందరు క్షణం కోసం తపించగా మరుక్షణమే వారిని సిలువపైకి ఎక్కించి ఉండవచ్చును. కాని పూర్తి వివేకంతో, నమ్మకంతో, నిలకడతో, నిరంతరం మరియు సంపూర్ణముగా ఏకదాటిగా తమ అభిమానపు వాగ్దానాన్ని ఎవరైన నిర్వర్తించినచో అది కేవలం హ్జ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు గారికే చెందుతుంది. వారి ముందు ప్రపంచపు అన్ని రకాల అభిమానపు గాథలు అసంపూర్తిగ నిలుస్తాయి. వారు రజి ప్రేమాభిమానంను వ్యక్తపర్చుటకు ప్రదర్శించిన విధానం ప్రళయ దినం వరకు ప్రతి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానికి సిద్దీఖే అక్బర్ రజియల్లాహ్ తాలాఅన్హు అనుసరనను అనుసరించవలసి ఉంటుంది.

శ్రోతలారా! హ్జ్రత్ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హ్జ్రత్ అబూబకర్ రజికు ఉన్నటు వంటి ప్రేమాభిమానంను గూర్చి హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు. మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేయు సందర్భములో మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన సందర్భములో కూడ హ్జ్రత్ అబూబకర్ రజి ఆ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి సల్లం పట్ల అభిమానపు అనుబంధాన్నే కల్గియున్నారు. ఆ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అన్నసర్ అధ్యాయం అవతరించినప్పుడు, అందులో హుజూర్ (స) గారి మరణంను గూర్చిన ఆంతర్యము గలదు. కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఉద్దేశించి ఇలా అన్నారు. అల్లాహ్ తాలా తన ఒక దాసునికి తన సామిప్యంను మరియు ప్రాపంచిక వైభవంలో ఒకదానిని ఎంచుకొమ్మని కోరినాడు. అందుకు నేను అల్లాహ్ తాలా యొక్క సామిప్యంనకు ప్రాధాన్యతను ఇచ్చాను. ఈ విషయం విన్న తరువాత అనుచరులందరు ఆనందించసాగారు. కాని హ్జ్రత్ అబూబకర్ రజి మాత్రం ఎక్కిళ్ళు పెట్టి ఏడ్వసాగారు. చివరికి వారు తమను నిగ్రహించుకోలేక బోరున ఏడ్చారు. ఆ స్థితిలోనే ఇలా అన్నారు: ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! మీకొరకు మా తల్లిదండ్రులు, భార్య పిల్లలు అందరు అర్పించుకొనుటకు సిద్ధముగా ఉన్నారు. ఒక విధముగా చెప్పదలచినచో తెలిసిన బంధువు ఎవరైన అనారోగ్యమునకు గురైనచో మేకను బలి ఇచ్చినట్లు అదే విధముగా హ్జ్రత్ అబూబకర్ రజి తమను తమ బంధువులందరి త్యాగాన్ని ఆ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు సమర్పించారు. హ్జ్రత్ ఉమర్ రజి మరియు ఇతర అనుచరులు అందరు కూడ హ్జ్రత్ అబూబకర్ రజి ఏడ్వడం ఇలా మాట్లాడడంను చూసి ఆశ్చర్యపోయారు. ఆ క్రమంలో ఆ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అబూబకర్ నాకు ఎంత ప్రియమైనవాడనగా, ఒకవేళ అల్లాహ్ కాకుండా మరొకరిని సాన్నిహితుడిని చేసుకోవడానికి అనుమతించినచో నేను ఇతనినే సాన్నిహితుడిని చేసుకునేవాడిని. కాని ఇప్పుడు ఇతడు నా మిత్రుడు. మరల ఇలా ఆదేశించారు. ఈ రోజు నుండి మస్జిద్‌కు చెందిన అన్ని కిటికీలను మూసి వేయ్యండి. కాని అబూబకర్ రజి కిటికిని తెరిచి ఉంచండి. ఈ విధముగా ఆ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ అబూబకర్ రజికు తమ పట్ల ఉన్న ప్రేమాభిమానాలను కొనియాడారు. ఎందుకనగా ఈ అభిమానం సంపూర్ణమైనది. ఆ అభిమానమే ఈ విజయం, సఫలం వెనకాల ఆ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణపు వార్త ఉన్నదని గ్రహించారు. అందుకే వారు రజి తమ మరియు తమ బంధువు మిత్రుల ప్రాణ త్యాగాలను బహుమానంగా ఇచ్చుటకు సిద్ధమైనారు.

హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. హదీస్‌లలో ఇలా గలదు. ఒకానొక సందర్భములో హ్జ్రత్ అబూబకర్ రజి మరియు హ్జ్రత్ ఉమర్ రజిలకు ఏదో విషయంలో వాదోపవాదనలు జరిగాయి. హ్జ్రత్ అబూబకర్ రజి తగాధ ఇంకా పెరుగవచ్చుననే ఉద్దేశంతో అక్కడి నుండి వెళ్ళుటకు సిద్ధమైనారు. హ్జ్రత్ ఉమర్ రజి హ్జ్రత్ అబూబకర్ రజి చొక్కాను పట్టుకొని నా ప్రశ్నకు సమాధానంను ఇవ్వుము అని అడిగారు. ఈ క్రమంలో హ్జ్రత్ అబూబకర్ రజి చొక్కా చినిగిపోయింది. హ్జ్రత్ ఉమర్ రజి ఆ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని జరినది వివరించి తన తప్పిదాన్ని స్వీకరించారు. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు. ప్రపంచం మొత్తం నన్ను వ్యతిరేకిస్తున్న సమయంలో అబూబకర్ నన్ను విశ్వసించాడు. అన్ని రకాలుగా నాకు సహాయాన్ని అందించాడు. అంతలోనే హ్జ్రత్ అబూబకర్ రజికూడ చేరుకున్నారు. ఆ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోపాన్ని చూసి తమ తప్పిదాన్ని కూడ స్వీకరించారు. హ్జ్రత్ అబూబకర్ రజి గారి అభిమానం ఇది. వారు హుజూర్ (స) బాధను చూడలేక పోయారు.

శ్రోతలారా! అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి అన్ని యుద్ధాలలో పాల్గొన్నారు. ఏ యుద్ధాన్ని కూడ వారు రజి వదిలి పెట్టలేదు. ఉహద్ యుద్ధంలో కూడ అనుచరులందరు చెల్లాచెదురైనా కూడ హ్జ్రత్ అబూబకర్ రజిరసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటుగా నిలబడి పోరాడినారు. అదే విధముగా తబూక్ యుద్ధంలో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన గొప్ప పతాకమును హ్జ్రత్ అబూబకర్ రజికు అప్పగించారు. ప్రవక్తుత్వం ప్రారంభమైన కాలం నుండి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించు వరకు ప్రాణాలు అర్పించునట్లుగా అంకితభావంతో నడుచుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఈ సేవల ప్రభావం ఎంతగా చూపిందనగా ప్రాణం, ధనం రీత్య ఇతరులందరి కంటే ఎక్కువగా

అబూబకర్ నాకు ఉపకారం చేశాడు అని ప్రకటించారు.

శ్రోతలారా! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత అనుచరులు దు:ఖం, బాధతో పిచ్చివారి వలే మారిపోయారు. కాని అల్లాహ్ తాలా అబూబకర్ సిద్దీఖ్ రజిద్వారా మరల స్థిరత్వంను అనుగ్రహించాడు. ఆ సందర్భములో వారు రజి చాలా గొప్ప సిద్ధాంతాన్ని అనుసరించారు. చెల్లా చెదురు అవుతున్న సమాజాన్ని ఏకీకృతం చేశారు. ఒక విధముగా చూసినచో వారే అల్లాహ్ పిలుపుగా వచ్చినట్లుగా ఉన్నారు. ఆపై ఎలుగెత్తి ఈ విధముగా చాటారు. వమా ముహమ్మదున్ ఇల్లా రసూలు. ఖద్ ఖలత్ మిన్ ఖబ్లిహిర్రుసులు (ఆలే ఇమ్రాన్: 145) అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ సందేశహరులు. మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందు అవతరించిన ప్రవక్తలందరు పరమపదించారు.

ఈ ఆధ్యాత్మిక పిలుపును వినడంతోనే ఒకరి తరువాత మరొకరు అలా సమాజీకులందరి మనస్సు శాంతించింది. వారి మనస్సులు నెమ్మదించాయి. హజ్రత్ ఉమర్ రజి ఈ సూక్తి విన్న తరువాత స్థిరముగా ఉండలేకపోయాడు. నిస్సహాయుడై ఒక్కసారిగా నేలకూలిపోయాడు. ఆపై రోధించసాగారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత చెల్లాచెదురైన ముస్లిం సమాజం బరువు బాధ్యతలు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజికే అప్పగించడం జరిగింది. వారు రజి యల్లాహ్ అన్హు చెడును సంస్కరించారు, నెలకూలిన దానిని పున:నిర్మాణం చేశారు. చెల్లాచెదురైన వారిని ఏకీకృతం చేశారు, వంకరను సరి చేశారు. (తారీఖుల్ ఖులఫా పుట 51-52)

వారి రజి ఖిలాఫత్ కాలంలోనే ఇస్లాం అరబ్‌కు చెందిన పెద్ద పెద్ద ప్రభుత్వాలకు గవర్నరులను నియమించడం జరిగింది. సిరియాను జయించడం, ఈరాన్‌ను జయించడం. మార్గభ్రష్టత్వంపు అల్లరులను అణిచివేయడం, ఖుర్ఆన్ కరీంను ఒక గ్రంథ రూపంలో ప్రచురింపజేయడం వంటి గొప్ప గొప్ప కార్యక్రమాలు వారి రజి ఖిలాఫత్ కాలంలోనే జరిగాయి.

శ్రోతలారా! ఈ అభిమానుడు తమ సర్వస్వంను అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అంకితం చేశారు. ఆపై తమ దైవాన్ని సంతృప్తి పర్చి 2 సంవత్సరాల 3 నెలల పాటు ఖిలాఫత్‌ను కొనసాగించిన తరువాత తన దైవ సన్నిధికి చేరుకున్నారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

ఇప్పుడు ఈ భవదీయుడు నా ఉపన్యాసపు రెండవ భాగమును గూర్చి మీ ముందు ప్రస్తావించుతాడు.

శ్రోతలారా! మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం ఈ కాలంలో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్‌గా అవతరించారు. పూర్తి ఖుర్ఆన్ భవిష్యవాణుల ప్రకారం అల్లాహ్ తాలా ఏ విధముగానైతే ఇస్లాం ప్రారంభ కాలంలో తన సహాయ సహకారాల దృశ్యాలను ప్రదర్శించాడో అదే విధముగా ఈ చివరి కాలంలో కూడ తన సంకేతాలను బహిర్గతం చేశాడు. ఏ విధముగానైతే ఇస్లాం ప్రారంభ కాలంలో హజ్రత్ ముహమ్మద్ ముస్తాఫా సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాతో సహాయాన్ని అర్థించారో , ఆ అర్జిని అల్లాహ్ తాలా స్వీకరించి అబూబకర్ రజియల్లాహ్ తాలా అనుహ్ వంటి ఒక గొప్ప సన్నిహితుడిని అనుగ్రహించాడో అదే విధముగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ అల్లాహ్ తాలాతో దుఆ చేశారు. అల్లాహ్ తాలా సన్నిధిలో ఓ అల్లాహ్ నాకు ఒక సన్నిహితుడిని అనుగ్రహించుము అని అర్థించారు. అల్లాహ్ తాలా హుజూర్ (అ) దుఆలను ఆలకించి హజ్రత్ హకీం మౌల్వీ నూరొద్దీన్ రజియల్లాహ్ అన్హు వంటి గొప్ప మహాత్మున్ని అనుగ్రహించాడు.

శ్రోతలారా! అల్లాహ్ తాలా యొక్క ద్వితీయ శక్తికి చెందిన మొదటి అద్భుతం, అహ్మదియ్యత్ అనే ఆకాశపు ప్రకాశించు నక్షత్రాలు, ఆధ్యాత్మికతకు చెందిన సంపూర్ణత, తేజస్సు గుణగణాలు కల్గిన ఖజాన, ఖుర్ఆన్ విజ్ఞానపు ప్రవహించు చెలిమ, మహ్దిమౌవూద్ యొక్క మిణుగురు పురుగు, అబూబకర్ సిద్దీఖ్‌కు ప్రతిరూపము, ఫారూఖ్ వైభవానికి ప్రతిబింభము, హాజిల్ హరమైన్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహ్ 1984లో భేరలో జన్మించారు.

హుజూర్ రజి గారి తండ్రి పేరు హజ్రత్ హాఫిజ్ గులాం రసూల్ మరియు తల్లి పేరు నూర్ భక్త్, హుజూర్ (రజి) గారి వంశపారంపర్యం 32వ శాఖలో హజ్రత్ ఉమర్ ఫారూఖ్ రజికు చేరుకుంటుంది. వారి తల్లి గారి వంశపారం పర్యం హజ్రత్ అలీ రజికు చేరుకుంటుంది. ఈ విధముగా వారు రజి ఫారూఖ్‌కు చెందినవారు. అబూబకర్ రజికు చెందినవారు.

ఖుర్ఆన్ కరీం వారు రజి తమ తల్లిగారి వద్ద నేర్చుకున్నారు. ప్రారంభం నుండే చాలా జ్ఞానవంతులు. కంఠస్తం చేయువారు. ఈత అంటే చాలా ఇష్టం. బాల్యం నుండే పుస్తకాలను చదివేవారు. విద్యను అభ్యసించడం కోసం లాహోర్, రాంపూర్, లక్నో, దిల్లి, భూపాల్ వంటి ప్రాంతాలలో బస చేశారు. పై చదువుల కోసం మక్కా మరియు మదీనాలకు కూడ వెళ్ళారు. విద్యను అభ్యసించిన తరువాత తమ ప్రాంతానికి తిరిగి వచ్చి, భేహరలో ఖుర్ఆన్ మజీద్ , అహదీస్‌లను నేర్పించు కార్యక్రమమును ప్రారంభించారు. వాటితో పాటు వైద్య శాస్త్రాన్ని కూడ నేర్పించడం మొదలు పెట్టారు. వారి రజి వద్దవైద్యం చేయించుకోవడానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి వచ్చేవారు.

1885లో హజ్రత్ మౌల్వీ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ప్రకటనను మొదటిసారిగా చదివారు. ఆ ప్రకటన వారి రజిను ఎంతగా ప్రభావితం చేసిందనగా వారు రజి హుజూర్ (అ)ను మర్యాద పూర్వకముగా కలవడం కోసం ఖాదియాన్‌కు చేరుకున్నారు. పరిచయం తరువాత హుజూర్ (అ) గారి అంకిత స్వభావం కల్గిన అనుచరులలో ఒకరైనారు. 1889లో లుధియానలో బైఅత్ కార్యక్రమమం చేపట్టినప్పుడు వారు రజి మొట్ట మొదటి సభ్యులుగా బైఅత్ చేయు భాగ్యాన్ని పొందారు. 1890లో హుజూర్ అలైహిస్సలాం మసీహ్ మౌవూద్ అని ప్రకటించుకున్నప్పుడు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా హజ్రత్ అబూబకర్ రజి వలే ఆ ప్రకటనను విశ్వసించారు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచన ఆయినా కమాలాతే ఇస్లాంలో ఇలా తెలిపారు. నేను రాత్రింభవళ్ళు అల్లాహ్ సన్నిధిలోదుఆ చేసేవాడిని. ఓ నా సంరక్షకుడా! నాకు సహాయంగా, తోడుగా నిలుస్తారు. నేను ఒంటరి వాడిని, ఇలా పదే పదే దుఆల కోసం చేతులు వెడుకున్నప్పుడు ఆకాశమంతయు నా దుఆలతో నిండియున్నప్పుడు అల్లాహ్ తాలా నా వినమ్రతతో కూడిన దుఆలను స్వీకరించాడు. సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ ఉత్సాహంతో ముందుకు వచ్చి అల్లాహ్ తాలాయే నాకు ఒక స్వచ్ఛతగల సత్యవంతుడిని సన్నిహితుడిగా అందించాడు. అతని పేరు అతని ప్రకాశ వంతమైన సుగుణాల వలే నూరొద్దీన్ అని నామకరణం చేయడమైనది. వారు నా వద్దకు వచ్చి నన్ను కలిసినప్పుడు వీరిని అల్లాహ్ తాలా నిదర్శనాలలో ఒక నిదర్శనంగా భావించాను. వీరు నేను పదే పదే చేస్తున్న నా దుఆల ప్రతిఫలమే అని బలముగా నమ్మాను. వారు అల్లాహ్ తాలా ఎంచుకున్న దాసులలో ఒకరు అని నా అనుభవం నాకు తెలిపింది. ...మరియు ..... వారు నా పట్ల ఉన్న అభిమానం వలన రకరకాల అవమానాలను, దూషణలను ఎదుర్కొన్నారు. జన్మస్థలాన్ని వీడినారు. మిత్రులను వదులుకున్నారు. నా మాటలు వినడానికి తమ గ్రామాన్ని వదిలి వచ్చారు. నా ఈ నగరంపై ఉన్న ప్రేమ వలన వారు తమ జన్మస్థలపు ఆలోచనలనే మర్చిపోయారు. గుండె కొట్టుకున్నప్పుడు దమనులు, సిరలు ప్రవహించినట్లుగా వారు నన్ను అనుసరించ సాగారు. (ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 581-586)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్ వసియ్యత్‌లో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అవిర్భావంలోకి వచ్చిన అల్లాహ్ ద్వితీయ శక్తిని గూర్చి ఉదాహరణనిస్తూ హజ్రత్ అబూబకర్ రజి గారి ఖిలాఫత్‌ను ప్రస్తావించారు. ఇక్కడ కూడ ఆశ్చర్యకరమైన విషయమేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత కూడ అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులను హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హును అనేక గుణగణాలలో పోలిన మహోన్నతుని చేతిపై ఏకం చేశాడు.

ఆ సుగుణాలు ఉదా॥

(1) హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాగ్దానంను ఎలాంటి సందిగ్దం లేకుండా విశ్వసించిన వారిలో మరియు పురుషులలో ప్రప్రథములు. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఇన్ని ఖుల్తు యా అయ్యున్నాసు ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఅన్ ఫఖుల్తుం కజ్జబ్త వఖాలా అబూబకర్ సద్ఖత (బుఖారి కితాబుల్ తఫ్సీర్) అనగా నేను మీతో ఇలా అన్నాను. నేను మీ అందరి వైపు ప్రవక్తగా అవతరించాను. అందుకు మీరు ఇది అబద్ధం అని పలికారు. కాని అబూబకర్ నన్ను బలపరిచాడు. నేను ఎవరిని ఇస్లాం వైపుఆహ్వానించిన కూడ వారు విశ్వసించడానికి సందిగ్దంలో పడ్డారు, అనుమానాలకు గురైనారు. కాని అబూబకర్ మాత్రం ఎలాంటి సందిగ్దతకు గురి కాకుండా, ఏ మాత్రం ఆలస్యం కాకుండా నా ప్రకటనను విశ్వసించారు.

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ అల్ హాజ్ హకీం మౌల్వీ నూరొద్దిన్ రజియల్లాహ్ తాలా అన్హు గారిని గూర్చి ఇలా పేర్కొన్నారు. నలువైపుల నుండి అవిశ్వాస ఫత్వాలు జారి చేస్తున్న సమయంలో వారు నన్ను స్వీకరించారు. అనేకులు బైఅత్ వాగ్దానం చేసిన తరువాత కూడ మార్గభ్రష్టత్వంను ఎంచుకున్నారు. అనేకులు అలసత్వం మరియు పరిపరి ఆలోచనలకు గురైనారు. అప్పుడు అందరి కంటే ముందుగా మౌల్వీ గారు నేనే మసీహ్ మౌవూద్‌ను అని నేను ప్రచురించిన వాగ్దానంను చూసి అట్టి వాగ్దానంను బలపరుస్తున్నట్లుగా లేఖను వ్రాస్తూ స్వయముగా ఖాదియాన్‌లోని నా సన్నిధికి చేరుకున్నారు. ఆ లేఖలో ఆమన్న వ సద్దఖ్‌నా ఫక్‌తుబ్‌నా మఅ ష్షాహిదీన్ అనే పదాలు గలవు. (ఇజాలే అవ్‌హాం, రూహాని ఖజాయిన్‌సంపుటి 3, పుట 521)

విధేయత మరియు అంకిత భావం ఎంతగా ఉండేదనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి మౌలాన నూరొద్దిన్ రజి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిధిలో ఈ విధముగా లేఖ వ్రాసారు.

మౌలానా- ముర్షిదినా- ఇమామానా....

ఎల్లవేళల హుజూర్ సన్నిధిలోనే ఉండాలని నేను దుఆ చేస్తున్నాను. మరియు ఏ లక్ష్యము కొరకు ఈ కాలపు ఇమాంగా , ముజద్దిద్‌గా అవతరించడం జరిగిందో ఆ లక్ష్యమును పొందాలనుకుంటున్నాను. ఒకవేళ అనుమతించినచో నేను ఉధ్యోగాన్ని వదిలివేసి రాత్రింభవళ్ళు హుజూర్ సన్నిధిలో సేవ చేసుకుంటూ ఉంటాను. లేదా అనుమతించినచో ఈ అనుబంధాలను తెంచివేసుకొని ప్రపంచంలో తిరుగుతూ సత్య ధర్మం వైపు ప్రజలను ఆహ్వానిస్తుంటాను. ఈ మార్గంలోనే ప్రాణాలను వీడుతాను. నేను మీ మార్గంలో అంకితుడను. నా వద్ద ఉన్నదేదియును నాదికాదు. అంత మీదే. హజ్రత్ పీర్ వ ముర్షిద్ ఎంతో వినమ్రతతో విన్నవించుకుంటున్నాను. నా సంపద, ధనము మొత్తాన్ని ఒకవేళ ధార్మిక ప్రచారం కోసం ఖర్చు చేయబడినచో నేను నా జీవిత పరమార్ధమును పొందినవాడినవుతాను. మరల ఇలా వ్రాసారు. మీతో నాకు ఫారూఖ్ రజి వంటి అనుబంధం ఉన్నది. కావున సర్వస్వంను ఈ మార్గంలో అర్పించుటకు సిద్ధముగా ఉన్నాను. నా మరణం సత్యవంతుల మరణం వలే ఉండాలని దుఆలు చేయండి.

(ఫతహ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 36)

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ హకీం మౌల్వీ నూరొద్దిన్ రజియల్లాహ్ అన్హు గారి ఉపకారాలను గూర్చి ప్రస్తావించుతూ తమ రచన ఇజాలే అవ్‌హామ్‌లో ఇలా పేర్కొన్నారు. వారి ధనము వలన నాకు ఎంతగానో సహాయం చేకూరింది. ఇలాంటి వారికి వీరి కంటే ఎక్కువగా కొనియాడుటకు మరొకరు సాటిగా మరెక్కడ కూడ కనిపించరు. అదే విధముగా ఆయినా కామాలాతే ఇస్లాంలో కూడ ఇలా పేర్కొన్నారు. నాకు వీరి ధనము లాభమును చేకూర్చినట్లుగా మరెవరి ధనము కూడ లాభమును చేకూర్చలేదు. వారు అల్లాహ్ తాలా ప్రీతి కొరకు ఖర్చుచేశారు. చాలా సంవత్సరాలుగా ఖర్చు చేస్తూనే ఉన్నారు.

(ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పుట 582)

శ్రోతలారా! వారికి ఉన్నటు వంటి గొప్పతనం, వారి యొక్క వైభవం అంతయు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారికి ఉన్నటు వంటి ఆధ్యాత్మిక అనుబంధం వలనే సాధ్యమైనది. స్వయముగా వారే ఇలా పేర్కొనుచున్నారు. ఇతర నగరాలలో నాకు వచ్చే ఆధాయాన్ని వదిలి నేను ఎందుకు ఖాదియాన్‌లోనే ఉంటున్నాను అనే ప్రశ్నకు సమాధానంను ఇస్తూ వారు రజి ఇలా తెలిపారు.

ఇందుకు నేను సంక్షిప్తముగా ఇచ్చు సమాధానం ఏమిటనగా, నేను ఇక్కడ అశేషమైన సంపదను పొందుతున్నాను. ఆ సంపదను దొంగలు, దోపిడిదారులు దొంగలించలేరు. 13 వందల సంవత్సరాలుగా ఆకాంక్షించిన వారికి లభించని మహాభాగ్యము నాకు లభించినది. అలాంటప్పుడు నేను ఈ అశేషమైన సంపదను వీడి కొన్ని రోజుల ఈ ప్రాపంచిక జీవితం కోసం ఎందుకు పరితపించాలి?. నేను నిజం చెబుతున్నాను. ఇప్పుడు ఎవరైన నాకు ఒక్కరోజుకు లక్ష రూపాయలను గాని, కోటి రూపాయలను గాని ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నాకూడ, నన్ను ఖాదియాన్ నుండి ఇతర నగరాలకు తీసుక వెళ్ళాలని భావించిన కూడ నేను క్షణం కూడ ఉ ండలేను. హాc ఈ కాలపు ఇమాం అలైహిస్సలాం అదేశం ప్రకారంగా అనుసరిస్తూ జీవిస్తాను. ఇందుకు నాకు ఒక్క అణ కూడ లభించకున్న పర్వాలేదు. కావున నా మిత్రులు, నా సంపద, నా అవసరాలు ఈ ఇమాంను అనుసరించుటకు అనుగుణముగా మాత్రమే ఉంటాయి. మిగిలిన అవసరాలన్నింటిని నేను ఈ మహోన్నతుని కోసం అంకితం చేస్తాను. (జుమా అధ్యాయపు తఫ్సీర్ పుట 63)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహ్ అన్హు జల్సాసాలాన కోసం వచ్చే అతిథులను ఉద్దేశించి ఇలా తెలిపారు.

నా గురించి మీరు ఏ మాత్రం చింతించకండి!. నేనేంటి?, నా అస్థిత్వం ఏంటి?. ఒకవేళ నేను గొప్పవాడినైతే ఇంట్లో ఉండేవాడిని. పవిత్రుడినైతే ఇమాం ఆవశ్యకత ఎందుకు ఉండేది?. ఒకవేళ పుస్తకాలతోనే మన లక్ష్యం నెరవేరినచో మరి ఈ సాన్నిహిత్య అవసరం ఏందుకున్నది?. నా వద్ద చాలా పుస్తకాలు ఉ న్నాయి. కాని నిజానికి అలా కాదు. వాటి వలన ఏలాంటి ప్రయోజనం లేదు. .... అదే విధముగా ఇక్కడ ఉన్నవారందరు ఏదో ఒక జబ్బుకు గురై ఉన్నారు. .... ఇక్కడికి వైద్యం కోసం వచ్చాము. కావున మా ఏదేని చర్య వలన అసంతృప్తి చెందడం వివేకం అనిపించుకోదు. ......సత్యవంతుడైన అవతారుడు ఒక్కడే. వారే మసీహ్ మరియు మహ్ది రూపంలో అవతరించారు. కావున అల్లాహ్‌తో సహాయంను ఆర్జించుము. అల్లాహ్‌ను స్మరించుకోవడం కోసం రండి. అదే చెడుల నుండి, నిషేదాల నుండి కాపాడుతుంది. వారినే ఆధర్శముగా భావించుకోండి, వారి ఆదర్శంనే అనుసరించండి. వారు ఒక్కరే వారు అనుసరణకు యోగ్యులు, విధేయతకు అర్హులు, ఇమాంకూడ. (జుమా అధ్యాయం తఫ్సీర్ పుట 66)

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారి రజి గారి అనుబంధం మరియు బైఅత్ వలన వారికి కలిగిన ప్రయోజనాలను తెలియజేయు నట్టి ఒక ఘటనను మీ ముందు ప్రస్తావించుతాను.

హజ్రత్ గులాం రసూల్ రాజీకి రజి గారు ఇలా పేర్కొన్నారు. చౌద్రీ నవాబ్ ఖాన్ గారు తహసీల్దార్ స్వచ్ఛమైన అహ్మదీయులు. వారు ఎన్నడు రాజీకి పర్యటనకు వచ్చినా కూడ మా ఇంట్లోనే బస చేసేవారు. మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి సత్యత మరియు వైభవంను గూర్చి ఎక్కువగా చర్చించుకునేవారము. ఒకరోజు ఆ క్రమంలోనే చర్చించుకుంటున్నాము. నవాబ్ ఖాన్ గారు నాతో ఇలా అన్నారు. నేను ఒకసారి హజ్రత్ హకీం నూరొద్దీన్ రజి గారితో ఇలా విన్నవించుకున్నాను. మౌలానా! మీరు గతం నుండే ఎంతో మహోన్నత కల్గిన వ్యక్తులు. మీకు హజ్రత్ మిర్జా సాహెబ్ గారి బైఅత్ చేయడం వలన ఎలాంటి ప్రయోజనం లభించింది?. అందుకు హజ్రత్ హకీం నూరొద్దిన్ రజి ఇలా తెలిపారు. నవాబ్ ఖాన్! హజ్రత్ మిర్జా సాహెబ్ గారి బైఅత్ వలన నాకు చాలా లాభాలు కలిగాయి. కాని వాటిలో ఒక లాభం ఏమిటనగా, గతంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కలలోనే మాత్రమే చూసేవాడిని. కాని ఇప్పుడు మాత్రం నేను పగులు కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూస్తున్నాను. మరల ఇలా తెలిపారు. వారి సాన్నిహిత్యం ద్వారా నేను పొందిన మరొక లాభమేమనగా, ప్రాపంచిక ప్రేమ నాలో చల్లబడిపోయింది. ఇవన్నియు మిర్జా సాహెబ్ గారి ఆధ్యాత్మిక శక&తీఇత మరియు అనుగ్రహం వలన సాధ్యమైనాయి.

శ్రోతలారా! హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజిగారి వినయం చాలా గొప్పగా ఉండేది. ఆ విషయాన్ని ఒక అనుచరుడిని ఆధారం చేసుకొని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. ఒక అనుచరుడి ఘటనను ఇలా పేర్కొన్నారు. నేను ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కలవడానికి వచ్చాను. ఆ సమయంలో హుజూర్ (అ) మస్జిద్ ముబారక్‌లో కూర్చొని ఉన్నారు. మస్జిద్ గుమ్మం వద్ద చెప్పులు ఉన్నాయి. సాధారణ వస్త్రాదరణలో ఉన్నటు వంటి ఒక వ్యక్తి అక్కడి వచ్చాడు. వచ్చి ఆ చెప్పుల వద్ద కూర్చున్నాడు. ఈ అనుచరుడు ఇలా తెలిపారు. అతడిని నేను చెప్పుల దొంగ అని భావించాను. అందువలన నేను అతడు ఎక్కడ నా చెప్పులను తీసుకొని పారిపోతాడో అని నేను నా చెప్పులను కావాలి కాస్తూ ఉన్నాను. మరల ఇలా తెలిపారు. కొంత కాలం తరువాత హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పరమపదించారు. వారి స్థానంలో మరొకరు ఖలీపాగా ఎన్నుకోబడ్డారని నాకు తెలిసింది. అందువలన నేను వారి బైఅత్ చేయడానికి వచ్చాను. నేను బైఅత్ చేయడానికి నా చేతిని ముందుకు చాపి నప్పుడు ఆ వ్యక్తి నేను నా తెలివితక్కువ తనంతో గతంలో చెప్పులను దొంగిలించేవాడని భావించిన వ్యక్తియే (అనగా హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్) అని తెలిసింది. అందుకు నా మనస్సు సిగ్గుతో చలించిపోయింది. వారు రజి ఉన్న అలవాటు ఏమిటనగా వారు వచ్చి చెప్పుల వద్ద కూర్చునేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పిలిచినచో కొంచెం ముందుకు వచ్చేవారు. ఆ తరువాత మౌల్వీ నూరొద్దిన్ సాహెబ్ రాలేదా? అని హుజూర్ (అ) ప్రశ్నించినపుడు ఇంకా కొంచం ముందుకు వెళ్ళేవారు. అలా పదే పదే గుర్తు చేసిన తరువాత ముందుకు వచ్చేవారు. ఈ అనుచరుడు మరల ఇలా తెలిపారు. నేను వారి రజి సంతానంతో వారు రజి పొందిన ఆ స్థాయి విధయతతో, వినమ్రతతో పొందారని తెలిపాను.

శ్రోతలారా! అన్యుల దృష్టిలో కూడ వారి రజికు ఒక ప్రత్యేక స్థానము ఉ

ండేది. మౌలాన ముహమ్మద్ అలీ జౌహార్, నవాబ్ వఖారుల్ మలిక్, మౌలాన అబుల్ కలామ్ ఆజాద్, మౌల్వీ జఫర్ అలీ ఖాన్, అల్లామా షుబ్లి నూఅమాన్, ఖ్వాజా హసన్ నిజామిలతో పాటు ఇతర ముస్లిం నాయకులు కూడ వారినిగౌరవ మర్యాదలను, వారి ప్రతిష్టలను, వారి వైభవాన్ని, విజ్ఞానానికి చాలా విలువ ఇచ్చేవారు. పైగా వారు ఇస్లామీయ సంచికలలో వారి రజి అభిప్రాయానికి చాలా ప్రాధాన్యతను ఇచ్చేవారు. (అల్ ఫజల్ 27 మార్చి 1957 పుట 5, సంపుటి 46/11 సంఖ్య 74).

సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ అలీ ఘడ్ విశ్వవిద్యాలయపు స్థాపకులు తమ ఒక లేఖ 8 మార్చి 1957లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ ప్రశ్నకు ఈ క్రింది పదాలలో సమాధానంను ఇచ్చాడు:

" మూర్ఖుడు చదవడం వ్రాయడం నేర్చుకొని విద్యావంతుడు అనబడుతాడు. కాని ఆ తరువాత అభివృద్ధి చెందినచో తత్వవేత్త అంటారు. ఆ తరువాత అభివృద్ధి చెందినచో సూఫి అంటారు. ఈ స్థాయి నుండి అభివృద్ధి చెందినచో మరల ఏమి అవుతారు ? అని మీరు ప్రశ్నించారు. ……ఈ ప్రశ్నకు నేను నా అనుభవ రీత్య సమాధానం ఇస్తున్నాను. సూఫీలు అభివృద్ధి చెందినచో మౌలానా నూరొద్దీన్ అవుతారు. "

శ్రోతలారా! వారు రజికు హజ్రత్ మసీహ్ మౌవూ౦ రజిగారి విధేయత, మరియు ఆదేశాన్ని అమలు చేయడమే ఒక ప్రపంచంగా భావించేవారు. వారు రజి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆచరిస్తారు. ఇందుకు చెందిన ఒక ఉ దాహరణను మీ ముందు ప్రవేశపెట్టుచున్నాను.

ఒకానొక సందర్భములో వారు తమ వైద్యశాలలో కూర్చొని ఉన్నారు. చుట్టు ప్రక్కల ప్రజలు గుమి కూడ ఉన్నారు. అంతలోనే ఒక వ్యక్తి వచ్చిమౌల్వీ సాహెబ్ హుజూర్ (అ) మిమ్ములను గుర్తు చేస్తున్నారు అని అన్నాడు. ఈ పదం వినడంతోనే తొందతొందరగా లేచి తలపాగ చుట్టుకుంటూ, చెప్పులను వేసుకుంటూనే బయలు దేరారు. అనగా హుజూర్ (అ) ఆదేశాన్ని పాటించుటలో ఆలస్యం కాకూడదని అర్థం. ఆ తరువాత ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టిన తరువాత పదే పదే ఇలా అనేవారు. మీకు తెలుసా నూరొద్దీన్ ఇక్కడ ఒకరికి అభిమానిగా ఉండేవాడు. అనగా మిర్జాగారికి. నూరొద్దీన్ వారి వెనకాల పిచ్చివాడి వలె తిరుగుచుండేవాడు. అతనికి చెప్పులు వేసుకోవాలని గాని తలపాగ చుట్టుకోవాలి అని గాని ఆలోచనయే ఉ ండేది కాదు. (హయాతే నూర్, పుట 187)

శ్రోతలారా! హుజూర్ అలైహిస్సలాం తమ ఒక ప్రియమైన అనుచరుని గుర్చి అనగా హజ్రత్ మౌల్వీ నూరొద్దీన్ రజి గారిని గుర్చి ఇలా తెలిపారు.

మౌల్వీ హకీం నూరొద్దీన్ గారు తమ స్వచ్ఛత, అభిమానం, త్యాగస్ఫూర్తిలో , ధైర్యంలో, దానగుణంలో మరియు ఇస్లాం పట్ల సానుభూతిలో ఎంతో వైభవాన్ని కల్గియుండేవారు. ధనవంతులు కొద్ది మొత్తాన్ని చందాగా చెల్లించేవారిని చాలా మందిని మనం చూస్తూనే ఉన్నాము. కాని స్వయముగా ఆకలి దప్పికలతో ఉండి, తమ ప్రియమైన ధనమును దైవ మార్గంలో ఖర్చుచేయడం, తమ కోసం ఈ ప్రపంచంలో ఏమి ఆశించకపోవడం వంటి ప్రత్యేక సుగుణాలను సంపూర్ణ రీతిలో మనం మౌల్వీ గారిలో చూడవచ్చును. లేదా మనస్సులలో వారి సాన్నిహిత్యపు ప్రభావం ఉన్నవారిలో కూడ చూడవచ్చును. .... అల్లాహ్ తాలా ఇలాంటి గుణగణాలు మరియు ధైర్యవంతులైన వ్యక్తులను ఈ సమాజానికి అధికముగా అనుగ్రహించుగాకా! ఆమీన్ సుమ్మ ఆమీన్.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

అనువాదం: ఈ సమాజపు ప్రతి వ్యక్తి నూరొద్దీన్ అయినచో ఎంత బాగుండేది. కాని ఇది ప్రతి ఒక్కరి మనస్సు నమ్మకంతో నిండినప్పుడే సాధ్యమవుతుంది.

(నిషాని ఆస్మాని, రూహాని ఖజాయిన్ సంపుటి 4, పుట 410-411)

శ్రోతలారా! నిజానికి ఈ ప్రేమ, అభిమానం ఒకవైపు నుండికాదు. ఇరువురు శుభప్రదమైన మహోన్నతులు అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభయంలో అభిమానపు ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఇరువురు ఒకే మార్గంలో ఒకే లక్ష్యసాధన కోసం ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఇరువురు ఇస్లాంను సజీవ పర్చాలనే తపనతో తమ దుఆల ద్వారా ఏదో ఒక అధ్భుతం కోసం ఎదురు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో వైభవోపేతుడైన మసీహ్ అవతరించగానే అది కూడ 23 మార్చి 1889లో ఒక విత్తబడిన భీజంను పోలినట్లుగా విధేయత, వినమ్రతలతో కూడిన వస్త్రాలను ధరించి ఆపై అల్లాహ్ కరుణతో ఆధ్యాత్మిక దాహాన్ని చల్లార్చుతూ వర్ధించారు. సంవత్సరాలుగా మసీహ్ ఆత్మ సాన్నిహిత్యంతో ఉన్నత స్థితికి చేరిన తరువాత 27మే 1908 తేదిన అల్లాహ్ యొక్క ద్వితియ శక్తి ప్రదర్శించిన సందర్భములో ఆకుపచ్చని కొమ్మలతో కూడిన నిండు వృక్షాల వలే వెలుగులోకి వచ్చారు. ఫలితముగా వేలాది ఆధ్యాత్మిక పక్షులు భయాందోళనల నుండి మనశ్శాంతిని పొందారు. అదే విధముగా లక్షలాది విశ్వాసులు ఈ వృక్షపు నీడలో ప్రశాంతతను, మనో ఉల్లాసాన్ని పొందారు.

శ్రోతలారా! హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టిన తరువాత జమాఅత్‌ను ఉద్దేశించి ఈ విధముగా హితోపదేశించారు.

" చివరిలో నేను మీకు ఒక విషయాన్ని తెల్పుచున్నాను. మీకు వీలునామగా చెబుతున్నాను. మీ ఐఖ్యత అల్లాహ్ తాలా యొక్క త్రాడుతో (ఖిలాఫత్‌తో) ఉండాలి. ఖుర్ఆన్ మీ నడవడికై ఉండాలి. పరస్పరం జగడమాడుకోవద్దు. ఎందుకనగా జగడమాడుకోవడం అల్లాహ్ అనుగ్రహాన్ని నిలువరిస్తుంది. మూసా అలైహిస్సలాం సమాజం ఈ లోపం వలనే అడివిలోనే నాశనమైంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజం జాగ్రతలు పాటించింది. ఫలితముగా వారు విజయాన్ని సాధించారు. ఇప్పుడు మూడవసారి మీ వంతు వచ్చింది. కావున మీ స్థితి గతులు మీ ఇమాం చెతిలో పార్థివదేహాన్ని స్నానం చేయించు వారి చేతిలో పార్థివ దేహం ఉన్నట్లుగా ఉండాలి. మీకంటూ ఎలాంటి కోరికలు, సంకల్పాలు ఉండకూడదు. వాహనాలు ఇంజన్‌తో అనుసంధానమైనట్లుగా మిమ్ములను మీరు ఇమాంకు అంతగా అనుసంధానించుకోగలరు. ఆ తరువాత చూడండి మీరు ప్రతిరోజు అంధాకారం నుండి భయటికి వస్తారో రారో చూడండి!.

అస్తాఘ్‌ఫార్ అధికముగా చేయండి. దుఆలు చేస్తూ ఉండండి. ఐక్యతను చేతి నుండి జారనియ్యకండి. ఇతరులతో సద్భావనతో, సుగుణాలతో వ్యవహరించండి. 1300ల సంవత్సరాల తరువాత ఈ కాలం లభించింది. ఈ కాలం చేజారితే ప్రళయ దినం వరకు మరల ఈ కాలం తిరిగి రాదు. కావున ఈ అనుగ్రహానికి కృతజ్ఞతలు తెల్పుము. ఎందుకనగా కృతజ్ఞతలు తెల్పువారికి అల్లాహ్ తాలా అధికముగా అనుగ్రహిస్తాడు. (ఖుత్బాతే నూర్, పుట 131)

శ్రోతలారా! హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహ్ అన్హు గారు చేపట్టిన అతి గొప్ప కార్యమేమనగా వారు రజియల్లాహ్ అన్హు ఖిలాఫత్ వ్యవస్థను పటిష్టం చేశారు. ఖిలాఫత్ యొక్క ఆవశ్యకత, మరియుప్రాధాన్యతను గూర్చి జమాఅత్ సభ్యులకు పదే పదే తెలియజేశారు. అలా ఖలీఫాను అల్లాహ్ తాలాయే ఎన్నుకుంటాడు అనే సిద్ధాంతాన్ని జమాఅత్ సభ్యులకు అర్థమయ్యేలా విడమర్చి చెప్పారు. మానవ ప్రయత్నాల వలన ఏ వ్యక్తి కూడ ఖలీఫా కాలేడు. ఖిలాఫత్ అనబడే దైవ వ్యవస్థను అంతమొందించుటకు ఖిలాఫత్ వ్యతిరేకులు అల్లరులు, అలజడులు లేవనెత్తడమే కాకుండా, ప్రజలను రెచ్చగొట్టడం ప్రారంభించారు. పైగా ప్రజలను తమ ఆలోచనలకు అనుగుణముగా మార్చుకొనుటకు ప్రయత్నించారు. కాని వారు రజి మాత్రం వారి ఎత్తుగడలన్నింటిని నాశనం మరియు నామరూపాలు లేకుండా చేశారు.

వారి రజి ఖిలాఫత్ కాలంలో ఇస్లాంను వ్యాపింప జేయునట్టి గొప్ప గొప్ప కార్యక్రమాలు కొనసాగాయి. అవి అహ్మదియ్య జమాఅత్ యొక్క ఆధ్యాత్మిక, ప్రాపంచిక ప్రగతికి పునాదులుగా నిలిచాయి. వాటిలో భాగంగా తాలీముల్ ఇస్లాం పాఠశాల, బోర్డింగ్ హౌజ్ వంటి గొప్ప భవనాలను నిర్మించారు. మస్జిద్ నూర్‌ను నిర్మించారు. నూర్ ఆసుపత్రిని నిర్మించారు. మదర్స అహ్మదియ్యను స్థాపించారు. నూర్ పత్రికను, అల్ ఫజల్ పత్రికను కొనసాగించారు. ప్రసంగీకులను భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు పంపించారు. లండన్‌లో ఇస్లామీయ మిషన్ హౌజ్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఖ్వాజా కమాలొద్దీన్ గారు మరియు చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ గార్లు లండన్‌కు చేరుకున్నారు. ఇలాంటి చాలా సంస్కరణమైన కార్యక్రామాలను వారు రజి వారి ఖిలాఫత్ కాలంలో చేపట్టారు.

శ్రోతలారా! హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహ్ తాలా అన్హు తమ ఖిలాఫత్ కాలం మొత్తంలో ఖుర్ఆన్ మరియు అహాదీస్ (హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలను)ల ను బోధించుటలోనే నిమగ్నమై ఉండేవారు. ఈ క్రమంలో ఖిలాఫత్ వ్యవహారాలను పదే పదే తమ ఉపన్యాసాలలో మరియు జుమా ప్రసంగాలలో స్పష్టముగా వివరించేవారు. ఫలితముగా జమాఅత్‌కు చెందిన అనేక మంది ఈ అల్లాహ్ త్రాడును పటిష్టముగా పట్టుకున్నారు. వారు రజియల్లాహ్ అన్హు 13 మార్చి 1914లో జుమా రోజున తమ దైవ సన్నిధికి చేరుకున్నారు. అలా తమ ఆరాధ్యదైవాన్ని కలుసుకున్నారు. ఖాదియాన్‌లోని బహిష్తి మఖ్బారాలో తమ ప్రియతమ నాయకులు ప్రక్కన సమాధి చేయబద్దారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. (తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 3, పుట 511, నూతన ఎడిషన్)

వ ఆఖిరుద్దావాన అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

# ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర
# (నీతి నిజాయితి రూపంలో)

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا كُونُوا قَوَّامِينَ لِلَّهِ شُهَدَاءَ بِالْقِسْطِ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَآنُ قَوْمٍ عَلَىٰ أَلَّا تَعْدِلُوا اعْدِلُوا هُوَ أَقْرَبُ لِلتَّقْوَىٰ۔

(అల్ మాయిదహ్:9) అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయము కొరకు ధృఢముగా నిలువుము. న్యాయము కొరకు సాక్షులై యుండుము. ఒక జాతి పట్ల మీకు యున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! న్యాయము చేయుము. ఇది ధర్మమునకు అత్యంత సమీపము.

'అదల్ ' ప్రాథమిక అర్థమేమనగా ఇరువైపుల సమానత్వము. అతి అల్పము కాక మధ్యేమార్గమును అవలంభించుటయే 'అదల్' అనబడును.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో న్యాయము. నిజాయితి కొరకు 'ఖిస్త్' అను పదము కూడ వచ్చినది. ఇప్పుడే పఠించిన అల్‌మాయిదహ్ అధ్యాములోని 9వ సూక్తిలో కూడ అదల్, ఖిస్త్ అను రెండు పదములు వాడబడినవి. ఈ రెండు ఒకే అర్థము కలిగియున్నవి. కాని వీటిలో స్వల్ప తేడా ఏమనగా ఇద్దరు వ్యక్తులతో సమానంగా వ్యవహరించినచో అదల్ అనబడును. కాని ఖిస్త్‌లో ఇతరునితో పోటీ యుండును. అనగా మరొకరి హక్కులను, అవసరాలను ఎలాంటి తగ్గుదల చేయకుండా పూర్తిగా చెల్లించుట.

ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ సమయమున అరబ్ దేశ స్థితి ఎట్లుండెననగా అక్కడ న్యాయము, నిజాయితి నామరూపాల్లేకుండా పోయెను. వీఅన్‌ష్ట్ర అం తీఅన్‌ష్ట్ర అనగా బలమున్న వానిదే సొమ్ము అను చట్టము కొనసాగుచుండెను. సమాజము పాచీన ఆచారములు, అలవాట్లలో పడియుండెను. జాతుల మధ్య యుద్ధము సర్వసాధారణమై యుండెను. సహచరులకు ఒక్క పిలుపు ఇస్తే చాలు సంవత్సరముల కొద్ది ప్రతీకార హత్యల పరంపర కొనసాగేది. ప్రతిపక్ష ఒంటెను హతమార్చిన ప్రతీకారముతో మొదలైన బసూస్ యుద్ధము 40 సం॥ల వరకు పరస్పరం హత్యల పరంపర కొనసాగినది. స్త్రీ, పురుషులను బంధించి బానిసలుగా మార్చుకొను ఆచారము మామూలై పోయెను. స్త్రీలకైతే అనగా కూతురు పరంగా గాని, భార్య పరంగా గాని, తుదకు తల్లి పరంగా గాని ఎలాంటి వ్యక్తిత్వము లేకుండెను. ఇటువంటి సమాజములో అల్లాహ్ తఆలా తరపున మానవపరోపకారి హ[జత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిరి. పవిత్ర ఖుర్‌ఆన్ శాసనము అవతరించడం మొదలయ్యెను. క్రమ క్రమంగా జంతువులను మానవులు, మానవులను సత్‌ప్రవర్తన గల మానవులు, సత్‌ప్రవర్తన గల మానవులను దైవభీతి గల మానవులు, దైవభీతి గల మానవులను దైవ రూపులు గల మానవులుగా మార్చు మహిమ ప్రత్యక్షమయ్యెను.

అహ్మదియ్య జమాఅత్ సంస్థ వ్యవస్థాపకులు హ[జత్ మిర్జా గులాం అహ్మద్ మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం గారు ఈ మహిమను తమ పద్యములో ప్రస్తావించుచు ఇట్లనిరి.

کہتے ہیں یورپ کے ناداں یہ نبی کامل نہیں — وحشیوں میں دیں کو پھیلانا یہ کیا مشکل تھا کار

پر بنانا آدمی، وحشی کو ہے اک معجزہ — معنی رازِ نبوت ہے اسی سے آشکار

అనగా ఈ ప్రవక్త సంపూర్ణుడు కాడని యూరప్ అవివేకులందురు. మూర్ఖులలో ధర్మమును వ్యాపింపజేయుట కష్టమైన పనేమి కాదు. కాని మూర్ఖున్ని మానవునిగా తీర్చిదిద్దడమే ఒక మహిమ. ప్రవక్తృత్వ భావము దీనితోనే స్పష్టమగును.

ఇదే విధముగా తమ అరబ్బి పద్యములో ఇట్లు పేర్కొనిరి.

صَادَفْتَهُمْ قَوْمًا كَرَوْثٍ ذِلَّةً — فَجَعَلْتَهُمْ كَسَبِيكَةِ الْعِقْيَانِ

అనగా ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు అరబ్ జాతిని నీచమైన పేడ వలె పొంది తమ పవిత్ర శక్తితో, తమ శిక్షణ ప్రభావముతో వారిని స్వర్ణ కంకణముగా మార్చి వేసిరి.

గౌ॥ శ్రోతలారా! ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయము, నిజాయితిని వివరించుట ఒక రకంగా కష్టమే. ఎందుకనగా ప్రతి సందర్భమున వారు న్యాయమును దాటి ఉపకారమునుకు చేరుతారు. ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లం రుణము తీసుకొని తిరిగి ఇచ్చేటప్పుడు ఎప్పుడైనా ఎక్కువ ఇవ్వని సందర్భమే లేదని చెప్పుచుంటారు.

ఈ సంక్షిప్త పరిచయం తరువాత నేను న్యాయము, నిజాయితి అంశములో మొట్ట మొదటగా ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ జీవితము గురించి కొంచమైనా చెప్పదలచినాను. ఎందుకనగా తమ గృహములో న్యాయము, నిజాయితిని పాటించని వ్యక్తి సమాజములో ఈ లక్షణములో ఎలా ఉత్తమ ఆదర్శముగా నిలువగలుగును.

మన నాయకులైన హ[జత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పతనము చూడండి! దివారాత్రులు దైవ శాసనము అవతరించుచున్నది. ఖాతమ్ముబియ్యీన్ స్థాయి లభించినది. قَابَ قَوْسَيْنِ أَوْ أَدْنَىٰ శుభవార్త లభించినది. వారి పవిత్ర హస్తమును అల్లాహ్ తఆలా తన హస్తముగా పేర్కొనెను. మీకు అల్లాహ్ ప్రేమ కావలసినచో ఈ ప్రవక్త సల్లం అనుసరణ, ప్రేమ అనివార్యమని సకల జనులకు సందేశము అందించబడుచున్నది. కాని రెండవ వైపు వారి స్థితి ఎట్లుండెననగా వారిట్లు తెలిపిరి. أَنَا النَّبِيُّ لَا كَذِبْ నేను నిస్సందేహముగా దేవుని ప్రవక్తను, అతని సన్నిహితున్ని. ఇందులో ఎలాంటి అనుమానము, అతిశయోక్తి లేదు. కాని దీనికి తోడు ఇంకను ఇట్లనిరి. أَنَا ابْنُ عَبْدِ الْمُطَّلِبْ నేను ఒక దాసున్ని, అబ్దుల్ ముత్తలిబ్ కుమారున్ని.

ఇలాగే మరో సందర్భమున ఇట్లనిరి. وَاللّٰهِ مَا أَدْرِي وَأَنَا رَسُولُ اللّٰهِ مَا يُفْعَلُ بِهٖ నిశ్చయముగా నేను అల్లాహ్ ప్రవక్తను. అయినను నాతో ఏలా వ్యవహరించబడునో తెలియదని నేను దైవ ప్రమాణముగా తెలుపుచున్నాను.

రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు నేను విన్నానని హ[జత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిరి. ఎవరిని అతని కర్మ స్వర్గములో చేర్పించదు. ఓ రసూలుల్లాహ్! మీరు కూడ మీ కర్మల కారణముగా స్వర్గములో ప్రవేశించరా ! అని ప్రజలు అడగగా వారిట్లనిరి. وَلَا أَنَا إِلَّا أَنْ يَتَغَمَّدَنِيَ اللّٰهُ بِفَضْلِهٖ وَرَحْمَتِهٖ అవును అల్లాహ్ శుభము, అతని కరుణ నన్ను ఆవహించనిదే నేను కూడ నా కర్మల వలన స్వర్గములో ప్రవేశించను.

ట వారి సంసార జీవితమును పరిశీలించగా మొట్ట మొదటగా ఒక ధనవంతురాలు, అనుభవజ్ఞురాలు, అన్ని తెలిసిన 40 సం॥ల ఒక స్త్రీ హ[జత్ ఖదీజా (రజి.) ప్రస్తావన ముందుకు వచ్చును. ఆమె ఒక 25 సం॥ల యువకుని సత్కార్యము, ధర్మబద్ధత, నీతి, నిజాయితి చర్చ విని మాత్రమే కాక తమ వ్యాపార సరుకులను అతని వెంట పంపి అతని నిజాయితిని పరీక్షించిన తరువాత ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నికాహ్ కొరకు సందేశము పంపిరి. వివాహము అయిన తరువాత వారి మధ్యేమార్గ, నిష్కల్మషముతో నిండిన జీవితము, వారి గొప్ప సద్గుణములతో లబ్ది పొంది అల్లాహ్ తఆలా తరపున మొదటి సువార్తవాణి అందగానే సహృదయముతో వారిని విశ్వసించిరి. వారికి ఈ ప్రవక్తృత్వ సందేశము అందగానే వారి ఆందోళనను దూరము చేయుచు ఇట్లు ప్రోత్సహించిరి. ఓ నా యజమాని! మీరెందుకు ఆందోళన చెందుచున్నారు. మీరెన్నడు విఫలము కారు. అల్లాహ్ ప్రమాణముగా నేను సాక్ష్యమిచ్చుచున్నాను.

كَلَّا وَاللّٰهِ لَا يُخْزِيكَ اللّٰهُ أَبَدًا إِنَّكَ لَتَصِلُ الرَّحِمَ وَتَقْرِي الضَّيْفَ وَتَحْمِلُ الْكَلَّ وَتَصْدُقُ الْحَدِيثَ وَتَكْسِبُ الْمَعْدُومَ وَتُعِينُ عَلَىٰ نَوَائِبِ الْحَقِّ۔

అనగా అల్లాహ్ తఆలా మిమ్ములను ఎన్నడు విఫలము చేయడు, మీరు బంధువులకు మర్యాదలు చేస్తారు, బలహీనుల భారమును మోస్తారు, ప్రపంచములో కనుమరుగైన ప్రవర్తనలు మీలో గలవు, ఆతిథ్యమిచ్చుటలో ఎవరు మీకు సాటి లేరు. ప్రజల నిజమైన బాధలలో వారికి సహాయము చేస్తారు.

హ[జత్ ఖదీజా (రజి.) త్యాగము, విశ్వసనీయతను ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జీవితములో సదా గౌరవముతో చూసినారు. మరణము తరువాత కూడ సదా ఆప్యాయత, ప్రేమపూర్వక భావాలతో గుర్తుంచుకున్నారు. గృహములో ఎప్పుడైనా జంతువును బలిదానమిచ్చినచో దాని మాంసము హ[జత్ ఖదీజా (రజి.) స్నేహితురాళ్లకు కూడ పంపాలని ఆదేశించేవారు.

వారి మరో పవిత్ర భార్య గురించి ప్రస్తావింతును. హ[జత్ సఫ్యా బిన్తె హుయ్యి యూదుల జాతులైన బనూ నజీర్, బనూ ఖురైజకు చెందిన రాజకుమారి. ఖైబర్ యుద్ధములో వారి తండ్రి, సోదరుడు, భర్తతో పాటు ఇంకా అనేక బంధువులు హతమైరి. అతి దుఃఖకర స్థితిలో బందీ అయి సఫ్యా వచ్చిరి. ఈ రాజకుమారి మీకు తప్ప మరొకరికి భావ్యకారని అనుచరులు ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనిరి. ఆంహ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని సత్కరించి, మీరు మీ ధర్మమును పాటించ దలచినచో పాటించ

వచ్చునని అనిరి. కాని అల్లాహ్, అతని ప్రవక్తను అనుసరించినచో మీకు మేలు జరుగునని అనిరి. నేను మిమ్ములను సత్యులుగా భావించుచున్నాని సఫ్యా అనిరి. నిస్సందేహముగా నేను సత్యుడనే కాని నిర్ణయించుకునే అధికారము మీకు గలదని వారనిరి. అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఇస్లాంను సఫ్యా స్వీకరించిరి. అందుకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వాతంత్ర్యము ప్రసాదించిరి. దీని తరువాత కోరినచో సఫ్యా తమ కుటుంబ సభ్యుల వైపు పోవచ్చును లేదా తమ నికాహ్‌లో రావచ్చునని వారు ఆమెపై నిర్ణయము వదిలిపెట్టిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నికాహ్‌లో రావడానికే హజ్రత్ సఫ్యా ఇష్టపడిరి. ఇలా వారి ఇష్టపూర్వకముగా వారితో నికాహ్ జరిగినది. వారి స్వాతంత్ర్యమునే వారికి మెహర్ హక్కుగా నిర్ణయించిరి.

హజ్రత్ సఫ్యా రజి. ఇట్లు తెలిపిరి. నేను బంధీగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరైనప్పుడు వారి కంటే ఎక్కువ అయిష్టమైన వ్యక్తి మరొకరు లేకుండిరి. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికిట్లు తెలిపిరి. మీ జాతి ముస్లిములతో ఈ రకంగా వ్యవహరించెను. నీ తండ్రి నాకు వ్యతిరేకంగా అరబ్ మొత్తమును సమకూర్చి తీసుకొచ్చెను. మాపై మొదటగా దాడి కూడ అతడే చేసెను. కావున విధి లేక మీ జాతితో యుద్ధము చేయవలసి వచ్చెను. ఈ వాస్తవాలను విని, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయము, నిజాయితి, అనంతరం వారితో చేయబడిన సత్యవవహారము, ఉపకారము వలన వారెంతగా ప్రభావితమైనారనగా వారిట్లు తెలిపిరి. "నేను వారి వద్ద నుండి నిలబడినప్పుడు వారి కంటే ఎక్కువ ప్రియమైన వ్యక్తి మరొకరు లేకుండెను." (అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వబారిక్ వసల్లిమ్.) اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّبَارِكْ وَسَلِّمْ.

గౌ॥ శ్రోతలారా! మదీనా కాలములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వయసు 50 స॥లు దాటెను. కాని శిక్షణ, జాతీయ అవసరాల కొరకు మాత్రమే వారు బహుభార్యలను వివాహమాడవలసి వచ్చెను. ఏక కాలంలో వారి సంరక్షణ, శిక్షణలో తొమ్మండుగురు భార్యలుండిరి. కాని ఎన్నడు వారి బాధ్యతల నుండి ఆందోళన చెందలేదు. ఎంతో మంచి ఏర్పాట్లతో, గొప్ప న్యాయముతో, నీతి, నిజాయితితో అందరి హక్కులు చెల్లించిరి. అందరిని ఒప్పించిరి. అస్ర్ నమాజ్ తరువాత తమ వంతు యున్న భార్య గదికి మగతా భార్యలందరిని పిలిపించుకునేవారు. ఒక్కో సారి స్వయముగా వారే అందరి భార్యల గదులకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకునేవారు.

ఈ పవిత్ర భార్యలందరి మధ్య సమానత్వము, న్యాయముగా వ్యవహరించినను వారిట్లు దుఆ చేసేవారు. మానవునిచే సాధ్యమైనంత వరకు నేను వీరితో న్యాయముగా వ్యవహరించిన విషయము నీకు తెలుసు. ఓ అల్లాహ్! హృదయముపై నాకు అధికారము లేదు. ఏదేని ప్రతిభ, సామర్థ్యము వలన నా హృదయము ఒకరి వైపు మ్రొగ్గినచో నన్ను క్షమించుము.

ఆరంభములో నేను అరబ్బుల మూర్ఖత్వము, క్రూరత్వము, హింసను ప్రస్తావించినాను. వారిలోని కొందరు వివేకులు ఇట్లు భావించిరి. శక్తివంతుడు బలహీనున్ని అణగదొక్కుట చాలా దౌర్జన్యము, తరచుగా జరిగే అంతర్యుద్ధములు, దోపిడీల వలన వందలాది గృహములు నాశనమైనవి, వేల కొద్ది పిల్లలు అనాథలైరి, ఇలా కొనసాగినచో దేశమంతా నాశనగును. కనుక ఈ క్రూరము, హింస నుండి మోక్షము పొందుటకు ఏకము కావలెను. కొందరు నాయకులు అనగా ఫజల్ బిన్ హారిస్, ఫజల్ బిన్ వరాఅ, ఫజల్ బిన్ ఫతాలా మొ॥ వారు కలిసి పరస్పరం ఒక ఒప్పందము చేసుకొనిరి. ఇందులో ఇట్లు ప్రతిజ్ఞ చేసి ప్రమాణము చేసిరి. అనగా పీడితునికి సహాయము చేయవలెను, హక్కు ఉల్లఘించబడిన వారి హక్కు ఇప్పించెదము. ఈ ప్రమాణము చేయువారిలో అధికుల పేరుతో ఫజల్ అని యున్నందున ఈ సమితి పేరు హిల్ఫుల్ ఫుజూల్ అని పెట్టబడెను. కాని ఈ ఒప్పందము కూడ నీటి బుడగగా మాత్రమే బుజువైనది. దీనిని ఆచరించు భాగ్యము ఎవరికి లభించలేదు. తుదకు హర్బె ఫుజ్జార్ మొ॥ అంతర్యుద్ధములలో చాలా మంది హతమైనప్పుడు ఖురైషీయులలోని కొందరు పెద్దలు హిల్ఫుల్ ఫుజూల్‌ను మరల ప్రారంభించదలచిరి. అనంతరం ఖురైష్ నాయకుల ఒక సమావేశము జరిగినది. ఇందులో బనీ హాశిమ్, బనీ అసద్, బనీ జుహైరహ్, బనీ తమీమ్ మొ॥ వారు పాల్గొనిరి. ఈ నాయకులతో పాటు మన నాయకులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ ఆలిహి వసల్లం కూడ పాల్గొనిరి. అప్పుడు వారు నవయువకులుగా యుండిరి. కాని ఈ ఒప్పందమును పునఃప్రారంభించినను ఏ వ్యక్తి కూడ తమ మూర్ఖత్వ ఆచారములను వీడి పీడితునికి సహాయము చేయు అనుగ్రహము పొందలేదు. దుఃఖితుని హక్కు చెల్లించుటకు కృషి చేయలేదు. ఈ ఒప్పందమును ఆచరించు అనుగ్రహము ఎవరికైనా లభించనదంటే కేవలం మన నాయకులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ ఆలిహి వసల్లం గారికే లభించినది.

ప్రవక్తృత్వ ప్రకటన తరువాత ఒక సంఘటన ఇట్లు జరిగినది. ఖురైష్ నాయకులు గుమికూడిన ఖానా కాబా వద్దకు ఒక గ్రామీణుడు వచ్చి, అబూజహల్ నా కొంత నగదును పెట్టుకొని తిరిగివ్వడం లేదు, కనుక మీరు నాకు సహాయము చేయండి అని అనెను. వారు బాధించు ఉద్దేశముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహము చిరునామా చెప్పి అతని వద్దకు వెళ్లినచో అతడు నీకు సహాయము చేయవచ్చునని అనిరి. సహాయము చేయు ఉద్దేశముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్లినచో నవూజుబిల్లాహ్ అబూజహల్ వారిని అవమానించును. వెళ్లనిచో హిల్ఫుల్ ఫుజూల్ ఒప్పంద పునఃప్రారంభములో మీరు కూడ యుండిరి. కనుక సహాయము చేయుటకు ఎందుకు వెళ్లలేదని అనగలమని దుష్టులు భావించిరి.

ఏది ఏమైనప్పటికి ఆ వ్యక్తి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి తన గోడు వినిపించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తక్షణమే అతని వెంట బయలుదేరి అబూజహల్ ఇంటికి చేరుకొనిరి. అబూజహల్ బయటికి రాగానే నీవు ఇతని రుణము ఎందుకు చెల్లించడం లేదని అనిరి. అతడు వెంటనే తిరిగి ఇంట్లోకి పోయి, నగదు తీసుకొచ్చి ఇచ్చి వేసెను. ఆ గ్రామీణుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కృతజ్ఞత తెలిపి తిరిగి వెళ్లిపోయెను.

ఖురైష్ నాయకులకు ఈ విషయం తెలియగానే వారు అబూజహల్‌ను తిట్టడం మొదలు పెట్టిరి. మమ్ములను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా ప్రోత్సహించుచుంటావు, కాని మేము వారిని నీ ఇంటికి పంపగానే నీవు అతనితో భయపడి నగదు చెల్లించితివి. అప్పుడు అబూజహల్ ఇట్లనెను. ఏమి జరిగినదో నేను మీకేమి చెప్పగలను. వారు నా ఇంటి గడపకు రాగానే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుడి ఎడమ వైపు రుండు క్రూర ఒంటెలు నిలబడి యున్నట్లు చూసినాను. నేను కొంచమైనా దాటవేసినచో అవి నన్ను చీల్చి వేయుటకు సిద్ధముగా యుండెను. అందుకే అతని ఆదేశమును పాటించకుండా యుండడానికి నాకు మరో దారి లేకుండెను. ఇది పీడితుల సహాయకులు, నీతి, నిజాయితికి మారు రూపమైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణాత్మక ఉదాహరణ. ఇందుకు అల్లాహ్ తఆలా సహాయ, సహకారా గొప్ప మహిమ కూడ తోడయ్యెను.

سبحان الله وبحمده سبحان الله العظيم اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّاٰلِ مُحَمَّدٍ

గౌ॥ శ్రోతలారా! మానవుడు సహజంగానే ఇతరుని బాధను చూసి దయ తలచును. ఒక నేరస్తునికి కూడ శిక్ష పడినచో బాధ పడును. ఏదో ఒక రకంగా అతన్ని శిక్ష నుండి తప్పించాలని ప్రయత్నించును. రహ్మతుల్లిల్ ఆలమీన్ హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి దయామయుడు, పరోపకారి అని పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా సాక్ష్యమిచ్చెను. కాని ఏ జాతుల ప్రవర్తనలు దిగజారునో అవి వివిధ రకాల పాపములలో నిమగ్నమగును. వాటిలో పెద్దలు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి తప్పించుకొను ఆచారము పెరిగిపోవును. కేవలం నిరుపేదలు, నిస్సహాయులు మాత్రమే శిక్షలు అనుభవింతురు. కాని హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం రహ్మతుల్లిల్ ఆలమీన్, దయామయుడు, పరోపకారి అయినను ఇస్లాం శాసన ఆదేశములను అమలు పరచుటలో చాలా స్వాభిమానము కలిగియుండిరి. నీతి, నిజాయితిని ఎన్నడు వీడేవారు కాదు. బుఖారి షరీఫ్‌లో హజ్రత్ ఆయిషా (రజి.) ఒక కథనము ఇట్లు తెలిపిరి.

బనూ మఖ్జూమ్ జాతికి చెందిన ఫాతిమా నామము గల ఒక మహిళ దొంగతనమునకు పాల్పడెను. ఈ మహిళ సమస్యలో కాస్త మెతక వైఖరి పాటించగలరని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద సిఫారసు చేయాలని భావించిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు చాలా ప్రియమైన ఉసామా బిన్ జైద్‌ను సిద్ధము చేసి పంపిరి. వారు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తో ఈ విషయమును ప్రస్తావించిరి. హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయమును గట్టిగా నివారించిరి. వారి ముఖము ఎర్రగా మారిపోయెను. వారిట్లనిరి. "తమలో ఒక ధనికుడు దొంగతనము చేసినచో వదిలి పెట్టి నిరుపేద దొంగతనము చేసినచో అతని చేతులు కోసివేసే అలవాటు ఇస్రాయీల్ సంతతిలో యుండెను. కాని నా పరిస్థితి ఏమనగా ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా చెప్పుచున్నాను. ముహమ్మద్ కుమార్తె ఫాతిమా కూడ దొంగతనము చేసినచో నేను ఆమె చేతులు కోసివేసేవాడిని."

బదర్ యుద్ధములో మక్కా అన్యారాధకులైన బంధీలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన హజ్రత్ అబ్బాస్ కూడ యుండిరి. బంధీల పర్యవేక్షణ హజ్రత్ ఉమర్ రజి. అప్పగించబడెను. వారు హజ్రత్ అబ్బాస్‌తో సహా ఖైదీలందరి తాళ్లను గట్టిగా బిగించిరి. వారు మస్జిద్ నబ్వీ ఆవరణలోనే బంధించబడిరి. కనుక అబ్బాస్ మూలుగుచుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చిన్నాన అబ్బాస్ మూలుగును విని కలత చెందగా వారి నిద్ర మటుమాయమయ్యెను. అన్సార్‌కు ఏదో ఒక విధముగా ఈ విషయము తెలిసినది. వారు హజ్రత్ అబ్బాస్ తాళ్లను వదులు చేసిరి. తద్వారా వారు మూలగడం మానేసిరి. వెంటనే అబ్బాస్ మూలుగు శబ్దం ఎందకు రావడం లేదని వారగిడిరి. అనుచరులు ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ బాధను గమనించి వారి తాళ్లను వదులు చేసినాము. అప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇది న్యాయమునకు విరుద్ధము. ఇతర బంధీల తాళ్లను కూడ వదులు చేయండి. లేనిచో అబ్బాస్ తాళ్లను కూడ బిగించుము. అప్పుడు అనుచరులు అందరి తాళ్లను వదులు చేసిరి.

హునైన్ యుద్ధములో 24 వేల ఒంటెలు, 40 వేల మేకలు, 4 వేల ఓఖ్య చాందితో పాటు 6 వేల ఖైదీలు ముస్లిముల చేతికి చిక్కిరి. హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నా ఖైదీలు, బనూ అబ్దుల్ ముత్తలిబ్ ఖైదీలను ఎలాంటి పరిహారము తీసుకోకుండానే విడిచిపెట్టుచున్నాను. అన్సార్, ముహాజిర్లు కూడ మేము కూడ ఎలాంటి పరిహారము తీసుకోకుండానే మా ఖైదీలకు స్వాతంత్ర్యము ప్రకటించుచున్నామని అనిరి. ఇక బనీ సలీమా, బనీ ఫరాజ మిగిలిపోయిరి. దాడి చేసిన శత్రువు (అదృష్టముతో చేతికి చిక్కిన) వారి పట్ల ఇంత దయ చూపడం వారి దృష్టిలో విచిత్రముగా యుండెను. వారు తమ భాగములో వచ్చిన ఖైదీలను విడిచిపెట్టలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పిలిపించి, ప్రతి ఖైదీ ధర 6 ఒంటెలుగా నిర్ణయించిరి. ఈ ధరను నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చెల్లించిరి. ఈ ధరను స్వయముగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చెల్లించి ఇతర ఖైదీలను కూడ విడిచిపెట్టిరి.

ఈ సంఘటన ఒక వైపు వారి దయకు ఉదాహరణ కాగా మరో వాస్తవమును కూడ తెలుపును. అనగా కొందరు ఖైదీలు తమ బంధవుల వలె విడుదలై అతర ఖైదీలు అలాగే మిగిలిపోవడంను హుజూర్ సల్లం స్వభావిక న్యాయము ఇష్టపడలేదు. కనుక ఇతర ఖైదీల ధరను చెల్లించి వారిని కూడ విడిచి పెట్టిరి.

ఆంహజ్రత్ సల్లం స్థాపించిన న్యాయ వ్యవస్థలో ఒక రాష్ట్ర ఉన్నతాధికారి, ఒక సాధారణ పౌరుడు సమానమే. ఒక వాజ్యములో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గ్రామీణునికి వ్యతిరేకంగా దావాదారునిగా వచ్చిరి. తమ దావకు అనుకూలంగా సాక్ష్యము ప్రవేశపెట్టాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసలంతో అనబడెను. ఇందులో హజ్రత్ ఖజీమా బిన్ సాబిత్ (రజి.) హుజూర్ తరపున సాక్ష్యమిచ్చెను. దీని వివరణ సునన్ అబీ దావూద్‌లో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గ్రామీణునితో ఒక అశ్వము కొనుగోలు చేసిరి. దాని ధర తీసుకోవడానికి అతన్ని తన వెంట రావాలని అనిరి. వారు వేగంగా రాగా అతడు నెమ్మదిగా వచ్చినందున వెనుక యుండిపోయెను. ప్రజలు అతన్ని కలిసి మాట్లాడగా వారు అశ్వము ధర ఎక్కువ చెప్పిరి. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అశ్వమును కొనుగోలు చేసినారని వారికి తెలియదు. గ్రామీణుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పిలిచి మీరు అశ్వమును కొంటారా లేదా నేను మరొకరికి విక్రయించుకోనా ? అని అనెను. వారు ఆగి నేను నీతో ఈ అశ్వమును కొనలేదా ? అని అడిగిరి. గ్రామీణుడు లేదు. దైవ సాక్ష్యముగా నేను దీనిని మీకు విక్రయించలేదని అనెను. వారు విచిత్రముగా ఎందుకు కాదు ? నేను నీతో దీనిని కొన్నాను అనిరి. అయితే ఇందుకు సాక్ష్యము చూపగలరని గ్రామీణుడు అనెను. ఖజీమా బిన్ సాబిత్ ఇట్లనిరి. మీరు దీనిని ఇతనితో కొనుగోలు చేసినారని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. వారు ఖజీమా వైపు తిరిగి నీవు ఏ కారణముగా సాక్ష్యమిచ్చుచున్నావని అడిగిరి. ఓ రసూలుల్లాహ్! మీ ధృవీకరణ వలన అని వారు సమాధానమిచ్చిరి.

ఎంత విధేయుడు, విశ్వసనీయుడై యుండెనీ సాక్షి. ఎంత స్వచ్ఛీలుడు, సత్యుడై యుండెనీ సాక్ష్యము పొందిన వ్యక్తి. اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّآلِ مُحَمَّدٍ

ట హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరుల మధ్య గొప్ప న్యాయముతో తీర్మానము చేసేవారు. కాని దీనికి ఇట్లు హెచ్చరించేవారు కూడ. నేను కూడ ఒక మానవున్నే. మీ వివాదములను మీరు నా వద్దకు తీసుకొస్తారు. మీలో ఒకరు తన వాక్చాతుర్యము వలన తన వాదనను గట్టిగా ప్రవేశపెట్టినందున నేను అతని పక్షములో తీర్మానము చెప్పవచ్చును. కాని అక్రమంగా ఏదేని వస్తువు పొందినవాడు అగ్ని ముక్కను పొందినట్లే అగును. అతడు దానిని తీసుకపోవచ్చును లేదా విడిచిపెట్టవచ్చును. (బుఖారి)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మూడు రకాల న్యాయమూర్తులుందురు. ఒకరు స్వర్గీయుడు, ఇద్దరు నరకవాసులు. సత్యమును గుర్తించి దాని ప్రకారము తీర్మానము చేయు న్యాయవాది స్వర్గీయుడు. సత్యమును గ్రహించి కూడ అన్యాయముగా తీర్పు చెప్పే న్యాయవాది నరకవాసి. ఇదే విధముగా ఆలోచించకుండా ప్రజల మధ్య తీర్పు చెప్పే న్యాయవాది కూడ నరకవాసే. (అబూదావూద్)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు హజ్రత్ అబూహురైరహ్ రజి. ఉల్లేఖించిరి. ప్రజల కొరకు న్యాయవాదిగా నియమించబడిన వ్యక్తి కత్తి లేకుండానే వధించబడెను. (తిర్మిజి, అబూదావూద్)

హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు హజ్రత్ అనస్ రజి. తెలిపిరి. న్యాయవాది పదవిని అడిగి తీసుకున్న వ్యక్తి తన మనసు ఊబిలో చిక్కుకొనును. ఈ పదవి బలవంతముగా ఇవ్వబడిన వ్యక్తిపై ఒకదేవదూత అవతరించును. అతడు అతన్ని సన్మార్గముపై నడిపించును. (తిర్మిజి, అబూదావూద్).

ఏ ధనమును పంచిపెట్టుటలో రసూలె అక్రమం సల్లల్లాహు అలైహి వసల్లంనకు అధికారము యుండెనో అందులో కూడ న్యాయమును పాటించేవారు. కాని కొన్ని ప్రత్యేక కారణముల వలన ఒకరి హక్కును తగ్గించకుండానే మరొకరికి ఎక్కువ ఇచ్చేవారు. హునైన్ యుద్ధము నుండి తిరిగి వచ్చుచుండగా కొందరు అరబ్ నాయకులకు ప్రాధాన్యతనిచ్చుచు సంతోషపెట్టుటకు వారిని బహుకరించిరి. ఈ బహుకరణ, కరుణ వలన ఆ అరబ్ నాయకులు ముస్లిములు కావడమే కాక వారి జాతులు కూడ ఇస్లాంలో చేరినవి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతరులు నాకు అధిక ప్రియులైనను నేను కొందరిని ఇస్లాంనకు దగ్గరగా చేయుటకై సంతోషపెట్టుటకు ఎక్కువ బహుకరిస్తాను. (బుఖారి)

కాని ఈ దానములో న్యాయముగా వ్యవహరించలేదని ఒక అవివేకుడు విమర్శించెను. ఈ విమర్శ గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగా ఇట్లు మాత్రమే అనిరి. అల్లాహ్, అతని ప్రవక్త న్యాయము చేయక మరెవ్వరు చేయుదురు. అల్లాహ్ తఆలా మూసా (అ) ను కరుణించుగాక! ఇంతకంటే పెద్ద విమర్శ వారిపై చేయబడెను. కాని వారు సహనము పాటించిరి. (బుఖారి).

ఇదే విధముగా మరో సందర్భమున యుద్ధములో లభించిన ధనమును పంచిపెట్టుట గురించి అక అన్సారీ ఇట్లు వివమర్శించెను. ఓ రసూలుల్లాహ్! ఇదేమి విచిత్రము. రక్తము మా ఖడ్గముల నుండి ప్రవహించగా ధనమును ముహాజిర్లలో పంచిపెట్టుచున్నారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో అమోఘమైన సమాధానమిచ్చుచు ఇట్లనిరి. యుద్ధములో వచ్చిన ధనమును ముహాజిర్లు తీసుకొని పోగా మీరు అల్లాహ్ ప్రవక్తను మీ గృహములకు తీసుకపోవుటకు మీరు ఇష్టపడరా!

ఈ సమాధానముతో ఆ విమర్శకుడు నోరుమూసుకోవడమే కాక అన్సార్ సమూహాము మొత్తం అతన్ని నిందించసాగెను.

వాస్తవానికి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడైనా ధనమును పంచిపెట్టుటలో కొన్ని ప్రత్యేక కారణముల వలన ఎవరుకైనా ప్రాధాన్యత ఇచ్చినారంటే అందులో కూడ న్యాయమును విడిచి పెట్టలేదు. ఆయా ధనములోని 5వ భాగమును పంచిపెట్టుటలో వారికి పూర్తి హక్కు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు యుండెను. కాని ఇందులో కూడ తనకు, తన చిరంజీవులకు కేటాయించేవారు కాదు. చాలా మంది ఖైదీలు రాగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అవసరమున్న ప్రజలకు పంచుచున్నారని చూసిన వారి ప్రియమైన కూతురు ఫాతిమా రజి. తమ కుటుంబ అవసరాల కొరకు ఒక సేవకున్ని అడుగుచు అనగా ఇసుర్రాయి విసురుచు నా చేతులు బొబ్బిళ్లు పడ్డాయని తెలిపిరి. కాని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. “అల్లాహ్ ప్రమాణముగా! నేను నీకు సేవకున్ని ఇచ్చి అహ్లె సుఫ్ఫ అనగా నిరుపేదలకు కడుపు కోత విధించలేను. వారు ఆకలితో అలమటించుచున్నారు. వారి ఆకలి తీర్చుటకు ధాన్యములు లేవు. నేను ఖైదీలను విక్రయించి నిరుపేదల ఆకలి తీర్చుతాను.”

వారు తమ కూతురు కొరకు ఒక ఉపాయము సూచించిరి. అనగా ఫర్జ్ నమాజ్ తరువాత సుబ్‌హానల్లాహ్, అల్‌హందులిల్లాహ్, అల్లాహు అక్బర్‌ను పఠించుము. ఇది ఖైదీ, సేవకుని బహుమానము కంటే ఉత్తమము.

గౌ॥ శ్రోతలారా! నేను ఆరంభములో అల్ మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిని పఠించితిని. ఇందులో శత్రువుతో కూడ న్యాయబద్ధంగా వ్యవహరించాలని బోధించబడెను. ఈ కోణములో పలు సంఘటనలను ప్రస్తావింతును.

ఒక సారి కొందరు అనుచరులను ముందస్తు సమాచారము తెలుసుకొనుటకు పంపబడెను. ఎందుకనగా యుద్ధ వాతావరణము యున్నందున పరిస్థితులపై నిఘా వుంచవలసి యుండెను. ఇంతలోనే శత్రువులోని కొందరు వ్యక్తులు హరమ్ హద్దులలో తారసపడిరి. మేము వీరిని ప్రాణాలతో విడిచిపెట్టినచో వీరు వెళ్లి మక్కా వారికి సమాచామందింతురు. తద్వారా వారు మమ్ములను చంపివేస్తారనే ఆలోచనతో వారిపై దాడి చేసిరి. ఆ అవిశ్వాసులలో ఒకరు హతమయ్యెను. ఈ సమాచార బృందము తిరిగి మదీనా చేరుకోగానే వెనుకనే మక్కా వారు కూడ చేరుకొని మా ఇద్దరు వ్యక్తులు హరమ్‌లో హతమార్చబడినారని ఫిర్యాదు చేసిరి. వాస్తవానికి వీరు ఇంతకు ముందు కూడ హరమ్ లోపల ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దౌర్జన్యము చేసేవారు. ఈ విధముగా ఫిర్యాదు చేయుటకు వారికి ఎలాంటి హక్కు లేకుండెను. అయినను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయమును చూడండి! వారు మక్కావారితో ఇట్లనిరి. అవును మీతో అన్యాయము జరిగినది. కనుక వారి నష్టపరిహారము హతుల వారసులకు ఇప్పించిరి.

సులహ్ హుదైబియా నిబంధనలలో ఒక నిబంధన ఇట్లుండెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేరదలచిన వ్యక్తి చేరవచ్చును. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలోని ఎవరైనా మక్కా వచ్చినచో అతన్ని తిరిగి పంపవలసిన అవసరం లేదు. కాని ఎవరైనా పురుషుడు ఇస్లాం స్వీకరించినను ముస్లిముల వద్దకు మదీనా పోయినచో అతన్ని తిరిగి మక్కా వారి వద్దకు పంపబడును.

మహా గొప్ప న్యాయమూర్తి హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా తమ మనోభావాలను త్యాగము చేసి ఈ ఒప్పందమును ఎలా పూర్తి చేసినారో చూడండి.

ఈ ఒప్పందము వ్రాయుచుండగానే ఖురైషీయుల ప్రతినిధి సుహైల్ బిన్ అమర్ కుమారుడు గతములోనే ఇస్లాం స్వీకరించిన అబూజందల్ వచ్చెను. మక్కా వాసులు అతన్ని బంధించి చాలా హింసించుచుండిరి. బేడీలలో బంధించియున్న అతను ఏదో ఒక రకంగా హుదైబియా చేరుకొనెను. దైవికముగా అతని తండ్రి సుహైల్ ఈ నిబంధనను వ్రాయించుచున్నప్పుడే అతడు హుదైబియాకు చేరుకొనెను. అబూజందల్ తీవ్రమైన దుఃఖముతో గట్టిగా ఇట్లనెను.

ఓ ముస్లిములారా! అల్లాహ్ కొరకు నన్ను రక్షించుము. ముస్లిములు ఈ దృశ్యమును చూచి తీవ్ర ఆందోళనకు గురైరి. కాని సుహైల్ కూడ తన మొండితనమును వీడలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లనెను. ఈ ఒప్పందము ప్రకారము నేను మొదటి సారి ఈ విషయమును అడుగుచున్నాను. అబూజందల్‌ను నాకు అప్పగించండి. ఇంకా ఒప్పందము పూర్తి కాలేదని వారనిరి. అబూజందల్‌ను మీరు తిరిగి పంపనిచో ఈ ఒప్పందమును అంగీకరించమని సుహైల్ అనెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుహైల్‌కు నచ్చచెప్పుటకు ప్రయత్నించిరి. కాని అతని మొండితనము వలన చాలా దుఃఖకర పదములలో ఇట్లనిరి. "ఓ అబూజందల్! సహనము పాటించుము. అల్లాహ్ సహాయమును యాచించుము. నీ కొరకు, నీ లాంటి ఇతర బలహీన ముస్లిముల కొరకు అల్లాహ్ స్వయముగా ఏదో ఒక పరిష్కారము తప్పక చూపును. కాని మేమిప్పుడు విధి లేని స్థితిలో యున్నాము. ఎందుకనగా మక్కా వాసులతో ఒప్పందము జరుగుచున్నది. ఇప్పుడీ ఒప్పందమునకు విరుద్ధముగా మేమెలాంటి చర్య చేపట్టలేము."

(సీరత్ ఇబ్నె హష్షామ్ హాలాత్ సులహ్ హుదైబియా)

ఇది ఎలాంటి ఒప్పందమనగా హజ్రత్ ఉమర్ రజి. లాంటి ధైర్యవంతులు కూడ ఆందోళన చెందుచుండిరి. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సున్నితమైన భావాలను కూడ త్యాగము చేసి ఈ ఒప్పందములోని ఒక్కొక్క నిబంధనను పాటించిరి. దీని ఫలితముగా హుదైబియా ఒప్పందము తరువాత కేవలం మూడు సం॥లలోపే వారు పది వేల పవిత్రులతో సహా విజయవంతముగా మక్కాలో ప్రవేశించు అనుగ్రహము పొందిరి.

గౌ॥ శ్రోతలారా! బైతుల్లాహ్ తాళం చెవి గల ఉస్మాన్ బిన్ తల్హాతో బైతుల్లాహ్ తలుపు తెరవాలని ఒకప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనగా అతడు నిరాకరించెను. అప్పుడుతనితో వారిట్లనిరి. "ఓ ఉస్మాన్! చూస్తూ వుండు. ఒక రోజు ఈ తాళం చెవి నా వద్దకు వచ్చును. మక్కా జయించిన రోజు వారు ఉస్మాన్ బిన్ తల్హాతో తాళం చెవి తీసుకొని, బైతుల్లాహ్ తలుపు తెరిచి దానిని విగ్రహములతో పవిత్రము చేసిరి.

ఇక ఈ తాళం చెవి బనూ హాశిమ్‌కు అప్పగించాలని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ అబ్బాస్ రజి. అనిరి. ఆ మహా గొప్ప న్యాయమూర్తి కొరకు ప్రాణ త్యాగము చేయుదును గాక! వారు ఆ తాళం చెవిని సుదీర్ఘ కాలము నుండి బైతుల్లాహ్ తాళం చెవి యుంచుకున్న ఉస్మాన్ బిన్ తల్హాకు తిరిగిచ్చి ఇక ముందు కూడ ఈ తాళం చెవి నీ దగ్గర, అనంతరం నీ సంతానములో కొనసాగునని అనిరి. ఫలితముగా ఉస్మాన్ బిన్ తల్హా తక్షణమే ఇస్లాంలో చేరెను. اَللّٰھُمَّ صَلِّ عَلٰی مُحَمَّدٍ وَّعَلٰی آلِ مُحَمَّدٍ وَّبَارِکْ وَسَلِّمْ.

ప్రజల హక్కులను చెల్లించుటలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా జాగ్రత్త పడేవారు. రుణదాతల రుణమును తిరిగిచ్చుటలో చాలా గట్టిగా ఆదేశించేవారు. రుణగ్రహీత రుణము తిరిగి చెల్లించకుండానే చనిపోయినాడని తెలిసినచో అతని జనాజ నమాజ్ చదివించేవారు కాదు.

ఎవరికైనా బాధ కలిగినచో, ఇబ్బంది ఏర్పడినచో అతనితో క్షమాపణ కోరనిదే, ఆ వ్యక్తితో రాజీ పడేవారు కాదు. వారి స్వంత పరిస్థితి ఇట్లుండెను. నసర్ అధ్యాయము అవతరించిన తరువాత (ఇందులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణ వార్త యుండెను) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపన్యాసము చేసిరి. దానిని అనుచరులు విని చాలా రోధించిరి. అనంతరం హుజూర్ సల్లం ఇట్లనిరి. నేను మీరందరితో అల్లాహ్ ప్రమాణము పేరున ఇట్లంటున్నాను. ఎవరైనా ఏదేని హక్కు తీసుకోవలసి యున్నచో ప్రళయ దినము కంటే ముందే ఇక్కడే తీసుకోగలరు. ఇందుకు అకాశి నామము గల ఒక వృద్ధుడు లేచి ఇట్లు వేడుకొనెను. నా తల్లిదండ్రులు మీకై త్యాగమగుదురు గాక! ప్రతీకారము తీసుకోవాలని అల్లాహ్ ప్రమాణముతో మీరు పదే పదే చెప్పనిచో నేనెన్నడు ముందుకు వచ్చేవాడిని కాదు. నేను ఫలానా యుద్ధములో మీ వెంట యుంటిని. నా ఒంటె హుజూర్ ఒంటె దగ్గరికి వచ్చెను. హుజూర్ పాదమును చుంబించుటకు నేను వాహనము దిగితిని. హుజూర్ కర్ర తీసుకొని కొట్టగా నా భుజమునకు తగిలినది. హుజూర్ ఉద్దేశపూర్వకముగా కొట్టిరా లేదా తమ ఒంటెను కొట్టిరో నాకు తెలియదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఇట్లనిరి. "అల్లాహ్ వైభవ సాక్ష్యముగా! అల్లాహ్ ప్రవక్త ఉద్దేశ పూర్వకముగా నిన్ను కొట్టలేదు. అనంతరం ఇంట్లోంచి అదే కర్ర తీసుకొని రావాలని బిలాల్ రజి.తో హుజూర్ సల్లం అనిరి.

హజ్రత్ బిలాల్ రజి. వెళ్లి హజ్రత్ ఫాతిమా రజి. దగ్గరి నుండి ఆ కర్ర తీసుకొని వచ్చిరి. రసూలుల్లాహ్ సల్లం ఆ కర్ర అకాశ రజి.కు ఇచ్చి మాతో ప్రతీకారము తీసుకొమ్మని అనిరి. హుజూర్ సల్లం హజ్రత్ అబూబకర్ రజి., హజ్రత్ ఉమర్ రజి.ను కూర్చోబెట్టగా హజ్రత్ అలీ రజి. నిలబడి రసూలుల్లాహ్ సల్లం బదులు నాతో ప్రతీకారము తీర్చుకొమ్మని అనిరి. నబీ కరీం సల్లం వారిని కూడ నివారించిరి. అనంతరం హజ్రత్ హసన్ రజి. హజ్రత్ హుసేన్ రజి. నిలబడి రసూలుల్లాహ్ సల్లంతో బదులు మాతో ప్రతీకారము తీసుకొమ్ము. మాతో ప్రతీకారము తీసుకొనుట రసూలుల్లాహ్ సల్లంతో ప్రతీకారము తీర్చుకొన్నట్లేనని అనిరి. నబీ కరీం సల్లం వారిని కూడ నివారించిరి. నీవు ప్రతీకారము తీసుకొమ్మని అకాశ రజి.తో అనిరి. మీ కర్ర నాకు తగిలినప్పుడు నా శరీరముపై వస్త్రము లేకుండెనని అకాశ వేడుకొనెను. హుజూర్ సల్లం తన శరీరము నుండి వస్త్రము లేపిరి. అందుకు ముస్లిములు పిచ్చిగా రోధించడం మొదలు పెట్టిరి. అకాశ మా యజమానిని కర్రతో కొట్టునా అని మనసులో అనుకుంటుండిరి. అకాశ హుజూర్ శరీరమును చూచి, వేగంగా ముందుకు వెళ్లి వారి శరీరమును ముద్దాడం మొదలు పెట్టి "నా తల్లి దండ్రులు మీకై త్యాగమగుదురు గాక! మీతో ప్రతీకాము తీసుకొను గురించి ఎవరి హృదయము ఆలోచించవచ్చున"ని అనెను. నీవు ప్రతీకారము తీసుకో లేదా నీవు క్షమించవలయునని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. "ఓ


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 27- 03 JUL 2023 Issue No. 30 - 31.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

రసూలుల్లాహ్ అల్లాహ్ కూడ నన్ను ప్రళయ దినమున క్షమించుననే ఆశతో నేను క్షమించినాన''ని అకాశ అనెను. "స్వర్గములో నా సహచరున్ని చూడదలచిన వారు ఈ వృద్ధున్ని చూడవలెనని" నబీ కరీం సల్లం అనిరి. అనంతరం ముస్లిములు అకాశ నుదుటిని చుంబించడం మొదలు పెట్టిరి. నీవు చాలా గొప్ప స్థాయికి చేరినావని అతనికి శుభాకాంక్షలు చెప్పసాగిరి. (మజ్మవుజవాయిద్ సంపుటి 9 పుట 289, దారుల్ కితాబుల్ అరబి బేరూత్).

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"న్యాయమును స్థాపించవలసిన చాలా పెద్ద బాధ్యత ఈ కాలములో అహ్మదీయులైన మనపై గలదు. ఎందుకనగా ఈ కాలపు ఇమామ్‌ను నమ్మినామని మనము ప్రకటించుచున్నాము. అతని బైఅత్‌లో చేరినాము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఇమామ్‌ను న్యాయమూర్తి, నిర్ణేతగా అభివర్ణించిరి. ఆ ఇమామ్ ఈ విశిష్టతలు కలిగియుండడమే కాక వారిని విశ్వసించేవారు న్యాయ గొప్ప ప్రమాణమునకు చేరుదురుని ఆశించబడును.

మరియమ్మ కుమారుడు నిర్ణేత, న్యాయవాదిగా తప్పక అవతరించునని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించినట్లు హజ్రత్ అబూహురైరహ్ రజి. తెలిపిరి.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2 పుట 494 బేరూత్)

మరో కథనము ఇట్లు గలదు. హజ్రత్ నబీ కరీం సల్లం గురించి హజ్రత్ అలీ రజి. ఇట్లు తెలిపిరి. వారు సల్లం ఇట్లనిరి. ప్రపంచ జీవితములో ఒక్క రోజు మిగిలి యున్నను అల్లాహ్ తఆలా తప్పక నా వంశములోని ఒక వ్యక్తిని తప్పక పంపును. అతడు ప్రపంచము క్రూరము, హింసతో నిండినట్లే దానిని న్యాయముతో పూరించును.

(అబూ దావూద్ కితాబుల్ ఫితన్ అవ్వల్ కితాబుల్ మహ్దీ)

అనగా ఇమామ్ మహ్దీ రావడం అనివార్యమే. ప్రళయ దినము కంటే ముందు అతను రావలసియున్నది. ప్రళయ దినమునకు ఒక్క రోజు మిగిలియున్నను అతడు ప్రభవించును. మనమెంతో అదృష్టవంతులము. ఇమామ్ మహ్దీని చూచినాము, గుర్తించినాము, అతని జమాఅత్‌లో చేరినాము, ఆంహజ్రత్ సల్లం ఈ భవిష్యవాణి పూర్తి అగుచుండగా చూచినాము.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇప్పుడు మసీహ్ మౌవూద్ కాలము ప్రారంభమైనది. గతములో భూమి క్రూరము, అక్రమ రక్తపాతముతో నిండినట్లే ఇప్పుడు న్యాయము, శాంతి, సంధితో నిండుటకు అల్లాహ్ తఆలా తప్పక ఆకాశము నుండి తగిన కారణములను ఏర్పాటు చేయును. దీనితో భాగము పొందు ధనికులు, రాజులకు శుభాకాంక్షలు." (గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్- రూహాని ఖజాయిన్ సంపుటి 17 పుట 19)

అల్లాహ్ తఆలా దుఆ చేయునదేనగా మన వీర ఇమావ్ం అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గొప్ప ప్రయత్నములలో శుభము కలిగించుగాక! త్వరగా ప్రపంచములో న్యాయము ఏర్పాటగుగాక! అశాంతి అంతమగుగాక! ఈ ప్రపంచము ప్రవక్త అభిమాని అనగా ఈ కాలపు ఇమామ్‌ను నిర్ణేత, న్యాయమూర్తిగా స్వీకరించి, వారి ద్వారా ఏర్పడిన ఖిలాఫత్ నీడన ఆశయము పొందినప్పుడే ఇది సాధ్యమగును.

وآخردعوناان الحمدللہ رب العلمين

హజ్రత్ క ఆబ్ (ర) ఇలా ఉల్లేఖించిరి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్యలో కూర్చొని ఉండగా మేము ఓ దైవ ప్రవక్తా! మీకు ఏ విధముగా సలాంలు చేయవలనో ఆ విధానం మాకు తెలియును, కాని మీ వరకు దరూద్ ఏ విధముగా చేరవేయవలనో మాకు తెలియదని ప్రశ్నించితిమి. అందుకు వారు (స) మీరు నాపై ఈ విధముగా దురూద్ పంపుమని తెల్పిరి. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్‌పై, ముహమ్మద్ సంతానంపై దురూద్ పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహిం సంతానంపై దురూద్ పంపినావో. ఓ మా అల్లాహ్! నీవు ముహమ్మద్ పై, ముహమ్మద్ సంతానంపై శుభములను పంపుము. ఏ విధముగానైతే నీవు ఇబ్రాహీం మరియు ఇబ్రాహీం సంతానంపై శుభములను పంపినావో. నీవు స్తోత్రములు గలవాడవు, గొప్ప వంతుడవు. ( ముస్లిం కితాబు స్వాలాత్, బాబ్ స్వాలాత్ అలన్నబి, బుఖారి)

ఉదా॥ పులి అను పదమునకు తన అసలు అర్థము ప్రకారము అడవిలో యుండే క్రూర జంతువును తలపించును. కాని మనము ఒక మానవున్ని ఇతడు పులి అన్ని అన్నచో ఇక్కడ మానవుడు అను సూచన పులి అనగా క్రూర జంతువు కాక ధైర్యవంతుడైన మానవుడని తెలుపును. ఇదే విధముగా ఖాతమున్నబియ్యీన్‌లో ఖాతమ్ అను పద నిజమైన అర్థము (24వ పేజిలో చదువుము) ఇతరులలో తమ ప్రభావములను వేయు ప్రవక్తల ముద్ర. ఇది వరమును ప్రసాదించుటను సూచించును. వరమును అంతము చేయుట కాదు. ఖాతమున్నబియ్యీన్ సూక్తిలో దాని అసలు అర్థము తీసుకొనుటలో ఆటంకము ఏర్పడు ఎటువంటి సూచన లేనందున ఆమోదిత సూత్రముల మేరకు ఇక్కడ భావార్థము తీసుకొనుట సమంజసము కాదు. భావార్థము తీసుకోదలచినచో ఆ అర్థములను పరిమిత, నిర్ణయించి మాత్రమే తీసుకోవచ్చును. ఖాతమున్నబియ్యీన్ అసలైన అర్థమును దృష్టిలో యుంచుకొని అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"వైభవోపేతుడైన అల్లాహ్ తాలా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమ్ గల వారిగా చేసెను. అనగా విశిష్టతలు ప్రసాదించే ముద్ర అందించెను. ఇది మరో ప్రవక్తకు నొసంగబడలేదు. అందుకే వారి పేరు ఖాతమున్నబియ్యీన్ అయినది. వారి ఆధ్యాత్మిక దృష్టి ప్రవక్తను సిద్ధము చేయును. ఈ పవిత్ర శక్తి మరెవ్వరికి లభించలేదు." *(హాషియా హఖీఖతుల్ వహీ : పుట 97)*

ఈ అభిప్రాయమును బలపరచుటకు మనము మొదటగా పవిత్ర ఖుర్ఆన్ నుండే వివరణ తీసుకొందాము. పవిత్ర ఖుర్ఆన్‌లోని మొదటి అధ్యాయములోనే అల్లాహ్ తాలా ముస్లిములకు ఈ దుఆ నేర్పించెను.

అనువాదము: మమ్ము సత్పథమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారి, ప్రకోపమునకు గురి కాని వారి, దుర్మార్గులు కాని వారి మార్గము నందు మమ్ము నడిపించుము.

ప్రతి ఆచరణాత్మక ముస్లిం రోజుకు కనీసం 32 సార్లు ఐదు నమాజులలో ఈ దుఆను చదువును. ముహమ్మదీయ సమాజము కంటే ముందు ప్రజలకు లభించిన వరములన్నియు మీకు కూడ లభించునని ఇందులో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు ఒక గొప్ప శుభవార్త గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అయినందున ఆ వరములన్నియు అంతమైనవను ఆలోచన మీ మనసులలో రాకూడదు. ఈ దుఆలో కేవలము మార్గదర్శనమును కోరుట మాత్రమే ఉద్ధేశము కాదను విషయము ఇక్కడ గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. ఇంతే ఉద్ధేశితమైయున్నచో اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ۙ‏ అంటే సరిపోయేది. దీనికి తోడు صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ పదములను పెంచవలసిన అసవరము లేకుండెను. ఈ పదములను పెంచడంతో ఖత్మె నబువ్వత్ తప్పుడు అభిప్రాయమును ఖండించుచు గతములో ప్రజలు పొందిన వరుములను పొందుటకు ఈ దుఆ నేర్పించబడెనని స్పష్టమగుచున్నది. గత పక్షములు పొందిన బహూమానములను అల్లాహ్ తాలా మరో చోట ఇట్లు వివరించెను.

(అల్ మాయిదహ్: 21) అనగా మూసా అలైహిస్సలాం తన జాతితో ఇట్లనిరి. 'ఓ నా జాతి ప్రజలారా! అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును గుర్తు చేసుకొనుము. మీలోనే అతడు సందేశహరులను నియమించెను. మిమ్ములను రాజులుగా చేసెను." ఇప్పుడు ఫాతిహా అధ్యాయపు దుఆను ఈ పవిత్ర సూక్తిని సంయుక్తముగా చూచినచో ముస్లిములకు కూడ ప్రవక్తృత్వము, రాజరికము రెండు రకముల బహుమానములు లభించునని స్పష్టమగును. ఎందుకనగా అది ఉత్తమ సమాజము, సర్వోత్తమ ప్రవక్తను విశ్వసించేవారు. మరో చోట అల్లాహ్ తఆలా ఇట్లనెను.

(అన్నిసా: 70) "అల్లాహ్‌కు ఈ ప్రవక్తకు ఎవరు విధేయులో వారు అల్లాహ్ వరమును పొందిన వారితో నుందురు. అనగా ప్రవక్తలు, సత్యమూర్తులు, ఆత్మార్పణము చేసికొన్నవారు, ధర్మమూర్తులు, వీరు పరమ స్నేహితులు."

ఈ పవిత్ర సూక్తితో ఫాతిహా అధ్యాయములో ప్రస్తావించబడిన బహుమానము గురించి మరింత వివరణ తెలియును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణతో ఒక నిజమైన ముస్లిం సత్యవంతుని స్థాయి నుండి ప్రగతి చెంది ప్రవక్తృత్వ స్థాయి వరకు చేరవచ్చును. జమాఅతేతర ఉలమాలు ఈ సూక్తి అనువాదము చేసినట్లు అల్లాహ్ తఆలా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయులు కేవలం బాహ్య రూపంలో ప్రవక్తల వెంట యుందురని కాని ప్రవక్త కారని అర్థము చేసినచో ఇదే వివరణ ఇతర మూడు స్థాయిలకు కూడ వర్తించును. అనగా వారు సత్యమూర్తుల వెంట యుందురు కాని సత్యమూర్తులు కాలేరు. అమరుల వెంట యుందురు కాని అమరులు కాలేరు. వారు ధర్మమూర్తుల వెంట యుందురు కాని ధర్మమూర్తుల స్థాయిని పొందలేరు. ఈ వివరణ నిరర్థకమే కాక అసమంజసమైనదనుట విధితమే. ఎందుకనగా ఈ అర్థము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప స్థాయికి విరుద్ధమైనది. నవూజుబిల్లాహ్! వారి అనుకరణతో ఒక వ్యక్తి సత్యమూర్తుల, ధర్మమూర్తుల స్థాయికి చేరలేడు. ముహమ్మదీయ సమాజములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణతో ప్రవకత్తృత్వ ద్వారమును ఈ సూక్తి స్పష్టముగా తెరుచుచున్నది.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz